సాక్షి 24|7
సూర్యాపేట
మంగళవారం 2-1-2018

డబుల్ బెడ్‌రూం ఇళ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న రాష్ట్ర మంత్రి జగదీశ్‌రెడ్డి



అర్హులందరికీ
- రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి జగదీశ్‌రెడ్డి
- కృష్ణసముద్రంలో 60 ఇళ్లకు శంకుస్థాపన

డబుల్ బెడ్‌రూం ఇళ్లు

అర్హులందరికీ డబుల్ బెడ్‌రూం ఇళ్లు నిర్మించి ఇస్తామని రాష్ట్ర విద్యుత్ శాఖమంత్రి జగదీశ్ రెడ్డి అన్నారు. సోమవారం ఆత్మకూర్(ఎస్) మండల పరిధిలోని తుమ్మలపెన్‌పహాడ్ ఆవాసం కృష్ణసముద్రం వద్ద డబుల్ బెడ్‌రూం ఇళ్ల నిర్మాణానికి కలెక్టర్ సురేంద్రమోహన్‌తో కలిసి ఆయన శంకుస్థాపన చేసి మాట్లాడారు. ప్రజలు ఏళ్ల తరబడి కార్యాలయాల చుట్టూ ప్రదక్షిణలు చేసినా గత ప్రభుత్వాలు ఇళ్ల బిల్లులు ఇవ్వలేదని ఆరోపించారు.

- ఆత్మకూర్-ఎస్ (సూర్యాపేట)

- వివరాలు 16లో



పంచాయతీపై చర్చ

ముందస్తు ఎన్నికలంటున్నారు.. మరి మన ఊరు ఏ రిజర్వేషన్‌లోకి వస్తుందో.. పోటీ చేయడానికి పదో తర గతి అర్హత అంటున్నారు.. తమకు అవకాశం వస్తుందో రాదో.. భవిష్యత్ ఎలా ఉంటుందో.. ఏ గ్రామంలో చూసినా ఇదే చర్చ. గ్రామ పంచాయతీ ఎన్నికల్లో పోటీ చేయాలనుకుంటున్న ఆశావహులు అప్పుడే ప్రణాళికలు సిద్ధం చేసుకుంటున్నారు. నూతన పంచాయతీరాజ్ చట్టం ఎలా ఉంటుందోనన్న ఆసక్తి కూడా నెలకొంది.

పల్లెల్లో ముందస్తు ఎన్నికలకు కసరత్తు
- రిజర్వేషన్ ఎలా ఉంటుందోనని ఆసక్తి
- ప్రత్యేక చట్టంపై దృష్టి
- ఆగస్టు 31తో ముగియనున్న సర్పంచ్‌ల పదవీ కాలం
- బ్యాలెట్ బాక్స్‌ల వివరాల సేకరణలో అధికారులు


సూర్యాపేట :

గ్రామ ప్రథమ పౌరుడు సర్పంచ్. ఈ సర్పంచ్ ఎన్నికలంటే పల్లెల్లో ప్రతి ఒక్కరికీ ప్రతిష్టాత్మకమే. వీరి పదవీ కాలం ఈ ఏడాది ఆగస్టు 31వ తేదీతో ముగుస్తుంది. గడువుకు ముందుగానే గ్రామ పంచాయతీల ఎన్నికలు నిర్వహించే ఆలోచనలో ఎన్నికల సంఘం ఉంది. ఆ దిశగా రాష్ట్ర ఎన్నికల కమిషన్ కసరత్తు ప్రారంభించింది. అదేవిధంగా ఈ సారి గ్రామ పంచాయతీ సర్పంచ్ అర్హతలు, నియామకం, బాధ్యతలు, నిధుల కేటాయింపుపై ప్రత్యేక చట్టం తేనున్నట్లు ప్రభుత్వం నుంచి సంకేతాలు రావడంతో ఇప్పటి వరకు స్తబ్దుగా ఉన్న పల్లెల్లో ఎన్నికలపై చర్చ మొదలైంది.

ముందస్తు ఎన్నికలకు మొగ్గు..

ఎన్నికల కమిషన్ ఆలోచన సరళి చూస్తే గ్రామ పంచాయతీ ఎన్నికలు గడువు కన్నా ముందే నిర్వహించే అవకాశాలు స్పష్టం అవుతున్నాయి. 2013 జూలై నెలలో ఉమ్మడి రాష్ట్రంలో విడతల

- మిగతా 2లో ▶



ప్రజలను మోసగిస్తున్న కేసీఆర్



మాట్లాడుతున్న టీపీసీసీ అధ్యక్షుడు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి

- తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ఘనత కాంగ్రెస్‌దే
- టీపీసీసీ అధ్యక్షుడు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి
- హుజూర్‌నగర్‌లో పార్టీ కార్యకర్తల ఆత్మీయ సమ్మేళనం

అన్ని వర్గాల ప్రజలను సీఎం కేసీఆర్ మోసం చేస్తున్నారని టీపీసీసీ అధ్యక్షుడు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఆరోపించారు. సోమవారం హుజూర్‌నగర్ పట్టణ సమీపంలోని మామిడి తోటలో జరిగిన కోదాడ, హుజూర్‌నగర్ నియోజకవర్గ కాంగ్రెస్ కార్యకర్తల ఆత్మీయ సమ్మేళనంలో ఆయన మాట్లాడారు. రానున్న సార్వత్రిక ఎన్నికల్లో టీఆర్‌ఎస్ పార్టీకి తగిన బుద్ధి చెప్పేందుకు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు.

- హుజూర్‌నగర్

- వివరాలు 10లో

న్యూ ఇయర్ హంగామా



పేటలో కేక్ కట్ చేస్తున్న కలెక్టర్ సురేంద్రమోహన్

న్యూ ఇయర్ సంబరాలు సోమవారం ఘనంగా జరిగాయి. జిల్లా కేంద్రంలో నిర్వహించిన వేడుకల్లో రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి జగదీశ్‌రెడ్డి పాల్గొని కేట్‌కట్ చేశారు. అధికారులు, నాయకులు మంత్రిని కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో జరిగిన ఉత్సవాల్లో కలెక్టర్ సురేంద్రమోహన్ పాల్గొన్నారు.

- వివరాలు 8,9,16లో

మినీ FOCUS సీసీఎంబీ ఏమైంది?

- వివరాలు 11లో

పని విభజన.. పక్కా ప్రణాళిక

- మార్చి 31లోగా గర్భాలయ పనులు పూర్తి చేస్తాం
- సీఎం కేసీఆర్‌కు ఇచ్చిన మాట నిలుపుకుంటాం
- ఇప్పటి వరకు రూ.350కోట్లు ఖర్చు చేశాం
- 'సాక్షి'ఇంటర్వ్యూలో వైటీడీఏ వైస్ చైర్మన్ కిషన్‌రావు

- వివరాలు 2లో

మలుపులు లేకుండా..

- సూర్యాపేట–తిరుమలగిరి రోడ్డు విస్తరణ
- ఇందుకోసం అదనంగా భూసేకరణ
- మలుపుల తొలగింపు, టోల్‌ప్లాజాల నిర్మాణానికి 76 ఎకరాల సేకరణ
- సూర్యాపేట–సిద్దిపేట 365బీ జాతీయ రహదారి విస్తరణలో భాగంగానే పనులు



తిమ్మాపురం శివారులో జమ్మలబోడు వద్ద ప్రమాదకరంగా ఉన్న మూలమలుపు


అర్వపల్లి(తుంగతుర్తి) :

సూర్యాపేట–సిద్ధిపేట 365బీ జాతీయ రహదారి విస్తరణలో భాగంగా ఈ రోడ్డుపై ఉన్న ప్రమాదకర మూలమలుపులకు చెక్ పెట్టడానికి హైవే అధికారులు చర్యలు చేపట్టారు. ఇందులో భాగంగా జిల్లాలోని తిరుమలగిరి నుంచి సూర్యాపేట వరకు 44కిలోమీటర్ల మేర రోడ్డు విస్తరణ పనులు జరుగుతున్నాయి. అయితే ఈ రహదారిపై పలుచోట్ల ప్రమాదకరమైన మూల మలుపులు ఉన్నాయి. ఈ మలుపులతో నిత్యం ప్రమాదాలు జరుగుతున్నాయి. రోడ్డు విస్తరణ పనులు చేపడుతూనే మరోవైపు మూల మలుపులను సరిచేయనున్నారు. మలుపులు ఉన్న చోట్ల రోడ్డును

- మిగతా 2లో ▶

పని విభజన.. పక్కా ప్రణాళిక

ప్రతిష్టాత్మకంగా చేపట్టిన యాదాద్రి ఆలయ అభివృద్ధి పనులను గడువులోగా పూర్తి చేయాలనే లక్ష్యంతో ముందుకు సాగుతున్నాం. సీఎం కేసీఆర్ ఆదేశాలకు అనుగుణంగా పని విభజన చేసుకుని అధికారులందరినీ బాధ్యులను చేస్తూ పక్కా ప్రణాళికతో పనులు నిర్వహిస్తున్నాం. మార్చి 31లోగా గర్భాలయ పనులను పూర్తి చేసి ముఖ్యమంత్రికి ఇచ్చిన మాట నిలబెట్టుకుంటాం.. అని వైటీడీఏ వైస్‌చైర్మన్ కిషన్‌రావు అన్నారు. యాదాద్రి అభివృద్ధి పనులపై 'సాక్షి'కి ఇచ్చిన ఇంటర్వ్యూలో వెల్లడించిన విషయాలు ఆయన మాటల్లోనే..



వైటీడీఏ వైస్‌చైర్మన్ కిషన్‌రావు

సాక్షి ఇంటర్వ్యూ

సాక్షి, యాదాద్రి :

ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు నవంబర్ 24న యాదాద్రి పనులు పరిశీలించారు. పనుల పురోగతిపై సమీక్షించి, ఆలస్యానికి గల కారణాలపై చర్చించారు. ముఖ్యంగా సివిల్ పనులు జాప్యం జరుగుతున్నాయని గుర్తించారు. అందుకు ఏమేమీ చేయాలి..

ఎక్కడ తాత్సారం జరుగుతుందనే అంశాలపై క్షుణ్ణంగా చర్చించారు. ఈఎన్‌సీ కూడా పనులపై ప్రత్యేకశ్రద్ధ పెడుతున్నారు. అభివృద్ధి, విస్తరణలో రెండు రకాల పనులు జరుగుతున్నాయని, అందులో సివిల్, శిల్పాల పనులు జరుగుతున్నాయి. శిల్పాల పనులను స్తపతి సుందర్‌రాజన్ చూస్తారు. సివిల్ వర్క్సను ఆర్అండ్‌బీ శాఖ చూస్తుంది. ఇద్దరు ఈఎన్‌సీల్లో ఒకరు కొండ కింద జరిగే టెంపుల్ సిటీ, గండి చెరువు తదితర పనులకు గణపతిరెడ్డికి ఇన్‌చార్జి ఇచ్చాం. మరొకరు కొండపైన చూస్తారు. టెంపులు పనులను వేగవంతంగా చేయడానికి ఇద్దరిని నియమించాం. కొండ కింద కల్యాణ మండపాలు, 13 ఎకరాల్లో వీవీఐపీ గదులు, టెంపులు సిటి నిర్మాణాలు గణపతిరెడ్డి ఇటీవల టెండర్ ప్రక్రియ ప్రారంభించి పనులు త్వరితగతిన చేపట్టడానికి సిద్ధమవుతున్నారు.

వేగంగా, శాస్త్రీయంగా శిల్పాల పనులు..

కొండపై జరుగుతున్న పనుల్లో ముఖ్యంగా దేవాలయానికి సంబంధించిన శిల్పాల వర్క్స చాలా వేగంగా, శాస్త్రీయంగా జరుగుతున్నాయి. సీఎం కేసీఆర్ కూడా సంతృప్తి వ్యక్తం చేశారు. కానీ, దక్షిణ భాగంలో జరిగే రిటైనింగ్ వాల్ నిర్మాణం అనుకున్న స్థాయిలో వేగంగా జరగలేదు. లడ్డూ ప్రసాదం, మండప కాంప్లెక్స్‌లు సివిల్ విభాగం చూస్తుంది. ఈ మధ్య కాలంలో ఈఎన్‌సీ, నేను సంబంధిత కాంట్రాక్టర్లు, డైరెక్టర్లతో పిలిచి చెప్పడం జరిగింది. ప్రతి నెలా ఏ విధంగా చేయాలనే అంశాలపై చర్చిస్తున్నాం.

పనులు చాలా సీరియస్‌గా పూర్తి చేయాలని చెప్పాం

ఈ నెల 31వ తేదీ వరకు 2.40 మీటర్ల సివిల్ పనులు కావాలి. ఇందుకు ఎంతమందిని కూలీలను పెడుతున్నారు అనే అంశాలతో వచ్చే ఏడాది 31 మార్చి వరకు అనుకున్న స్థాయిలో 19.70లెవల్ దాదాపు 60ఫీట్ల పైనా పనులు చాలా సీరియస్‌గా పూర్తి చేయాలని చెప్పాం. దక్షిణ ప్రాకారం పనుల కోసం 110మంది కూలీలతో ఎడిషనల్‌గా పెట్టారు. 31 మార్చి వరకు ఎట్టి పరిస్థితుల్లో రిటైనింగ్ వాల్, సివిల్ పనులు పూర్తి చేస్తామని వారు సంతకాలు చేశారు. కేవలం ఇప్పటి వరకు ఆర్అండ్‌బీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఇప్పటి వరకు యాదాద్రి భువనగిరి డివిజన్‌కు ఉన్నారో అతనే ఇక్కడ చేశారు. ఇక్కడ పనులు త్వరగా కావాలంటే యాదాద్రికి ప్రత్యేకంగా ఈఈ డివిజన్ కావాలని ప్రభుత్వాన్ని కోరాం. దీంతో ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ యాదగిరిగుట్ట టెంపుల్ డెవలప్‌మెంట్‌కు వసంత్‌నాయక్‌ను పూర్తి స్థాయిలో వైటీడీఏకు కేటాయించారు. దీనిని దాదాపు 10మంది ఇంజనీర్లు గతంలోనే ఉన్నారు. మరో నలుగురిని ఇప్పుడు ఇచ్చాం. పూర్తి స్థాయిలో యాదాద్రికి కోసం ఈ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ డివిజన్ పని చేస్తుంది.

సీఎం వచ్చివెళ్లిన తర్వాత పనుల విభజన చేపట్టాం

సీఎం వచ్చిన తర్వాత పనుల విభజన చేపట్టాం. ప్రధానాలయం గోపురంపై వచ్చే ఏడాది జనవరి 15వ తేది కల్లా స్లాబ్ వేయాలి. కానీ ప్రసాదాలు తీసుకువచ్చేందుకు లిఫ్ట్ పెడితే బాగుంటుందని గతంలో చర్చించాం. దాంతో మరో 10 రోజులు ఆలస్యం అవుతుంది. ఏ పరిస్థితుల్లో శాస్త్రానికి విరుద్ధంగా చేయడం, శాస్త్ర ప్రకారం చేయకపోవడం అనేది ఉండదు. ప్రతి ఒక్క పని కూడా సీఎం కేసీఆర్, త్రిదండి చినజీయర్ స్వామి చూస్తున్నారు.

శివాలయం పనుల కోసం రెండు, మూడు రోజుల్లో టెండర్లు

శివాలయం విస్తరణ పనుల కోసం రెండు, మూడు రోజుల్లో టెండర్లు పిలుస్తున్నాం. శివాలయం ప్రధాన ఆలయం మాత్రం కృష్ణశిలతోనే నిర్మాణం జరుగుతుంది. ఆలయ అభివృద్ధిలో ఎలాంటి నిధుల కొరత లేదు. ఇప్పటి వరకు అభివృద్ధి పనుల కోసం రూ.350 కోట్లు ఖర్చు చేశాం. మార్చి నాటికి మరో రూ.400 కోట్లు కావాల్సి ఉంది. ఇందుకు ప్రతిపాదనలు పంపాం. శివాలయం రూ.18 కోట్ల ప్రాజెక్టు. దానికి సంబంధించిన ప్లాన్ పూర్తయింది. అంతే కాకుండా ఇటీవలనే తోగుట స్వామిజీ వచ్చి శివాలయాన్ని సందర్శించి, ప్లాన్ చూసి బాగుందని పేర్కొన్నారు.

సేవాదృక్పథం అలవర్చుకోవాలి

భానుపురి(సూర్యాపేట) : సమాజంలో ప్రతి ఒక్కరూ సేవా దృక్పథం అలవర్చుకోవాలని టీఎస్ జేఏసీ, బీసీ జేఏసీ జిల్లా కన్వీనర్ బర్ర బోయిన సైదులు సూచించారు. సోమవారం స్థానిక తెలంగాణ తల్లి విగ్రహం వద్ద టీఎస్ జేఏసీ, బీసీ జేఏసీ రాష్ట్ర చైర్మన్ దూదిమెట్ల బాలరాజ్‌యాదవ్ పుట్టిన రోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సేవా కార్యక్రమాల నిర్వహణలో యువత ముందుండాలన్నారు. అనంతరం రెడ్‌క్రాస్ బ్లడ్ బ్యాంక్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు బుర్ర సురేష్‌రెడ్డి, రాంబాబునాయక్, మహేష్, అరుణ్‌కుమార్, పవన్, సాయి, వర్షిత్, బబ్లు, నరేష్, రాజు, సందీప్, నరేష్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా లక్ష్మీనర్సింహస్వామి కల్యాణం



కల్యాణం నిర్వహిస్తున్న అర్చకులు

మఠంపల్లి(హుజూర్‌నగర్) : ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి శ్రీలక్ష్మీ నర్సింహస్వామి దేవాలయంలో సోమవారం భక్తులచే స్వామి వారి కల్యాణాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అర్చకులు స్వామి వారికి శాస్త్రోక్తంగా కల్యాణం జరిపించి సహస్ర నామార్చన, ఆరగింపుతో తీర్థప్రసాదాలందజేశారు. కల్యాణంలో పాల్గొన్న దంపతులకు ఆలయ కమిటీ శేషవస్త్రాలందించి ఆశీర్వచనం చేసింది. అదేవిధంగా మిర్యాలగూడ అడిషనల్ డిస్ట్రిక్ట్ జడ్జి అజిత్ సింహారావు .. లక్ష్మీనర్సింహ స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈసందర్భంగా ఆలయ అనువంశిక ధర్మకర్త చెన్నూరు మట్టపల్లిరావు జడ్జికి స్వాగతం పలికారు. అనంతరం అర్చకుల మంత్రోచ్ఛరణల మధ్య శేషవస్త్రంతో ఆశీర్వచనం చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ అనువంశిక ధర్మకర్త చెన్నూరు మట్టపల్లిరావు, ఈఓ గుజ్జుల కొండారెడ్డి, అద్దేపల్లి లక్ష్మణా చార్యులు, ఫణిభూషణ మంగాచార్యులు, బదరీనారాయణాచార్యులు, పద్మనాభా చార్యులు, లక్ష్మీనర్సింహ మూర్తి, ఇన్‌స్పెక్టర్ శేషగిరి, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

పంచాయతీపై చర్చ

▶ మొదటి పేజీ తరువాయి

వారీగా ఎన్నికలు నిర్వహించారు. దేశం, రాష్ట్రం అభివృద్ధి అంతా గ్రామాల ప్రగతిపైనే ఆధార పడి ఉంది. గ్రామ స్వరాజ్యమే దేశ స్వరాజ్యం అని జాతిపిత అభిప్రాయం. దీనిని దృష్టిలో ఉంచుకొని రాజ్యాంగంలోని 243ఈ(3ఏ) ప్రకారం పంచాయతీ ఎన్నికలు గడువుకు ముందుగానే నిర్వహిస్తే బాగుంటుందని అభిప్రాయం. అదేవిధంగా రాష్ట్ర ఎన్నికల సంఘానికి ఉన్న ప్రత్యేక అధికారం నేపథ్యంలో సర్పంచ్‌ల పదవీకాలం ముగియడానికి మూడు నెలల ముందుగా ఎన్నికలు నిర్వహించే ఆలోచనలో ఉన్నట్లు ముందస్తు సంకేతాలు అందుతున్నాయి. అదేవిధంగా గత ఏడాది మే 31న రాష్ట్రంలోని కొత్త ఓటరు జాబితాను రాష్ట్ర ఎన్నికల సంఘం ప్రకటించింది. అయితే ఈ మధ్య కాలంలో పెరిగే ఓటర్లు, ఒక ప్రాంతం నుంచి మరో ప్రాంతానికి వచ్చిన వారి ఓటర్ల సవరణ మొదలైన అంశాలపై కూడా ఎన్నికల సంఘం ప్రత్యేక దృష్టి పెట్టినట్లు సమాచారం. అదేవిధంగా జిల్లా పంచాయతీ అధికారులతో ఎన్నికల సంఘం అధికారులు పలుమార్లు సమావేశాలు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వార్డుల విభజన, పోలింగ్ బూత్‌ల వివరాలు, పంచాయతీలుగా ఏర్పడేందుకు అర్హత కలిగిన తండాలు, గ్రామాల వివరాలు తెలుపాలని సూచించారు.

చర్చంతా ప్రత్యేక చట్టంపైనే..

పంచాయతీల ఎన్నికల వేడి మొదలు కావడంతో జిల్లాలో చర్చంతా ప్రభుత్వం చేసే నూతన చట్టంపైనే జరుగుతోంది. గ్రామ పంచాయతీ సర్పంచ్‌లకు తగినంత ప్రాధాన్యత లేదని, నిధుల కేటాయింపు సక్రమంగా లేకపోవడంతో గ్రామాల అభివృద్ధి కుంటు పడిందనే ప్రచారం ఉంది. ఈ నేపథ్యంలో ప్రభుత్వం ప్రత్యేక చట్టం తెచ్చేలా కన్పిస్తోంది. పాత పంచాయతీరాజ్ చట్టాన్ని సవరణ చేసి అందులో పలు కీలక అంశాలను ప్రవేశపెట్టనున్నట్లు ప్రచారం. ఇందులో సర్పంచ్‌ని పరోక్ష విధానం ద్వారా ఎన్నుకోవడం, అంటే మెజార్టీ వార్డు సభ్యులు ఎన్నుకున్న వార్డు సభ్యుడికే సర్పంచ్ పదవి వరిస్తుంది. ప్రజా సంక్షేమాన్ని విస్మరించిన సర్పంచ్‌పై అవిశ్వాస తీర్మానం ద్వారా తొలిగించే అవకాశం వార్డు సభ్యులకు ఇవ్వనుంది. అదేవిధంగా సర్పంచ్ ఎన్నికకు కనీసం పదవ తరగతి చదివి ఉండాలనే నిబంధన కూడా పలువురికి సంకటంగా మారనుంది. వీటితోపాటు నిధుల కేటాయింపులో సర్పంచ్‌కు పెద్దపీట వేయడం, నేరుగా నిధులువిడుదల చేసే ఆలోచనతో ఉన్నట్లు వార్తలు రావడంతో అసలు ఎం జరుగుతోంది.. ఎన్నికల నాటికి ఎలాంటి మార్పు చోటు చేసుకుంటుందో అని జిల్లాలో చర్చ ఒక్కటే చర్చ.

అప్పుడే అధికారుల్లో హడావుడి..

ఆరునెలల ముందు నుంచే జిల్లా పంచాయతీ అధికారుల్లో ఎన్నికల హడావుడి మొదలైంది. సూర్యాపేట జిల్లాలో 23 మండలాలు, 323 గ్రామ పంచాయతీలు, 374 అవాస ప్రాంతాలు ఉన్నాయి. దీనికి తోడు ఇటీవల కాలంలో మరో 163 కొత్త గ్రామ పంచాయతీలకు ప్రతిపాదనలు పంపారు. ఇలా గ్రామ సర్పంచ్‌తోపాటు 3,300 వార్డులకు కూడా సభ్యులను ఎన్నుకోవాల్సి ఉంటుంది. గ్రామాల్లోని ఓటరు జాబితా ఆధారంగా రాజ్యాంగ బద్ధంగా ఉన్న రిజర్వేషన్లను అమలు చేస్తూ గ్రామ సర్పంచ్‌ల రిజర్వేషన్లు ప్రకటించాల్సి ఉంటుంది. మారిన పరిస్థితుల నేపథ్యంలో ఏ గ్రామం ఏ రిజర్వేషన్‌లోకి వస్తుందో అనేది చర్చ. గ్రామ సర్పంచ్‌గా పోటీ చేయాలని ఆలోచన ఉన్న పలువురు ఆశావహులు తమ గ్రామం రిజర్వేషన్ ఏమవుతుంది.. అనే విషయంపై స్థానికంగా ఉన్న ఈఓఆర్డీలు, ఎంపీడీఓలతోపాటు, జిల్లా పంచాయతీ శాఖలోని ఉద్యోగుల ద్వారా ఆరా తీస్తున్నారు.

మలుపులు లేకుండా..

▶ మొదటి పేజీ తరువాయి

సీదాగా విస్తరించడం, రహదారిపై తిమ్మాపురం –రాజానాయక్‌తండాల మధ్య టోల్‌ప్లాజా , హైవే వెంట బస్ షెల్టర్ల నిర్మాణం కోసం అదనంగా భూమిని సేకరిస్తున్నారు. ఇందుకోసం భూసేకరణ ప్రక్రియ మొదలైంది. ఓ పక్క ఈ రోడ్డు పనులు ముమ్మరంగా చేస్తూనే హైవే అధికారులు రెవెన్యూ అధికారులతో భూసేకరణ చేయిస్తున్నారు.

జిల్లాలో 76 ఎకరాల భూసేకరణకు సర్వే

365బీ జాతీయ రహదారిపై మూలమలుపుల వద్ద రోడ్డును సీదాగా విస్తరించడం, టోల్‌ప్లాజాల ఏర్పాటు, బస్‌షెల్టర్‌ల నిర్మాణం కోసం రెవెన్యూ అధికారులు జిల్లాలో 76 ఎకరాల భూమిని రైతుల నుంచి సేకరిస్తున్నారు. రోడ్డు వెళ్లే మండలాలైన సూర్యాపేట మండలంలో 23.20ఎకరాలు, తిరుమలగిరి మండలంలో 12.20, నాగారం మండలంలో 19ఎకరాలు, అర్వపల్లి మండలంలో సుమారు 20 ఎకరాల చొప్పున భూమిని సేకరిస్తున్నారు. ఈ మండలాల పరిధిలోని బాలెంల, పిల్లలమర్రి, ఎల్కారం, తిమ్మాపురం, వేల్పుచర్ల, రామన్నగూడెం, దేవరనేని కొత్తపల్లి, వర్ధమానుకోట, ఫణిగిరి, మాలిపురం, ఈటూరు తదితర గ్రామాల్లో భూసేకరణ చేస్తున్నారు.

100 ఫీట్లలోనే రోడ్డు విస్తరణ..

సూర్యాపేట నుంచి తిరుమలగిరి వరకు జరిగే జాతీయ రహదారి విస్తరణ 100 ఫీట్లలోపులోనే పనులు పూర్తి చేయాలని హైవే అధికారులు నిర్ణయించారు. అలాగే అర్వపల్లి, తిరుమలగిరి, రామన్నగూడెంలలో నిర్మించే నాలుగు లేన్ల రహదారి, ఫుట్‌పాత్, మురుగు కాలువలు కూడా ఈ స్థలంలోనే నిర్మించాలని నిర్ణయించినట్లు సమాచారం. గతంలో ఈ రహదారి ఆధీనంలో గల 100



ఫీట్ల రోడ్డు వెడల్పుగల స్థలంలోనే అన్ని నిర్మాణాలు చేపట్టాలని హైవే అధికారులు నిర్ణయించినట్లు తెలిసింది. తొలుత తిరుమలగిరి, అర్వపల్లిలలో 150 ఫీట్ల వెడల్పులో నిర్మాణాలు చేపట్టాలని యోచించినప్పటికీ ఆ తర్వాత 100 ఫీట్లకే పరిమితం చేసినట్లు చెబుతున్నారు. ఏది ఏమైనా ఈ రహదారిపై మూల మలుపులను సరిచేసి సీదా రోడ్డు నిర్మిస్తే రోడ్డు ప్రమాదాలు చాలా వరకు తగ్గనున్నాయి.

భూ సేకరణకు ఆదేశాలు వచ్చాయి



సూర్యాపేట–సిద్ధిపేట 365బీ జాతీయ రహదారి విస్తరణలో భాగంగా ఈ రోడ్డు వెళ్లే మండలాల్లో మూల మలుపులు, జం క్షన్ల వద్ద సీదా రోడ్డు నిర్మాణం, టోల్‌ప్లాజా, బస్ షెల్టర్‌ల కోసం అదనంగా భూమి సేకరించాలనే ఆదేశాలు ఆర్‌డీఓ నుంచి వచ్చాయి. మండలంలో సుమారు 20 ఎకరాల్లో భూమిని అదనంగా సేకరించాల్సి ఉంది. రామన్నగూడెం, వేల్పుచర్ల, తిమ్మాపురంలలో ఈ భూమిని సేకరించాలి.

- పులి సైదులు, తహసీల్దార్

భార్యే నిందితురాలు..!

ప్రియుడి మోజులో పడి భర్తనే కాదనుకుంది.. నిత్యం వేధిస్తున్న భర్తను ఎలాగైనా అంతమొందించాలని నిర్ణయించుకుంది. తాగిన ఆదమరచి నిద్రిస్తున్న వేళ ప్రియుడితో కలిసి ఘాతుకానికి ఒడిగట్టింది. పోలీసుల విచారణలో వాస్తవాలు వెలుగుచూడడంతో చివరకు కటకటాలపాలైంది.


సమావేశంలో వివరాలు వెల్లడిస్తున్న సీఐ

- వీడిన హత్య కేసు మిస్టరీ
- ప్రియుడితో కలిసి ఘాతుకం
- నిందితుల అరెస్ట్, రిమాండ్

కొండమల్లేపల్లి : హత్య కేసు మిస్టరీని పోలీసులు ఛేదించారు. ప్రియుడితో కలిసి భార్యే భర్తను అంతమొందించినట్టు పోలీసుల విచారణలో వెల్లడైంది. సోమవారం స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సీఐ శివరాంరెడ్డి కేసు వివరాలు వెల్లడించారు. వివరాలు.. కొండమల్లేపల్లి మండల పరిధిలోని చెన్నారం గ్రామపంచాయతీ ఏపూర్‌తండాకు చెందిన రమావత్ సోమా (33)తో నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రానికి చెందిన భారతితో పన్నెండేళ్ల క్రితం వివాహం జరిగింది. సోమా వ్యవసాయంతో పాటు కూలీగా పనిచేస్తూ కుటుంబాన్ని పోషించుకుంటున్నాడు. అయితే కొంత కాలంగా సోమా తాగుడుకు బానిసగా మారి కుటుంబాన్ని పట్టించుకోవడం మానేశాడు. దీంతో అతడి భార్య అదే తండాకు చెందిన శివతో సఖ్యతగా మెలుగుతోంది. ఈ విషయం సోమావాకు తెలియడంతో పలుమార్లు మందలించాడు. అయినా ఆమె ప్రవర్తనలో మార్పు రాలేదు.

మద్యం మత్తులో చనిపోయాడంటూ..

మరుసటి ఉదయం భారతి నమ్మబలికేందుకు కొత్త నాటకానికి తెరలేపింది. తన భర్త మద్యం మత్తులో ప్రాణాలు కోల్పోయాడంటూ అందరినీ నమ్మించేందుకు యత్నించింది. అయితే, దంపతుల మధ్య సఖ్యత కొరవడం, అదే తండాకు చెందిన శివతో భారతి సఖ్యతగా మెలుగుతుండడం తండా వాసులకు అనుమానాలు తావిచ్చింది. అనుమానంతో పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో భారతిని అదుపులోకి తీసుకుని పోలీసులు విచారించగా నేరం అంగీకరించింది. ప్రియుడితో కలిసి ఘాతుకానికి ఒడిగట్టినట్టు నేరం ఒప్పుకుంది. దీంతో శివను కూడా అరెస్ట్ చేసి కేసు నమోదు చేసినట్టు సీఐ వివరించారు. నిందితులను కోర్టులో హాజరుపర్చనున్నట్టు తెలిపారు. కేసును ఛేదించిన ఐడీ పార్టీ సిబ్బంది హేమూనాయక్, ప్రభాకర్, రవీందర్, నరేశ్, సైదులలను సీఐ అభినందించారు. సమావేశంలో కొండమల్లేపల్లి, గుడిపల్లి ఎస్‌ఐలు శంకర్‌రెడ్డి, శ్రీనివాస్, ఏఎస్‌ఐ హన్మంతరావు, పోలీస్ సిబ్బంది శ్రీనివాస్, మల్లికార్జున్ రావు తదితరులున్నారు.

తప్పతాగి నిద్రిస్తున్న వేళ..

సోమా ఎప్పటిలాగే గత నెల 28వ తేదీన తప్పతాగి ఇంటికి వచ్చాడు. అనంతరం భార్యతో గొడవపడి ఆమెను కొట్టాడు. అడ్డువచ్చిన కుమారుడిని సైతం కొట్టాడు. ఇది మనసులో పెట్టుకున్న భార్య భారతి భర్తను ఎలాగైనా అంతమొందించాలని నిర్ణయించుకుంది. వెంటనే విషయాన్ని తన ప్రియుడు శివతో పేర్కొంది. ఆదమరచి నిద్రిస్తున్న సోమాను భారతి, శివ ఇద్దరు కలిసి శ్వాస ఆడకుండా దిండును అడ్డుపెట్టి అంతమొందించారు.

ఉరేసుకుని రైతు ఆత్మహత్య


విలపిస్తున్న కుటుంబ సభ్యులు

పెద్దవూర: నమ్ముకున్న వ్యవసాయం మరో రైతును నట్టేట ముంచింది. కాలం కలిసిరాక.. చేసిన అప్పులు తీర్చలేక చావే శరణ్యమనుకుని ఆ కర్షకుడు బలవన్మరణానికి ఒడిగట్టాడు. వివరాలు.. పెద్దవూర మండలం చింతపల్లి గ్రామానికి చెందిన వెలుగు యాదగిరి(32) వ్యవసాయం చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. తనకున్న ఎకరం భూమితో పాటు మరో 5 ఎకరాలు భూమిని కౌలుకు తీసుకుని మూడేళ్లుగా పత్తి పంటను సాగు చేస్తున్నాడు. సాగు పెట్టుబడులకు భారీగా అప్పు చేశాడు. పత్తి ఏరే సమయంలో భారీ వర్షం రావడంతో పత్తి అంతా తడిసి మొలకలు రావడంతో క్వింటా రూ.2వేలకు విక్రయించాడు. అది కూలి డబ్బులకే సరిపోలేదు. ఆ తర్వాత వర్షాలు ముఖం చాటేయడంతో దిగుబడి పూర్తిగా తగ్గిపోయింది. దీనికి తోడు తనకున్న ఎకరం భూమిలో మూడు బోర్లు వేశాడు. అందులో ఒకటి పడటంతో మోటార్ బిగించగా మూడు నెలల తర్వాత అది కాలిపోయింది. మోటార్‌కు మరమ్మతులు చేసేందుకు బయటకు తీయటానికి ప్రయత్నించగా అదీ బోరు గుంతలోనే ఇరుక్కుపోయి రాలేదు. దీంతో మరింత కుంగుబాటుకు గురయ్యాడు. బోర్లకు, పత్తి సాగుకు, కౌలుకు కలిపి మొత్తం రూ.5 లక్షలు అప్పు అయ్యింది. అప్పులు ఇచ్చిన వ్యక్తులు డబ్బులు ఇవ్వాలని బలవంతం చేస్తుండటం, చేసిన అప్పులు తీరే మార్గం కనిపించక మనస్తాపానికి గురై గత నాలుగైదు రోజులుగా ముభావంగా ఉంటున్నాడు. ఆదివారం సాయంత్రం ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఇంటి దూలానికి ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. భార్య పరమేశ్వరి ఇంటికి వచ్చి చూడగా దూలానికి ఉరి వేసుకుని మృతి చెందాడు. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని నాగార్జునసాగర్ కమలానెహ్రూ ఆసుపత్రికి తరలించారు. మృతుడికి భార్య, ముగ్గురు కుమార్తెలు ఉన్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు హెడ్‌కానిస్టేబుల్ కృష్ణనాయక్ తెలిపారు.

పోలీసు సిబ్బందికి రివార్డులు

సూర్యాపేట క్రైం : తూనికలు, కొలతల శాఖ కార్యాలయం తగులబెట్టిన కేసును ఛేదించిన, గడిచిన సంవత్సరంలో కేసుల దర్యాప్తు, దొంగతనం కేసుల పట్టివేత, ప్రాపర్టీ రికవరీ వాటిల్లో ఉత్తమంగా కృషిచేసిన సిబ్బందికి, అధికారులకు జిల్లా ఎస్పీ ప్రకాశ్‌జాదవ్ రివార్డులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కృతనిశ్చయంతో సాధించాలనే తపన కష్టపడే తత్వం ప్రతి ఒక్కరిలో ఉండాలన్నారు. విధి నిర్వహణలో ప్రతిభ చూపేవారిని ప్రోత్సహించడం కోసం రివార్డులు ఎల్లప్పుడూ అందజేస్తామన్నారు.

రివార్డులు తీసుకున్న వారిలో..

నజీరుద్దీన్ (ఎస్‌ఐ కోదాడ టౌన్), బాసిత్ (ఎస్‌ఐ సూర్యాపేట), డానేల్ (ఎస్‌ఐ సూర్యాపేట), విద్యాసాగర్ ఏఎస్‌ఐ సూర్యాపేట), చనగాని వెంకన్నగౌడ్ (హెచ్‌సీ సూర్యాపేట), మనోహరచారి (కోదాడ టౌన్ పీసీ), రామారావు పీసీ కోదాడ, మనోహర్ పీసీ హుజూర్‌నగర్, శ్రీను పీసీ అనంతగిరి, శ్రీనివాస్ పీసీ చిలుకూరు, వెంకటేశ్వర్లు పీసీ మఠంపల్లి, శ్రీనివాసాచారి పీసీ గరిడేపల్లి, నర్సింహ్మారావు పీసీ కోదాడ, గోదేషి కరుణాకర్ పీసీ సూర్యాపేట, గొర్ల కృష్ణ పీసీ సూర్యాపేట, చామకూరి శ్రీనివాస్‌గౌడ్ పీసీ సూర్యాపేట, యాదగిరి పీసీ సూర్యాపేట, సుధాకర్ పీసీ సూర్యాపేట, దయాకర్ పీసీ సూర్యాపేట, సైదులు పీసీ సూర్యాపేట, రాజు పీసీ సూర్యాపేట తదితరులు ఉన్నారు.

బాలుడి అదృశ్యం


బట్ట చరణ్

నకిరేకల్ : బాలుడు అదృశ్యమయ్యాడు. ఈ ఘటన నకిరేకల్‌లో సోమవారం వెలుగులోకి వచ్చింది. వివరాలు.. పట్టణంలోని సుందరయ్యనగర్‌లో నివాసం ఉంటున్న 13ఏళ్ల బాలుడు బట్ట చరణ్ స్థానిక జెడ్పీహైస్కూల్‌లో 9వ తరగతి చదువుతున్నాడు. గత నెల 24న ఇంటి నుంచి వెళ్లిన చరణ్ తిరిగి ఇంటికి రాలేదు. వారం రోజుల నుంచి కుటుంబీకులు చరణ్ కోసంతమ బంధువుల ఇళ్లల్లో వెతికినా ఆచూకీ లభించలేదు. తమ కుమారుడు ఎవరికైన కనిపిస్తే అప్పగించాలని తండ్రి వెంకన్న కోరారు.

రోడ్డు ప్రమాదాల్లో ఇద్దరికి గాయాలు

అనంతగిరి (కోదాడ) : వేర్వేరు రోడ్డు ప్రమాదాల్లో ఇద్దరికి గాయాలయ్యాయి. సూర్యాపేట, యాదాద్రి భువనగిరి జిల్లాల్లో చోటు చేసుకున్న ఈ ఘటనల వివరాలు.. అనంతగిరి మండలం శాంతినగర్ గ్రామానికి చెందిన స్టాలిన్ రోజువారీ పనుల నిమిత్తం బైక్‌పై కోదాడకు వచ్చి వెళ్తున్నాడు. ఈ క్రమంలో తమ్మర వద్ద ఆగిఉన్న లారీని వెనుక నుంచి ఢీకొట్టడంతో తీవ్ర గాయాలయ్యాయి. అతన్ని చికిత్స నిమిత్తం 108 ద్వారా కోదాడ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. అక్కడ నుంచి మెరుగైన చికిత్స నిమిత్తం ఖమ్మం ఆస్పత్రికి తరలించారు.

బస్సుకింద పడి వృద్ధురాలికి..

మిర్యాలగూడ అర్బన్: ఆర్టీసీ బస్సు కింద పడి వృద్ధురాలికి తీవ్రగాయాలయ్యాయి. ఈ ఘటన ఆర్టీసీ బస్టాండ్‌లో సోమవారం చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. వేములపల్లి మండలం శెట్టిపాలెం గ్రామానికి చెందిన మజ్జికపు సాయమ్మ బంధువుల ఇంటికి వెళ్లేందుకు బస్టాండ్‌లో బస్సు ఎక్కుచుండగా జారి కింద పడింది. దీనిని గమనించని డ్రైవర్ బస్సును కదిలించడంతో వృద్ధురాలు ఎడమకాలు పై నుంచి బస్సుటైరు వెళ్లడంతో తీవ్రగాయాలయ్యాయి. క్షతగాత్రురాలును చికిత్స నిమిత్తం 108 వాహనంలో స్థానిక ఏరియా ఆస్పత్రికి తరలించారు. బాధితురాలు కుటుంబ సభ్యులు జక్కారెడ్డి టూటౌన్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు.

రోడ్డు ప్రమాదంలో ఒకరి దుర్మరణం


కృష్ణారెడ్డి (ఫైల్)

నార్కట్‌పల్లి : రోడ్డు ప్రమాదంలో ఓ వ్యక్తి దుర్మరణం చెందాడు. ఈ ఘటన మండల పరిధిలోని కామినేని జంక్షన్ వద్ద సోమవారం ఉదయం చోటుచేసుకుంది. పోలీసులు, ప్రజలు తెలిపిన వివరాలు ప్రకారం.. మండల కేంద్రానికి చెందిన పాశం కృష్ణారెడ్డి (65) తన వ్యవసాయ పొలంలో నాటు వేసేందుకు ఉదయం పొలం వద్దకు నడుచుకుంటూ వెళ్తూ మార్గమధ్యలో కామినేని జంక్షన్ వద్ద రోడ్డు దాటుతున్నాడు. ఈ క్రమంలో గుర్తుతెలియని వాహనం ఢీకొనడంతో కృష్ణారెడ్డికి తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు గమనించి చికిత్స నిమిత్తం సమీపంలో ఉన్న కామినేని ఆస్పత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతిచెందాడు. ప్రమాదానికి కారణమైన వాహనం ఆపకుండా వెళ్లిపోయింది. పోలీసులు సంఘటన స్థలాన్ని పరిశీలించి పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని నల్లగొండ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్‌ఐ గోవర్ధన్ తెలిపారు.

కారు ఢీకొని..

బీబీనగర్: మండల కేంద్రంలోని జాతీయ రహదారిపై ఆదివారం రాత్రి కారు ఢీకొని ఓ వ్యక్తి దుర్మరణం చెందాడు. ఎస్‌ఐ సురేష్‌కుమార్ తెలిపిన వివరాల ప్రకారం.. ఘట్‌కేసర్ మండలం ఎదులబాద్ గ్రామానికి చెందిన గుమ్మడి ప్రశాంత్(21) స్నేహితులను కలిసేందుకు మండలంలోని గూడూరు గ్రామానికి వచ్చాడు. అనంతరం రాత్రి తిరిగి బైక్‌పై ఎదులబాద్ వెళ్తుండగా బీబీనగర్ వద్ద వెనుక నుంచి కారులో వస్తున్న స్టేషన్ ఘనపూర్‌కు చెందిన డ్రైవర్ ముత్యాల సురేష్ కారును అజాగ్రత్తగా నడుపుకుంటూ వస్తూ ప్రశాంత్ ద్విచక్ర వాహనాన్ని ఢీకొట్టాడు. ప్రమాదంలో ప్రశాంత్ అక్కడికక్కడే మృతిచెందాడు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ తెలిపారు.

రెండు బైక్‌లు ఢీ..

నల్లగొండ క్రైం : రెండు బైక్‌లు ఎదురురెదురుగా ఢీకొనడంతో ఓ వ్యక్తి దుర్మరణం చెందాడు. ఈ ఘటన జిల్లా కేంద్రంలో సోమవారం రాత్రి చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. జిల్లా కేంద్రం శివారులోని ఆర్జాలబావికి చెందిన పాక శ్రీను (35) బైక్‌పై పనిమీద పట్టణానికి వెళ్లాడు. అక్కడ పని ముగిసిన అనంతరం తిరిగి స్వగ్రామానికి వచ్చేందుకు మర్రిగూడ వద్ద యూ టర్న్ తీసుకుంటున్నాడు. ఈ క్రమంలో హైదరాబాద్ నుంచి నల్లగొండకు వస్తున్న మరో బైక్ శ్రీను బైక్‌ను బలంగా ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన శ్రీను అక్కడికక్కడే మృతిచెందాడు. ఘటన స్థలాన్ని రూరల్ పోలీస్‌స్టేషన్ ఎస్‌ఐ యాదగిరి సందర్శించారు. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని నల్లగొండ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్‌ఐ తెలిపారు.

చికిత్స పొందుతున్న యువకుడి మృతి

రాజాపేట : పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన బాలుడు ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతిచెందాడు. వివరాలు.. మండలంలోని రఘునాథపురం గ్రామానికి చెందిన బత్తిని పరమేష్ లక్ష్మిల కుమారుడు ధనుష్ కుమార్ (14) ఆలేరులోని ఎవరెస్ట్ పాఠశాలలో 9వ తరగతి చదువుతున్నాడు. కాగా గత నెల 28న వ్యవసాయ బావివద్ద పురుగుల మందు తాగాడు. కుటుంబ సభ్యులు గమనించి గాంధీ ఆస్పత్రికి తరలించగా చికిత్స పొందుతూ సోమవారం మృతిచెందాడు. మృతుడి తండ్రి పరమేష్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్టు ఎస్‌ఐ బీసన్న తెలిపారు.

మృతుడి ఆచూకీ లభ్యం

చౌటుప్పల్ (మునుగోడు) : చౌటుప్పల్ మండలం అంకిరెడ్డిగూడెం గ్రామపంచాయతీ మదిర జిల్లేడుచెల్క గ్రామ శివారులో ఆదివారం లభ్యమైన మృతదేహం ఆచూకీ సోమవారం లభించింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మృతుడు మహబూబ్‌నగర్ జిల్లా అడ్డాకుల మండలం రాచాల గ్రామానికి చెందిన కమ్మరి రాజు(32)గా గుర్తించారు. ఈ మేరకు మృతుడి కుటుంబ సభ్యులు నిర్ధారించారు. మృతుడు కొంతకాలంగా హైదరాబాద్‌లోని కర్మన్‌ఘాట్ ప్రాంతంలో కార్పెంటర్‌గా పని చేస్తున్నాడు. ఇదిలా ఉండగా మృతుడు ఇక్కడికి ఎందుకు వచ్చాడు, ఎలా చనిపోయాడు అనే విషయాలు తెలియాల్సి ఉం ది.త్వరలో కేసును పూర్తిగా ఛేదిస్తామని పోలీసులు పేర్కొన్నారు.

వాతావరణం

ఉత్తర, వాయవ్య, తూర్పు రాష్ట్రాల్లో భారీ దట్టమైన పొగమంచు కురుసే అవకాశం ఉంది. ఈశాన్య రాష్ట్రాల్లో తేలికపాటి నుంచి మోస్తరుగా వర్షం పడుతుంది. అండమాన్, నికోబార్ దీవుల్లో మోస్తరు నుంచి భారీ వర్షం కురిసే అవకాశం ఉంది. పంజబ్, హరియాణా, తూర్పు రాజస్తాన్‌లలో ఈదురు గాలులు వీస్తాయి.

నల్లగొండ వాతావరణం

గరిష్టం కనిష్టం
28.8°/14.0°

జాతీయం

నగరం	గరిష్ట	కనిష్ట
ఢిల్లీ	20.2	05.7
కోల్‌కతా	24.6	15.3
బెంగళూరు	28.9	16.6
ముంబై	30.2	15.5
చెన్నై	30.2	22.7

పట్టణ వాతావరణం

పట్టణం/జిల్లా	గరిష్ట/కనిష్ట	పట్టణం/జిల్లా	గరిష్ట/కనిష్ట
అనంతపురం	34.0/18.6	వరంగల్	31.2/15.0
ఒంగోలు	33.1/22.0	మెదక్	30.8/11.8
నెల్లూరు	32.4/22.5	చిత్తూరు	30.4/19.4
కర్నూలు	32.1/20.1	తిరుపతి	30.4/19.4
గుంటూరు	31.8/13.8	ఏలూరు	29.7/22.1
ఖమ్మం	31.8/13.8	రాజమండ్రి	29.7/22.1
హైదరాబాద్	31.5/14.9	తాడేపల్లిగూడెం	29.7/22.1
రంగారెడ్డి	31.5/14.9	కాకినాడ	29.4/22.4
నిజామాబాద్	31.4/14.4	ఆదిలాబాద్	29.4/06.6
మహబూబ్‌నగర్	31.3/17.6	విశాఖపట్నం	29.0/22.6
కరీంనగర్	31.3/13.8	నల్లగొండ	28.8/14.0
విజయవాడ	31.2/20.4	శ్రీకాకుళం	27.5/18.8
కడప	31.2/17.0	విజయనగరం	27.5/18.8

బుల్లితెర www.sakshi.com

SAKSHI TV


ఉ. 07.00 గంటల నుండి ప్రతి గంటకు సాక్షి న్యూస్ బులెటిన్

ఉ.06.30 గుడ్ మార్నింగ్
ఉ.07.30 కేఎస్ఆర్ లైవ్ షో
ఉ.08.30 న్యూస్ ఫీచర్
ఉ.09.00 రీజనల్ న్యూస్
ఉ.09.30 మ్యాగజీన్ స్టోరీ
ఉ.10.00 సాక్షి న్యూస్
ఉ.10.30 న్యూస్ ఫీచర్
మ.02.30 న్యూస్ ఫీచర్
సా.04.30 మార్గం
సా.05.00 స్పీడ్ న్యూస్
సా.05.30 ఉర్దూ న్యూస్
రా.07.30 పొలిటికల్ కారిడార్
రా.08.00 ఫోర్త్ ఎస్టేట్
రా.09.00 న్యూస్ 360
రా.09.30 మ్యాగజీన్ స్టోరీ
రా.10.30 స్క్రీన్ ప్లే
రా.11.30 న్యూస్ ఫీచర్

టీవీలో ఈరోజు సినిమాలు



జెమిని మూవీస్
ఉ.09.30 యువత
మ.12.00 లక్ష్మీకళ్యాణం
మ.03.00 స్వయంకృషి
సా.06.00 నిన్నే ప్రేమిస్తా
రా.09.00 కుబేరులు




మూవీస్ నౌ
ఉ.08.55 ఫైనల్ డెస్టినేషన్ 3
ఉ.10.45 ద అవెంజర్స్
మ.03.40 ఎంటర్ ద డ్రాగన్
సా.05.25 రాత్ ఆఫ్ ద టైటన్స్
రా.09.00 స్నేక్స్ ఆన్ ఏ ప్లేన్



హెచ్‌బీవో
ఉ.07.54 రాక్ ఆఫ్ ఏజెస్
ఉ.11.52 300
సా.04.08 కుంగ్‌ఫు పాండా 2
సా.05.46 వార్ డాగ్స్
రా.07.44 ద డిక్టేటర్



స్టార్ మూవీస్
ఉ.06.27 చైనీస్ జోడియాక్
ఉ.08.45 బేబీస్ డే ఔట్
సా.05.56 స్పైడర్ మ్యాన్ 3
రా.09.00 టామ్ యమ్ గూంగ్ 2
రా.11.11 ద డే ఆఫ్టర్ టుమారో



మా మూవీస్
ఉ.09.00 ఆహా
మ.12.00 పెళ్లిసందడి
మ.03.00 గౌరవం
సా.06.00 చూడాలనివుంది
రా.09.00 రంగం



జీ సినిమా
ఉ.04.45 మౌసమ్
ఉ.07.54 మస్తీ ఎక్స్‌ప్రెస్
మ.12.02 ఎన్‌కౌంటర్ శంకర్
మ.02.45 బర్సాత్
సా.05.43 వెల్కమ్

తిరుమల సమాచారం

తిరుమలలో సోమవారం భక్తుల రద్దీ మోస్తరుగా ఉంది. దర్శనం కోసం భక్తులు వేచి ఉండే వైకుంఠం క్యూ కాంప్లెక్స్‌లో 19 కంపార్ట్‌మెంట్లు నిండాయి.

సాయంత్రం 6 గంటలకు అందిన సమాచారం :

గదుల వివరాలు:

ఉచిత గదులు	–	ఖాళీ లేవు
రూ.50 గదులు	–	ఖాళీ లేవు
రూ.100 గదులు	–	ఖాళీ లేవు
రూ.500 గదులు	–	ఖాళీ లేవు
సహస్ర దీపాలంకరణ	–	ఖాళీ లేవు
వసంతోత్సవం	–	ఖాళీ లేవు
ఆర్జిత బ్రహ్మోత్సవం	–	ఖాళీ లేవు

మంగళవారం ప్రత్యేక సేవ : అష్టదళపాదపద్మారాధన



యాదాద్రి సమాచారం

- ఉదయం 4 గంటల నుంచి ఆలయం తెరుస్తారు.
- ఉదయం 4గంటల నుంచి 4:30 గంటల వరకు స్వామి అమ్మవార్లకు సుప్రభాతం.
- ఉదయం 4:30 గంటల నుంచి 5:00 గంటల వరకు బాలబోగం.
- ఉదయం 5:00 గంటల నుంచి 6:00 గంటల వరకు స్వామి అమ్మవార్లకు అభిషేకం.
- ఉదయం 6:00 గంటల నుంచి 7:15 గంటల వరకు సహస్రనామార్చన, ఆరాధన.
- ఉదయం 7:15 గంటల నుంచి మధ్యాహ్నం 12:00గంటల వరకు ధర్మ, ఉభయ దర్శనాలు ప్రారంభం.
- మధ్యాహ్నం 12:00గంటల నుంచి 12:30గంటల వరకు స్వామి అమ్మవార్లకు నివేదన.
- మధ్యాహ్నం 12:30 గంటల నుంచి మధ్యాహ్నం 3గంటల వరకు ధర్మ, ఉభయ దర్శనాలు.
- మధ్యాహ్నం 3:00 గ ంటల నుంచి 4 :00 గంటల వరకు ఆలయం మూసివేత.
- సాయంత్రం 4 గంటల నుంచి రాత్రి 7గంటల వరకు ధర్మ , ఉభయ దర్శనాలు ప్రారంభం.
- రాత్రి 7:00 గంటల నుంచి రాత్రి 8:15 గంటల వరకు ఆరాధన, సహస్రనామార్చనలు.
- రాత్రి 8:15 గంటల నుంచి 9గంటల వరకు ధర్మ, ఉభయ దర్శనాలు.
- రాత్రి 9గంటల నుంచి 9:30 గంటల వరకు పవళింపు సేవ, దర్శనాలు నిలిపివేత.
- రాత్రి 9:30 గంటల నుంచి 10గంటల వరకు ద్వార భంధనం, ఆలయం మూసివేత.
- **విశేషాలు :** ఉదయం 8:30 గంటల నుంచి 10గంటల వరకు సుదర్శన హోమం , 10గంటల నుంచి 12గంటల వరకు స్వామి అమ్మవార్ల నిత్య కల్యాణం.



ఈ వారం వ్యవసాయ సూచనలు



రబీలో విత్తన శనగ పంటలో ఎండుతెగులు, కాయతొలుచు పురుగు ఉధృతిని గమనించడమైనది.

శనగలో శనగపచ్చ పురుగు

- ఈ పురుగు మొగ్గ పూత, పిందె దశల్లో ఎక్కువగా ఆశిస్తుంది.
- తల్లిపురుగు లేత చిగుళ్లపై, పూ మొగ్గలపై, లేత పిందెలపై విడి విడిగా లేత పసుపు రంగు గుడ్లు పెడుతుంది. నార పరుగులు మొగ్గల్ని గోకి తింటూ తరువాత దశలో మొగ్గల్ని తొలచి కాయలోకి తలను చొప్పించి మిగిలిన శరీరాన్ని బయటుంచి లోపల గింజలను తిని డొల్ల చేస్తాయి. పరుగు తిన్న కాయకి గుండ్రని రంధ్రాలు కనిపిస్తాయి.
- ఈ పురుగు నివారణకు ఎసిఫేట్ 1.5 గ్రా. లేదా క్వినాల్ఫాస్ 2.0 మి.లీ. లీటరు నీటికి కలిపి పిచికారీ చేయాలి. ఉధృతి ఎక్కువగా ఉన్నప్పుడు ఇండాక్సికార్బ్ 1 మి.లీ. లేదా స్పైనోశాడ్ 0.3 మి.లీ. లేదా క్లోరాంట్రానిలిప్రోల్ 0.3 మి.లీ. లీటరు నీటికి కలిపి పిచికారీ చేయాలి.

ఎండుతెగులు

ఈ పురుగు భూమిలో ఉన్న శిలీంధ్రం ద్వారా వ్యాపిస్తుంది. మొక్క అన్ని దశల్లోను వ్యాపించినా కాయ దశలో ఎక్కువగా ప్రభావితమగును.

- తెగులు సోకిన మొక్కల ఆకులు వడలిపోయి, పసుపు రంగులోకి మారి రాలిపోవును. తెగులు వచ్చిన మొక్కలు అక్కడక్కడ గుంపులు గుంపులుగా చనిపోవును.
- ఈ తెగులు నివారణకు లీటరు నీటికి 3 గ్రాముల కాపర్ ఆక్సీక్లోరైడ్ మందును కలిపి మొక్కల మొదళ్లు తడిచే విధంగా తెగులు ఆశించిన మొక్కలు, దగ్గరలో ఉన్న మంచి మొక్కలకు కూడా పోయాలి.

మిరప

ప్రస్తుతం పూత, పిందె దశలో ఉన్న మిరప పంటకు పూత పురుగు ఆశించి నష్టపరుస్తున్నట్లు సమాచారం ఉంది. కావున ముందస్తుగానే గమనించుకుని నివారణ చర్యలు చేపట్టాలి.

- పూత, పూమొగ్గలపై గుడ్లు పొదగబడి, బయటకు వచ్చిన అతి చిన్న లార్వాలు పూలలోని అండాశయాన్ని తొలిచి తినడం వల్ల అండాశయం తెల్లగా మారి ఉబ్బుతుంది. పూ మొగ్గలు విచ్చుకోక రాలిపోతాయి.
- పిందె దశలో కాయలు గిడసబారి, గింజలు లేకుండా త్వరాగా పండుబారి కాయలు కొంకర్లు తిరిగి పూత, కాత విపరీతంగా రాలుతుంది.
- దీని నివారణకు పూత దశలో 5 శాతం వేపగింజల కషాయం లేదా 5 మి.లీ. (1500 పీపీఎం) వేపనూనె లీటరు నీటికి కలిపి పిచికారీ చేయాలి.
- ఉధృతి ఎక్కువగా ఉంటే 1.25 మి.లీ. ట్రైజోఫాస్ పిచికారీ చేసి, వారం రోజుల ర్వాత క్లోరిపైరిఫాస్ 2 మి.లీ. లీటరు నీటికి కలిపి పిచికారీ చేయాలి.

కొమ్మఎండు, కాయకుళ్లు తెగులు

- ఈ తెగులు ఆశించడం వల్ల ముదురు కొమ్మల బెరడుపై గోధుమ రంగు మచ్చలు ఏర్పడి కొమ్మలపై నుంచి కిందకు ఎండుతాయి.
- పండు కాయల మీద నల్లటి మచ్చలు ఏర్పడి కాయలు కుళ్లిపోతాయి.
- ఈ తెగులు నివారణకు ఎకరానికి ప్రొపికొనజోల్ 200 మి.లీ. లేదా డైఫెన్ కొనజోల్ 100 మి.లీ. లేదా 200 మి.లీ. అజాక్సీస్ట్రోబిన్ లేదా 500 గ్రా. కాపర్ హైడ్రాక్సైడ్ లేదా 5 శాతం పైరక్లోస్ట్రోబిన్ + మిటిరమ్ 55 శాతం (క్యాబియోటాస్ 600 గ్రా.) పూత సమయంలో కాయలు పండుబారే సమయంలో పిచికారీ చేయాలి.

వరి నారుమళ్ల యాజమాన్యం

- చలి వల్ల నారు ఎదుగుదల లోపించడం సర్వ సాధారణం. కావున చలి నుంచి కాపాడడానికి నారు మడులను పలుచని పాలిథీన్ పట్టాతో లేదా యూరియా బస్తాలతో కుట్టిన పట్టాను కర్రలతో లేదా ఇనుప ఊచలతో నారుమడిపై నుంచి రాత్రి వేళలో కప్పి ఉంచి మరుసటి రోజు ఉదయాన్నే తీసివేస్తే నారు త్వరగా 3–4 వారాల్లో 3–4 ఆకులు తొడిగి నాట్లు వేయడానికి అనుకూలంగా ఉటుంది.
- నారుమడిలో సాయంత్రం వేళలో సమృద్ధిగా నీటిని పెట్టి మరుసటి రోజ ఉదయాన్నే చల్లని నీటిని తీసివేసి మరలా కొత్త నీరు పెట్టినట్లయితే నారు బాగుంటుంది.
- నారుమడిలో జింక్ లోప లక్షణాలు కనిపించిన వెంటనే జింక్ సల్ఫేట్ 1.0 – 2.0 గ్రా. లీటరు నీటికి చొప్పున కలిపి అవసరం మేరకు 1–2 సార్లు 5 రోజుల వ్యవధితో పిచికారీ చేయాలి.
- విత్తిన 15 రోజుల తర్వాత 2.5 కిలోల యూరియాను పైపాటుగావేయాలి. ఈ యూరియాతో బాటు కార్బండజిమ్ 25% మరియు మ్యాంకోజెబ్ 50% కలిపిన మిశ్రమ శిలీంధ్రనాశనాన్ని 6.25 గ్రా. పట్టించి విత్తుకొన్నట్లయితే నారు ధృడంగా పెరుగుతుంది.
- రబీ పంటకాలంలో కాండం తొలుచు పూరుగు ఉధృతి ఎక్కువగా ఉంటుంది. కావున విత్తిన 5 రోజులకు 2–3 గుంటల నారుమడికి కార్బోఫ్యూరాన్ 3 జి గుళికలు 8-- గ్రా. వేసుకోవాలి.
- చలికి నారు ఎదగక ఆలస్యమైతే నారు పీకే వారం రోజుల ముందు మరొకసారి 800 గ్రా. కార్బోఫ్యూర్యాన్ 3జీ గుళికలు వేయాలి.

విస్తరణ సంచాలకులు
ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం, హైదరాబాద్



చికెన్ (సుగుణ)

స్కిన్	స్కిన్‌లెస్
రూ.167	రూ.189

భవిష్యం

మేషం: రహస్య విషయాలు తెలుసుకుంటారు. ప్రతిభ వెలుగులోకి వస్తుంది. ఆర్థిక ప్రగతి. కొన్ని సమస్యలు తీరతాయి. వ్యాపారాలు విస్తరిస్తారు. ఉద్యోగులకు హోదాలు.

వృషభం: పనుల్లో స్వల్ప ఆటంకాలు. వృథా ఖర్చులు. కుటుంబసభ్యులతో మాట పట్టింపులు. ఆలయాలు సందర్శిస్తారు. వృత్తి, వ్యాపారాలలో ఒత్తిడులు.



మిథునం: ప్రముఖులతో పరిచయాలు. సంఘంలో గౌరవం పెరుగుతుంది. ఆశ్చర్యకరమైన విషయాలు తెలుస్తాయి. వ్యాపారాలలో లాభాలు. ఉద్యోగులకు చిక్కుల నుంచి విముక్తి.

కర్కాటకం: శ్రమాధిక్యం. పనుల్లో అవాంతరాలు. వ్యయప్రయాసలు. మిత్రులతో కలహాలు. ఆలయాలు సందర్శిస్తారు. వృత్తి, వ్యాపారాలలో ఊహించని మార్పులు.

సింహం: కుటుంబంలో శుభకార్యాలు. ఆర్థికాభివృద్ధి. కీలక నిర్ణయాలు. వ్యవహారాలలో విజయం. విందువినోదాలు. వ్యాపారాలు లాభిస్తాయి. ఉద్యోగులకు ఇంక్రిమెంట్లు.

కన్య: ఆర్థిక లావాదేవీలు సంతృప్తినిస్తాయి. ప్రముఖులతో పరిచయాలు. భూ వివాదాలు పరిష్కారం. సంఘంలో గౌరవం. వ్యాపారాలలో లాభాలు. ఉద్యోగులకు కొత్త హోదాలు.

తుల: వ్యవహారాలలో అవాంతరాలు. వ్యయప్రయాసలు. బంధువులతో తగాదాలు. ఆలోచనలు స్థిరంగా ఉండవు. వ్యాపారాలు, ఉద్యోగాలు నిరాశ కలిగించవచ్చు.

వృశ్చికం: అనుకోని ప్రయాణాలు. కొన్ని పనులు వాయిదా వేస్తారు. ఆర్థిక పరిస్థితి అంతగా అనుకూలించదు. వ్యాపారాలలో లాభాలు సామాన్యమే. ఉద్యోగులకు పనిభారం.

ధనుస్సు: నూతన వ్యక్తులు పరిచయం. శుభవార్తలు అందుకుంటారు. ఆర్థికాభివృద్ధి. ముఖ్య నిర్ణయాలు. కార్యజయం. ఆహ్వానాలు, గ్రీటింగ్‌లు అందుతాయి. వ్యాపార, ఉద్యోగాలలో కొత్త ఆశలు.

మకరం: రుణ ఒత్తిడులు తొలగుతాయి. ఆప్తుల సలహాలు స్వీకరిస్తారు. భూములు, వాహనాలు కొంటారు. ఆలయాలు సందర్శిస్తారు. వృత్తి, వ్యాపారాలలో అనుకూల పరిస్థితి.

కుంభం: వ్యవహారాలు ముందుకు సాగవు. ఆర్థిక ఇబ్బందులు. మిత్రులు, కుటుంబ సభ్యులతో మాటపట్టింపులు. ఆధ్యాత్మిక చింతన. వ్యాపారాలు, ఉద్యోగాలలో మార్పులు.

మీనం: వ్యయప్రయాసలు. బంధు వర్గంతో తగాదాలు. ఆలోచనలు స్థిరంగా ఉండవు. అనారోగ్యం. వృత్తి, వ్యాపారాలలో చికాకులు పెరుగుతాయి.

– సింహంభట్ల సుబ్బారావు



తాళ్లగడ్డ : సూర్యాపేట పట్టణంలోని విద్యానగర్ నుంచి అండర్‌పాస్ బ్రిడ్జిపైకి వెళ్లే రోడ్డు అధ్వానంగా మారింది. ఈ రోడ్డు మొత్తం గుంతలమయంగా మారింది. రోడ్డు గుండా ప్రయాణం చేయాలంటే జంకుతున్నారు. సమస్యను పరిష్కరించాలి.
– మునీర్, సూర్యాపేట

వాట్సప్ చేయండి..



మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్ : 99128 59928

ముమ్మరంగా రబీ వరినాట్లు

- బిజీబిజీగా మూసీ ఆయకట్టు రైతాంగం
- గతనెల 18వ తేదీ నుంచి ఎడమకాల్వకు విడుదలవుతున్న సాగునీరు
- కూలీల కొరతతో రైతన్నకు తప్పని ఇబ్బందులు



పిల్లలమర్రిలో ఇటీవల వేసిన వరినాటు





పిన్నాయిపాలెంలో నారుమడి, సూర్యాపేట శివారులో మడిని దున్నుతున్న రైతు

సూర్యాపేటరూరల్ :

సూర్యాపేట మండల పరిధిలోని మూసీ ఆయకట్టు కింద ముమ్మరంగా రబీ వరినాట్లు కొనసాగుతున్నాయి. డిసెంబర్ 18నుంచి మూసీ ఎడమ కాల్వకు సాగునీరు విడుదలవుతుండడంతో రైతులు సాగు చేసే పనుల్లో బిజీబిజీ అయ్యారు. అధికారులు ఆరుతడి పంటల కోసమే నాలుగు విడతలుగా సాగునీటి విడుదలకు షెడ్యూల్ ప్రకటించారు. దీంతో బోర్లు, బావులు అందుబాటులో ఉన్న రైతులు ఎక్కువగా వరిసాగు చేసేందుకు ఆసక్తి కనబరుస్తున్నారు. ముఖ్యంగా సూర్యాపేట మండలంలోని యండ్లపల్లి, పిన్నాయిపాలెం, పిల్లలమర్రి, కేటీ అన్నారం తదితర గ్రామాల్లో సాగు పనులు ముమ్మరం కావడంతో రైతులు, కూలీలు ఉదయాన్నే పొలం బాట పడుతున్నారు.

ముందస్తుగా..

జనవరి 1నుంచి ఆధార్ ఉంటేనే ఎరువులు ఇస్తున్నారు. ఈ నేపథ్యంలో రైతులు ముందస్తుగానే తమకు అవసరమైనన్ని ఎరువులను కొని తెచ్చుకుని ఇళ్లలో స్టాక్ పెట్టుకున్నారు.

చివరి భూములకు సాగునీరందించాలి



మూసీ ఆయకట్టు కింద చివరి భూములకు సైతం సాగునీరు అందేలా ప్రాజెక్టు అధికారులు చర్యలు తీసుకోవాలి. సిబ్బంది కొరత సాకుతో చివరి భూములకు నీరందించే ప్రయత్నం చేయకుండా అధికారులు కార్యాలయాలకే పరిమితం కావద్దు. నిత్యం కాల్వపై సిబ్బంది పర్యవేక్షణ ఉంటేనే చివరి భూములకు సాగునీరు అందుతుంది.
– పి.మల్లేష్‌గౌడ్, కేటీఅన్నారం

వేధిస్తున్న కూలీల కొరత

మూసీ ఎడమ కాల్వ కింద 17 వేల ఎకరాలకు పైచిలుకు సాగుభూమి ఉంది. ప్రస్తుతం కాల్వకు నీరు విడుదల చేయడంతో రైతులందరూ ఒకేసారి సాగు పనులు చేపట్టారు. దీంతో కూలీల కొరత ఏర్పడింది. కరిగట్టు చేసిన రైతులు కూలీల కోసం ఎదురు చూడాల్సి వస్తుంది. ఈ నేపథ్యంలో కూలీ రేట్లు కూడా పెరిగాయి. గత ఖరీఫ్‌లో ఎకరం పొలంలో నాటు వేస్తే రూ.2వేలు తీసుకునే వారు. ప్రస్తుతం రూ.2,200 నుంచి రూ.2,800 వరకు తీసుకుంటున్నారు. వరాలు తీసేందుకు రోజుకు రూ.500 చెల్లిస్తున్నారు. మొదటి విడత నీటి విడుదల జనవరి 11వ తేదీ వరకు కొనసాగనుంది. రెండో విడత జనవరి 22 నుంచి ఫిబ్రవరి 5వరకు, మూడో విడత ఫిబ్రవరి 16నుంచి మార్చి 2వరకు.. నాలుగో విడత మార్చి 13నుంచి ప్రాజెక్ట్ నీటినిల్వను బట్టి విడుదల చేస్తామని అధికారులు పేర్కొంటున్నారు.

న్యూస్ బాక్స్

సుధాబ్యాంక్ వసుధ యాప్ ప్రారంభం



సుధాబ్యాంక్ క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న మంత్రి జగదీశ్‌రెడ్డి

సూర్యాపేటఅర్బన్ : ఇంటింటికి సుధాబ్యాంక్ బ్యాంకు పేరిట రూపొందించిన వసుధ యాప్‌ను సోమవారం సూర్యాపేట పట్టణంలో రాష్ట్రవిద్యుత్, ఎస్సీ అభివృద్ధిశాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సుధా బ్యాంకు ఇలాంటి తక్కువ వడ్డీ రుణాలను పేద, మధ్యతరగతి వ్యాపారులకు అందించడం అభినందనీయమన్నారు. అనంతరం నూతన సంవత్సర క్యాలెండర్, త్యాగరాజ ఉత్సవాల బ్రోచర్‌ను ఆవిష్కరించారు. తర్వాత సుధాబ్యాంక్ మేనేజింగ్ డైరెక్టర్ పెద్దిరెడ్డి గణేష్ మాట్లాడుతూ ఈ వసుధ యాప్ ద్వారా బ్యాంకులో ప్రతిరోజు దాచుకున్న చిన్న మొత్తాలను ఈ యాప్‌ను తమ ఫోన్‌లలో డౌన్‌లోడ్ చేసుకొని తమ ఖాతాలను ఎప్పటికప్పుడు పరిశీలించుకోచ్చు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ గండూరి ప్రవళ్లిక, బ్యాంకు చైర్మన్ మీలా సత్యనారాయణ, మార్కెట్‌చైర్మన్ వై.వెంకటేశ్వర్లు, టీడీపీ నాయకులు పెద్దిరెడ్డిరాజా, గ్రంథాలయ చైర్మన్ నిమ్మల శ్రీనివాస్‌గౌడ్, నాయకులు బడుగుల లింగయ్యయాదవ్, క్లబ్ కార్యదర్శి కట్కూరి గన్నారెడ్డి, బ్యాంకు వైస్‌చైర్మన్ పోరెడ్డి మధుసూదన్‌రెడ్డి, డైరెక్టర్లు మీలా పహదేవ్, కోటగిరి, రాధాకృష్ణ, చామల అశోక్, బ్యాంకు సిబ్బంది పాల్గొన్నారు.

డ్రాయింగ్ కిట్స్ బహూకరణ

భానుపురి : పట్టణంలోని 15వ వార్డులో చిత్రలేఖనం విద్యార్థులకు జిల్లా ఆర్యవైశ్య సంఘం నాయకులు బ్రహ్మాండ్లపల్లి దేవీదత్తు 35 మంది విద్యార్థులకు సోమవారం డ్రాయింగ్ కిట్స్ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు అన్నెపర్తి సుధీర్‌కుమార్, డ్రాయింగ్ టీచర్ ఎ.నర్సింహ్మాచారి, అన్నెపర్తి పద్మ, శ్రీనివాసాచారి, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

మృతురాలి కుటుంబానికి మంత్రి పరామర్శ



మృతురాలి కుటుంబాన్ని పరామర్శిస్తున్న మంత్రి

చివ్వెంల : మండలంలోని వట్టిఖమ్మంపహాడ్ గ్రామానికి చెందిన గన్నోజు తిరుపతమ్మ(75) కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ సోమవారం మృతి చెందింది. మృతదేహాన్ని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి సందర్శించి భౌతిక కాయంపై పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ వై.వెంకటేశ్వర్లు, గ్రంథాలయ సంస్థ జిల్లా చైర్మన్ నిమ్మల శ్రీనివాస్ గౌడ్ మాజీ ఎంపీపీ రౌతు నర్సింహారావు, ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షుడు పబ్బు సైదులుగౌడ్, రావిచెట్టు సత్యం, గోగుల ఈదయ్య, సురేష్, సీహెచ్‌కిరణ్ కుమార్, కలకొండ గణేష్, చీమ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

వృద్ధులకు దుప్పట్ల పంపిణీ



వృద్ధులకు దుప్పట్లు అందజేస్తున్న సభ్యులు

భానుపురి : పట్టణంలో నిరాశ్రయులైన వృద్ధులకు ఆశయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రభుత్వ ఉపాధ్యాయులు రఘు, ఉపేందర్, మహేష్, సుధారాణి, నిహారిక సమకూర్చిన దుప్పట్లను సోమవారం రాత్రి పంపిణీ చేశారు. ఫౌండేషన్ సభ్యులు మాట్లాడుతూ న్యూ ఇయర్ వేడుకలకు ఖర్చుచేసే డబ్బులతో వృద్ధులకు దుప్పట్లు అందించడం అభినందనీయమన్నారు.

లోకల్ వాయిస్

వీధిలైట్లు వెలిగేలా చూడాలి

తాళ్లగడ్డ : సూర్యాపేట మున్సిపాలిటీలోని 13వ వార్డు పరిధిలో గల బలరాంతండాలో వీధిలైట్లు చాలా రోజులుగా వెలగడం లేదు. వీధుల్లో ఉన్న గుంతలు కనిపించక బాటసారులు, ముఖ్యంగా వృద్ధులు కిందపడి పోతున్నారు. ఇప్పికే చాలా మందికి కిందపడి గాయాల య్యాయి. మరోవక్క పురుగుబూసి తిరుగుతుండడంతో భయంగా ఉంది. దీంతో రాత్రి సమయంలో వీధుల్లో తిరగాలంటేనే వణుకుపుడుతోంది. ఇప్పటికైనా మున్సిపాలిటీ అధికారులు, పాలకవర్గం స్పందించి మా తండాపరిధిలోని వివిధ వీధుల్లో ఉన్న స్తంభాలకు లైట్లు వేయించి వెలిగేలా చూసి సమస్యను పరిష్కరించాలి. ముఖ్యంగా ఎల్‌ఈడీ లైట్లు వేయించాలి.
– నరేష్, బలరాంతండా

మిగతా జోన్ వార్తలు 12వ పేజీలో

పూలే అవార్డుకు పలువురి ఎంపిక


తమలపాకుల సైదులు

కోదాడ/కోదాడఅర్బన్ : ఖమ్మం జిల్లాకు చెందిన ప్రజా సంక్షేమ సంఘం అందించే జ్యోతిరావు పూలే రాష్ట్రస్థాయి అవార్డుకు కోదాడ పట్టణానికి చెందిన సూక్ష్మకళాకారుడు తమలపాకుల సైదులు, వనితా కపుల్స్ క్లబ్ అధ్యక్షురాలు ఒరుగంటి రమా, విజయీభవ ట్రస్ట్ నిర్వాహకుడు చారుగండ్ల రాజశేఖర్ ఎంపికైనట్లు ఆ సంఘం వ్యవస్థాపకుడు ఏపూరి వెంకటేశ్వర్లు, ఉమ్మడి జిల్లా కోఆర్డినేటర్ దైద వెంకన్న సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 3న హన్మకొండలో జరిగే కార్యక్రమంలో ఈ అవార్డులను ప్రదానం చేయనున్నట్టు తెలిపారు.

రేపు చెర్వుగట్టు ఆలయ కమిటీ చైర్మన్ ప్రమాణస్వీకారం

నార్కట్‌పల్లి(నకిరేకల్): చెర్వుగట్టు శ్రీపార్వతీ జడల రామలింగేశ్వరస్వామి ఆలయ కమిటీ చైర్మన్‌గా బుధవారం ఎల్లారెడ్డిగూడెం గ్రామానికి చెందిన నల్ల వెంకన్న ప్రమాణ స్వీకారం చేయనున్నట్టు టీఆర్ఎస్ మండల అధ్యక్షుడు సట్టు సత్తయ్య తెలిపాడు. ప్రమాణస్వీకార కార్యక్రమానికి విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి, స్థానిక ఎమ్మెల్యే వేముల వీరేశం హాజరుకానున్నట్లు తెలిపారు. చెర్వుగట్టు దేవస్థానం చరిత్రలో ఎల్లారెడ్డిగూడెం గ్రామానికి చెందిన వ్యక్తి చైర్మన్ కావడం ఇదే మొదటిసారి.

పర్యాటక కేంద్రంగా మారేనా?

- కనుమరుగవుతున్న మూసీ అందాలు
- ఒకప్పుడు సందర్శకులతో కళకళలాడిన ప్రాంతం
- దృష్టిసారిస్తే పర్యాటకుల సంఖ్య పెరిగే అవకాశం


మూసీ జలాశయం

నకిరేకల్ :

ఒకప్పుడు ప్రకృతి సౌందర్యంతో అందాలు విరజిమ్మిన మూసీ ప్రాజెక్టు నేడు వెలవెల బోతోంది. రవాణా సౌకర్యం అంతంతమాత్రంగా ఉన్నప్పుడే పర్యాటకుల తాకిడి అధికంగా ఉండేది. నేడు రవాణా సౌకర్యాలు మెరుగుపడడంతో పర్యాటకుల సంఖ్య మరింత పెరగనుంది. మూసీ ప్రాజెక్టును అభివృద్ధి చేస్తూ పర్యాటక కేంద్రంగా మార్చుతామని ముఖ్యమంత్రి కేసీఆర్ కూడా ప్రకటించిన విషయం విదితమే. హామీ అమలుకు ప్రజలు ఎదురుచూస్తున్నారు. ప్రాజెక్టును పర్యాటక కేంద్రంగా మారిస్తే ప్రభుత్వానికి ఆదాయంతో పాటు ప్రజలకు ఆహ్లాదం దొరుకుతుందని పలువురు అభిప్రాయపడుతున్నారు.

నాడు ఆకర్షించిన అందాలు..

మూసీ ప్రాజెక్టు డ్యామ్ రెండు గుట్టల నడుమ ఉండడంతో చూపరులను ఆకర్షిస్తుంది. డ్యామ్ దిగువన ప్రాజెక్టు ఇంజనీర్ కార్యాలయాలు, సూర్యాపేటకు మంచినీరు అందించే సంప్ కార్యాలయ ఆవరణ, అతిథి గృహం పరిసరాలలో పచ్చని గార్డెన్‌లు, రకరకాల పూల మొక్కలు, నీటిని విరజిమ్మే ఫౌంటేషన్‌తో ఆకర్షణీయంగా ఉండేది. ప్రధాన డ్యామ్ దిగువ కుడివైపున చేపపిల్లల పెంపకం హౌజ్‌లు చిన్నారులను ఆకట్టుకునేవి.

కానరాని ఆహ్లాదం

మూసీ ప్రాజెక్టు వద్ద నేటి పరిస్థితి పూర్తిగా భిన్నంగా మారింది. మూసీ అతిథి గృహం వద్ద గార్డెన్‌లు మచ్చుకైన కనిపించడం లేదు. పూల మొక్కలు కనుమరుగైపోయాయి. అతిథి గృహం చుట్టు ఫెన్సింగ్ ధ్వంసమై ఆక్రమణలకు గురవుతుంది. అయినా పట్టించుకునేవారు కరువయ్యారు. అతిథి గృహంలో అమర్చిన ఏసీ తుప్పు పట్టిపోయింది. ప్రధాన డ్యామ్, ఎర్త్ డ్యామ్‌లపై విద్యుత్ స్తంభాలకు లైట్లు లేక బోసిపోతున్నాయి. అలనాడు మూసీ డ్యామ్ అని తెలిపే ఇంగ్లిష్ అక్షరాలు కూడా మాయమయ్యాయి.


శిథిలావస్థలో అతిథి గృహం


పార్క్‌లో ఎండిపోయిన మొక్కలు

పర్యాటక కేంద్రంగా మారాలంటే..

మూసీ ప్రాజెక్టు పరిసర ప్రాంతం పర్యాటక కేంద్రంగా మారాలంటే ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టాల్సి ఉంది. ఈ ప్రాజెక్టుకు వెళ్లేందుకు సూర్యాపేట, నకిరేకల్ నుంచి రెండు దారులను బీటీగా మార్చాలి. జలాశయంలో బోటింగ్ సౌకర్యం కల్పించాలి. అతిథి గృహం ఆవరణలో, ఆనకట్ట డ్యామ్ దిగువన క్యాంప్ కార్యాలయం, సూర్యాపేటకు తాగునీటిని అందించే సంపు వద్ద పూల మొక్కలు, గార్డెన్ ఏర్పాటు చేయాలి. వినాయక నిమజ్జన సమయంలో హుస్సేన్‌సాగర్ వద్ద ఏర్పాటు చేసే రీతిలో ఈ జలాశయం వద్ద ప్రత్యేక క్రేన్ ఏర్పాటు చేసి సమస్య కాకుండా చూడాలి. ఎర్త్ డ్యామ్ కట్టలపై ఉద్యానం ఏర్పాటు చేసి అందంగా మార్చాలి. నీటి పారుదల, పర్యాటక ఉద్యానవన శాఖలతో ఆహ్లాద వాతావరణం కల్పించాలి. ఇక్కడ పర్యాటక హోటళ్లు కూడా నెలకొల్పాలి.

ఆశలు చిగురించేనా

తెలంగాణ ప్రభుత్వం ఏర్పడిన తరవాత ముఖ్యమంత్రి కేసీఆర్ మరుగున పడిన పర్యాటక కేంద్రాలను అభివృద్ధి చేస్తామని గతంలో ప్రకటించిన విషయం విదితమే. నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం కూడా మూసీ ప్రాజెక్టును పలు దఫాలు సందర్శించి అధికారులతో సమీక్ష జరిపారు. మూసీ జలాశయాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసి పర్యాటక కేంద్రంగా మార్చేందుకు కృషి చేస్తామని తరుచూ ప్రకటిస్తూనే ఉన్నారు. 2015 ఏప్రిల్ 25న చందుపట్లలో రాణి రుద్రమా దేవి మరణ శిలాశాసనాన్ని మంత్రి జగదీశ్‌రెడ్డి, ఎమ్మెల్యే వీరేశం సందర్శించిన నేపథ్యంలో మూసీ ప్రాజెక్టు, చందుపట్ల ప్రాంతాలను కలు పుతూ పర్యాటక కేంద్రాలుగా మారుస్తామని చెప్పారు.

పర్యాటక కేంద్రంగా మారుస్తాం



మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి నేతృత్వంలో ముఖ్యమంత్రి కేసీఆర్ సారథ్యంలో మూసీ ప్రాజెక్టును పూర్తి స్థాయిలో అభివృద్ధి చేసి పర్యాటక కేంద్రంగా మారుస్తాం. ఇప్పటికే మూసీ ప్రాజెక్టు ఆధునికీకరణలో భాగంగా రూ.18కోట్లు మంజూరు చేయించి గేట్లు, డ్యామ్‌పై రహదారి లైట్లు, ఇతర పనులు కూడా పూర్తి చేయించాం. మిగిలిన పనులు కూడా పూర్తి చేయిస్తా.

– వేముల వీరేశం, ఎమ్మెల్యే, నకిరేకల్

గురుకుల పీజీటీ ఉద్యోగాలకు ఎంపిక

మునగాల(కోదాడ):

ఇటీవల విడుదల చేసిన గురుకుల పీజీటీ(పోస్ట్ గ్రాడ్యుయేషన్ టీచర్) ఫలితాలలో మునగాల మండల కేంద్రానికి చెందిన ఇద్దరు మహిళలు గణిత, ఫిజికల్ సైన్స్ విభాగాలలో ఉద్యోగాలు సాధించారు. గరిడేపల్లి మండలం కల్మలచెరువు పంచాయతీ పరిధిలోని గంగానగర్ గ్రామానికి చెందిన బియ్యాల స్రవంతి గణిత టీచర్‌గా ఎంపికైంది. ఈమె ఇప్పటికే కానిస్టేబుల్‌గా, సివిల్ ఎస్ఐగా కూడా ఎంపికైంది. ప్రస్తుతం ఎస్ఐ శిక్షణలో ఉంది. స్రవంతి ప్రాథమిక, ఉన్నత పాఠశాల విద్య కల్మలచెర్వు కసిరి పబ్లిక్ పాఠశాలలోను, ఇంటర్ నేరేడుచర్ల పట్టణంలోని స్పందన జూనియర్ కళాశాలలో, డిగ్రీ మిర్యాలగూడ కేఎన్ఎం కళాశాలలో, పీజీ ఉస్మానియా యూనివర్సిటీలో, బీఈడీ నాగార్జునసాగర్‌లో పూర్తి చేసింది. అదేవిధంగా మండలకేంద్రానికి చెందిన మోదుగు అవినాష ఫిజికల్ సైన్స్ టీచర్ ఉద్యోగానికి ఎంపికైంది. అవినాష ప్రాథమిక, ఉన్నత పాఠశాల విద్య స్థానికంగా ఉన్న ప్రైవేటు పాఠశాలలో అభ్యసించింది. ఇంటర్ కోదాడలోని క్రాంతి జూనియర్ కళాశాల, డిగ్రీ కోదాడలోని ఎస్వీ డిగ్రీ కళాశాల, పీజీ హైదరాబాద్‌లోని భారత్ పీజీ కళాశాల, బీఈడీ కోదాడ యూనివర్సల్ కళాశాలలో పూర్తి చేసింది.


బియ్యాల స్రవంతి


మోదుగు అవినాష

హిందీ పరీక్షలకు దరఖాస్తు చేసుకోవాలి

రామన్నపేట(నకిరేకల్):

హిందీ పండిట్‌గా శిక్షణ పొందడానికి అవసరమైన విశారద, భూషణ్, విద్వాన్‌పరీక్షలకు హాజరు కాదలచినవారు ఈ నెల 20వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవాలని హిందీ పరీక్షల నిర్వాహకుడు ఎండీ. ఖరీం సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. విశారద పరీక్ష రాయడానికి 9వ తరగతి, భూషణ్‌పరీక్ష రాయడానికి 10వ తరగతి, విద్వాన్ పరీక్షకు హాజరు కాదలచినవారు ఇంటర్ ఆపై పరీక్షలు పాసై ఉండాలని పేర్కొన్నాడు. ఫీజు ఇతర వివరాలకు 9849076414, 9848181813 సెల్ నంబర్లను సంప్రదించాలని కోరారు.

'స్టార్టర్లు' తొలగిస్తే కష్టమే..!

- ఆటోమెటిక్ స్టార్టర్ల తొలగింపునకు రైతుల అనాసక్తి
- తొలగించే పనిలో విద్యుత్ అధికారులు
- జిల్లాలో 1.18 లక్షల విద్యుత్ కనెక్షన్లు
- గతనెల 27న ప్రారంభమైన తొలగింపు కార్యక్రమం
- మొదలైన 24 గంటల కరెంట్ సరఫరా


స్టార్టర్‌ను తొలగిస్తున్న విద్యుత్‌శాఖ అధికారులు, ఎంపీపీ (ఫైల్)

దురాజ్‌పల్లి (సూర్యాపేట) :

ఆటోమెటిక్ స్టార్టర్ల తొలగింపు కార్యక్రమంపై రైతులు అనాసక్తి చూపుతున్నారు. స్టార్టర్లను తొలగించాలని అధికారులు, ప్రజాప్రతినిదులు ప్రచారం చేస్తుండగా రైతులు మాత్రం అయోమయంలో పడ్డారు. రైతుల పరిస్థితి తొలగిస్తే కష్టం.. తొలగించకుంటే నష్టం అన్న చందంగా మారింది. ప్రభుత్వం వ్యవసాయానికి 24 గంటలు కరెంట్ ఇస్తామని చెపుతున్నా.. కరెంట్ పోయి వచ్చిన ప్రతిసారి బావుల వద్దకు వెళ్లడం ఇబ్బందిగా మారుతుందని రైతులు వాపోతున్నారు. ఇప్పటివరకు సుమారు 10శాతం కనెక్షన్లకు మాత్రమే ఆటోమెటిక్ స్టార్టర్లు తొలగించినట్లు తెలిసింది.

జిల్లాలో విద్యుత్ కనెక్షన్లు ఇలా..

జిల్లా వ్యాప్తంగా సూర్యాపేట, కోదాడ, హుజూర్‌నగర్, తుంగతుర్తి నియోజకవర్గాల పరిధిలో 1,18,849 వ్యవసాయ విద్యుత్ కనెక్షన్లు ఉన్నాయి. వీటిలో అధికారికంగా సూర్యాపేట నియోజకవర్గ పరిధిలో 26, 699, తుంగతుర్తి 25,759, కోదాడ 32,988,

నష్టం ఏమిటంటే...?

ఆటోమెటిక్ స్టార్టర్లను తొలగించకపోతే రైతులు అవసరం మేరకు నీటి వినియోగించకుండా వృథా చేసే అవకాశం ఉంది. ఫలితంగా భూగర్భ జలాలు అడుగంటుతాయి. పంట చివరిదశలో నీరు అందక పోవచ్చని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దీనికి తోడు ఆటోమెటిక్ స్టార్టర్లు ఉంటే ఒకేసారి మోటార్లు ఆన్ కావడంతో ట్రాన్స్‌ఫార్మర్లపై లోడ్ పడే అవకాశం ఉంది. దీంతో ట్రాన్స్‌ఫార్మర్లు, లో ఓల్టేజ్ కారణంగా విద్యుత్ మోటార్లు కాలిపోయే ప్రమాదాలు కూడా పొంచి ఉన్నాయి.

హుజూర్‌నగర్ పరిధిలో 33, 403 వ్యవసాయ విద్యుత్ కనెక్షన్లు ఉన్నాయి. వీటితోపాటు ఆయా నియోజకవర్గాల్లో అదనంగా సుమారు 20 వేల అనధికారిక కనెక్షన్లు ఉండవచ్చని సమాచారం. వీటిలో దాదాపు 90 శాతం విద్యుత్ కనెక్షన్లకు ఆటోమెటిక్ స్టార్టర్లను రైతులు అమర్చుకున్నారు. అయితే వాటిని తీసేయాలని రాష్ట్ర ప్రభుత్వం పిలుపు మేరకు 10 శాతం మంది రైతులు స్వచ్ఛందంగా తమ ఆటోమెటిక్ స్టార్టర్లను తొలగించుకున్నట్లు తెలిసింది.

తొలగింపుకు ప్రత్యేక కార్యాచరణ..

జిల్లాలో ఆటోమెటిక్ స్టార్టర్ల తొలగింపుకు ప్రత్యేక కార్యాచరణ చేపట్టారు. రాష్ట్ర విద్యుత్, ఎస్సీ అభివృద్ధిశాఖ మంత్రి జగదీశ్‌రెడ్డి స్టార్టర్ల తొలగింపునకు ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. ప్రజాప్రతినిధులు సైతం సహకరించాలని విన్నవించారు. మంత్రి ఆదేశాలతో గత నెల(డిసెంబర్) 27న సూర్యాపేట, 28న తుంగతుర్తి, 29న కోదాడ, 30న హుజూర్‌నగర్ నియోజకవర్గాలలో గ్రామసభలు నిర్వహించారు. ఆటోమెటిక్ స్టార్టర్ల వల్ల వచ్చే నష్టాలను రైతులకు వివరించారు. దీంతో స్పందించి కొందరు రైతులు, ప్రజాప్రతినిధులు అక్కడక్కడా స్వయంగా తమ స్టార్టర్లను తొలగించారు.

తొలగింపుకు రైతుల అనాసక్తి..

స్టార్టర్ల తొలగించుకోవాలని అధికారులు, ప్రజాప్రతినిధులు గ్రామాల్లో ప్రచారం నిర్వహించినా రైతులు మాత్రం అనాసక్తి చూపుతున్నారు. విద్యుత్ వద్ద ఎల్లవేళలా పడిగాపులు పడాల్సిన అవసరం వస్తదని ఆవేదన చెందుతున్నారు. రాత్రి వేళల్లో కరెంట్ పోయి వస్తే బోరు మోటార్ ఆన్ చేసుకోవడానికి పూర్వపు రోజుల్లో మాదిరిగా మళ్లీ బోర్ల వద్దకు వెళ్లాల్సిన పరిస్థితి మొదలయ్యాయని రైతులు అంటున్నారు. ప్రత్యామ్నాయ మార్గాలను చూపించిన తర్వాతే విద్యుత్ ఆటోమెటిక్ స్టార్టర్లను తొలగించాలని రైతులు కోరుతున్నారు.

ప్రత్యామ్నాయం చూపించాలి



ఆటోమెటిక్ స్టార్టర్లను తొలగిస్తే రైతులకు ఇబ్బందులు ఎదురయ్యే అవకాశం ఉంది. కరెంటు పోయివచ్చిన ప్రతిసారీ.. రాత్రి వేళల్లో బావుల వద్దకు వెళ్లాలంటే రైతులకు ఇబ్బందే. 24గంటల కరెంట్ ఇచ్చినప్పటికీ గత పరిస్థితులు వచ్చే అవకాశం ఉంది. రైతులకు ఆటోమెటిక్ స్టార్టర్ల స్థానంలో ప్రత్యామ్నాయం చూపించి స్టార్టర్ల తొలగిస్తే బాగుటుంది.

– సైదులు, కోడూరు

పీఆర్‌టీయూ క్యాలెండర్ ఆవిష్కరణ


క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న మంత్రి జగదీశ్‌రెడ్డి

సూర్యాపేటటౌన్ : తెలంగాణ రాష్ట్ర ప్రొగ్రెసివ్ రికగ్నైజ్డ్ టీచర్స్ యూనియన్ (పీఆర్‌టీయూ టీఎస్) నూతన సంవత్సరం డైరీ, క్యాలెండర్‌లను రాష్ట్ర విద్యుత్, ఎస్సీ అభివృద్ధిశాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి సోమవారం తన నివాసంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నూతన సంవత్సరంలో ప్రభుత్వ విద్యావ్యవస్థ బలోపేతానికి ఉపాధ్యాయులంతా కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పీఆర్‌టీయూ టీఎస్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు బొల్లు రాంబాబు, తంగెళ్ల జితేందర్‌రెడ్డి, నాయకులు భాస్కర్‌రెడ్డి, శ్రీను, కృపాకర్‌రెడ్డి, కోటయ్య, మధు పాల్గొన్నారు.

ప్రజా సమస్యలపై పోరాడుతాం

- సంకినేని వెంకటేశ్వర్‌రావు


బీజేపీ క్యాలెండర్‌ను విడుదల చేస్తున్న సంకినేని

సూర్యాపేట అర్బన్ : ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడుతామని బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు సంకినేని వెంకటేశ్వర్‌రావు అన్నారు. సూర్యాపేటలోని తననివాసంలో సోమవారం నూతన సంవత్సరం సందర్భంగాగా కేక్ కట్ చేసి కార్యకర్తలు, సూర్యాపేట నియోజకవర్గ ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం బీజేపీక్యాలెండర్‌ను విడుదల చేసి విలేరులతో మాట్లాడారు. నాలుగేళ్లుగా నియోజకవర్గంలో సమస్య ఎక్కడుంటే సంకినేని అక్కడ ఉంటున్నాడని.. ప్రజల సమస్యలపట్ల ఎప్పటికప్పుడు స్పందిస్తూ సమర్థవంతమైన ప్రతిపక్ష పాత్రను పోషిస్తున్నామన్నారు. గత సంవత్సరం గాంధీనగర్‌లో పేదలకు పంచిన భూమి విషయంలో కొందరు నాయకులు అడ్డుపడుతుంటే వారికి కిషన్‌రెడ్డి సమక్షంలో పట్టాలు ఇప్పించామన్నారు. ఈ సంవత్సరం అర్హులందరీ డబుల్‌బెడ్‌రూం ఇళ్లు నిర్మించాలని, ఎక్కువమంది నిరుద్యోగులకు స్కిల్ డెవలప్‌మెంట్ పథకం అమలు అయ్యేలా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు జీడి భిక్షం, హబిద్, సంకినేని వరుణ్‌రావు, గుండపనేని కిరణ్, సలిగంటి వీరేంద్ర, సైలేంద్రాచారి, అనంతులు యాదగిరి, సంపత్‌నాయుడు, రాముయాదవ్ పాల్గొన్నారు.

నేడు మంత్రితో ఆత్మీయ సమావేశం



మాట్లాడుతున్న మారం లింగారెడ్డి

భానుపురి (సూర్యాపేట) : పట్టణంలోని జీవీవీ గార్డెన్‌లో రాష్ట్ర విద్యుత్‌శాఖ మంత్రి జగదీశ్‌రెడ్డితో మంగళవారం జిల్లా ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాల ఆత్మీయ సమావేశం ఉంటుందని ట్రస్మా రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి మారం లింగారెడ్డి, జిల్లా అధ్యక్షుడు పులుసు వెంకటేశ్వర్లు అన్నారు. సోమవారం స్థానిక ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రైవేట్ పాఠశాలలు ఎదుర్కొంటున్న సమస్యలపై మంత్రి జగదీశ్‌రెడ్డితో చర్చించనున్నామని పేర్కొన్నారు. సాయంత్రం 4 గంటలకు జరిగే ఆత్మీయ సమావేశానికి జిల్లాలోని ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలు సకాలంలో హాజరు కావాలని కోరారు. సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి బానాల కోటిరెడ్డి, కోశాధికారి నాగయ్య, హన్మంతరావు, గాలి రమేష్, ప్రకాష్‌రెడ్డి, కృష్ణ, నరేష్, శ్రీనివాసనాయుడు, ఉపేందర్ రెడ్డి, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

తిరుపతిరావు కమిటీ సిఫారసులను అమలు చేయొద్దు



నిరసన తెలుపుతున్న ప్రైవేట్ ఉపాధ్యాయులు

అర్వపల్లి (తుంగతుర్తి):

ప్రైవేట్ విద్యాసంస్థల యాజమాన్యాలకు తిరుపతిరావు కమిటీ సిఫారసులు కొమ్ము కాసే విధంగా ఉన్నాయని టీపీటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు వీరబోయిన వెంకట్ ఆరోపించారు. తిరుపతిరావు కమిటీకి వ్యతిరేకంగా సోమవారం మండల కేంద్రంలో తెలంగాణ ప్రైవేట్ టీచర్స్ ఫోరం ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. తిరుపతిరావు కమిటీ సిఫారసులు ప్రైవేట్ ఉపాధ్యాయులకు, ప్రైవేట్ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు మేలు చేయాల్సింది పోయి, ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలకు మేలు చేసే విధంగా నివేదిక ఉందని.. ఈ సిఫారసులను అమలు చేయొద్దని డిమాండ్ చేశారు. ప్రైవేట్ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారంపై కూడా ప్రభుత్వం దృష్టి పెట్టాలని విన్నవించారు. ఈ కార్యక్రమంలో ఏశబోయిన రాంబాబు, మహ్మద్‌అలీ, రాంమ్మూర్తి, ఖలీమ్, పి.వేణుగోపాల్‌రావు, సురేష్, లింగమూర్తి, కుంభం సోమయ్య, రాము, కె.జగన్, బాషా, ఎం.సైదులు, డి.శ్రీను, కె.వెంకన్న, ఎం.అశోక్, శ్రీనివాస్, రమేష్, రమ, స్నేహలత, సంధ్య, సరిత తదితరులు పాల్గొన్నారు.

ఫిర్యాదులపై వెంటనే స్పందించాలి


వేడుకల్లో పాల్గొన్న ఎస్పీ, పోలీస్‌సిబ్బంది

సూర్యాపేట క్రైం : ఫిర్యాదులపై సత్వరమే చర్యలు తీసుకోవాలని సంబంధిత పోలీసు అధికారులను ఆదేశించినట్లు ఎస్పీ ప్రకాశ్‌జాదవ్ అన్నారు. సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో పోలీసు గ్రీవెన్స్‌డే నిర్వహించారు. ఈ గ్రీవెన్స్‌కు జిల్లా నలుమూలల నుంచి ఐదుగురు వినతులు అందజేసి వారి సమస్యలను విన్నవించారు. ఈ సందర్భంగా ఎస్పీ జాదవ్ మాట్లాడుతూ పోలీస్ గ్రీవెన్స్ డేతో బాధితులకు భరోసానిస్తుందన్నారు. ఈ సందర్భంగా జిల్లా పోలీస్ కార్యాలయంలో నూతన సంవత్సర వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి సిబ్బందికి ఎస్పీ ప్రకాశ్‌జాదవ్ శుభాకాంక్షలు తెలిపారు. జిల్లా పోలీసు అధికారులు, సిబ్బంది ఎస్పీని కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

ఏఎస్‌ఐలుగా పదోన్నతి

సూర్యాపేట క్రైం : పదోన్నతి పొందిన ఏఎస్‌ఐలు సోమవారం జిల్లా కేంద్రంలో ఎస్పీ క్యాంపు కార్యాలయంలో ఎస్పీ ప్రకాశ్‌జాదవ్‌ను మర్యాదపూర్వకంగా కలిసి పూల బొకే అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్పీ ప్రశాశ్‌జాదవ్ వారిని అభినందించారు. పదోన్నతి లభించడంతో బాధ్యత మరింతగా పెరుగుతుందన్నారు. అదే విధంగా నలగొండ జిల్లాలో పనిచేస్తూ పదోన్నతి పొందిన నలుగురు ఏఎస్‌ఐలు సూర్యాపేట జిల్లాకు బదిలీపై వస్తున్నారన్నారు. బదిలీపై వస్తున్న ఏఎస్‌ఐలు కూడా ఎస్పీని కలిశారు. పదోన్నతి పొందిన వారిలో హనుమాన్, ముత్తయ్య, నల్లగొండ జిల్లాలో పదోన్నతి పొంది సూర్యాపేటకు బదిలీపై వస్తున్న వారిలో బావుసింగ్, మల్సూర్, నర్సింహారావు, వెంకటేశ్వర్లు ఉన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎస్పీ ఇస్మాయిల్, డీఎస్పీలు నాగేశ్వరరావు, రమణారెడ్డి, పోలీసు అధికారుల సంఘం అధ్యక్షుడు బెలకొండ రాంచందర్‌గౌడ్, అమర్‌సింగ్‌లు ఉన్నారు.

ఉద్యోగ విరమణ పొందిన వారికి సన్మానం..

సూర్యాపేట ట్రాఫిక్ స్టేషన్‌లో పనిచేస్తున్న జిల్లా ప్రభాకర్, మోతె ఏఎస్‌ఐ గఫూర్, తిరుమలగిరి ఏఎస్‌ఐ జిలానిలు సోమవారం ఉద్యోగ విరమణ పొందారు. దీంతో వీరిని ఎస్పీ ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఏఎస్పీ ఇస్మాయిల్, డీఎస్పీలు, పోలీసు అధికారుల సంఘం నాయకులు పాల్గొన్నారు.

న్యూ ఇయర్ వేడుకలు ప్రశాంతం

సూర్యాపేట : నూతన సంవత్సరం సందర్భంగా 31వ తేదీ రాత్రి జిల్లా వ్యాప్తంగా న్యూ వేడుకలు ప్రశాంతంగా జరిగాయని.. పోలీసు తీసుకున్న ముందస్తు రక్షణ చర్యల వలన ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగలేదని ఎస్పీ ప్రకాశ్‌జాదవ్ అన్నారు. సోమవారం తన కార్యాలయంలో ఎస్పీ ప్రకాశ్‌జాదవ్ స్థానిక విలేకరులతో మాట్లాడారు. 31వ తేదీ అర్ధరాత్రి బందోబస్తును స్వయంగా పర్యవేక్షణ చేసినట్లు తెలిపారు. రాత్రి 11 గంటల నుంచి తెల్లవారుజామున 4 గంటల వరకు సూర్యాపేట, తుంగతుర్తి, కోదాడ, హుజూర్‌నగర్ పట్టణాల్లో తిరుగుతూ బందోబస్తు పర్యవేక్షించారన్నా రు. ఎన్‌హెచ్–65 రహదారిపై పెట్రోలింగ్ చేయడంతో పాటు రోడ్డు ప్రమాదాలు జరగకుండా పెట్రోలింగ్, పికెట్స్ ఏర్పాటు చేశామనిచెప్పారు. అదేవిధంగా రహదారిపై వాహనాల రాకపోకలకు ఎలాంటి అంతరాయం కలగలేదన్నారు. బందోబస్తులో భాగంగా జిల్లా వ్యాప్తంగా 35 చోట్ల డ్రంకెన్ డ్రైవ్ తనిఖీలు, 58 పికెట్స్, 64 పెట్రోలింగ్ టీమ్స్ ఏర్పాటు చేసినట్లు చెప్పారు.

లైవ్ సర్టిఫికెట్ అందిస్తేనే

పెన్షన్



ఆలేరులోని ఎస్టీఓ కార్యాలయం

- విశ్రాంత ఉద్యోగులు ఫిబ్రవరి నెలాఖరులోగా ట్రెజరీ కార్యాలయంలో అందజేయాలి
- లేకుంటే ఏప్రిల్ నుంచి పెన్షన్ కట్

ఆలేరు

పెన్షన్ పొందుతున్న విశ్రాంత ఉద్యోగులు జీవించి ఉన్నట్లు వార్షిక ధ్రువీకరణ (లైవ్ సర్టిఫికెట్) పత్రాలు అందజేస్తేనే పెన్షన్ అందనుంది. వచ్చేనెల (ఫిబ్రవరి) 28లోపు ట్రెజరీ కార్యాలయంలో ధ్రువీకరణ పత్రాలు సమర్పించాల్సి ఉంది. లేకుంటే ఏప్రిల్ నుంచి పెన్షన్ నిలిపివేయనున్నారు. అంతేకాదు పెన్షనర్లు తమ బ్యాంకు ఖాతా నంబర్లు, ఆధార్, పాన్ కార్డు, పీపీఓ నంబర్‌తో పాటు ఐడీలను తప్పనిసరిగా జతపర్చాలి. ఉద్యోగి మరణించిన తర్వాత భర్త లేదా భార్య కారుణ్య నియామకం కింద ఉద్యోగం పొందితే ఆ వివరాలను కూడా లైవ్ సర్టిఫికెట్‌లో నమోదు చేయాల్సి ఉంటుంది.

స్పందించకుంటే ఏప్రిల్ నుంచి పెన్షన్ కట్



లైవ్ ధ్రువీకరణ పత్రాలను ఫిబ్రవరి 28లోపు అందజేయాలి. లేదంటే ఏప్రిల్ 2018 నుంచి పెన్షన్లను నిలిపివేయడం జరుగుతుంది. గడువులోగా పెన్షనర్లు తమ ఖాతా నెంబర్లు, ఆధార్, పాన్‌కార్డు, పీపీఓ నెంబర్‌తో పాటు ఐడీలను తప్పనిసరిగా జమచేయాలి. వివరాలకు స్థానిక ఎస్టీఓ కార్యాలయంలో సంప్రదించాలి.

- లక్ష్మయ్య, ఇన్‌చార్జ్ కోశాధికారి, ఆలేరు

అందించాల్సిన వివరాలు..

- సర్వీస్ పెన్షన్, ఫ్యామిలీ పెన్షన్ పొందుతున్న ప్రతిఒక్కరూ గడువులోగా లైవ్ సర్టిఫికెట్ అందజేయాలి.
- సర్టిఫికెట్‌లో అడిగిన పీపీఓ, ఐడీ, బ్యాంకు ఖాతా, ఆధార్, పాన్‌కార్డు వివరాలు అవసరం మేరకు ఇవ్వాల్సి ఉంటుంది.
- నెలకు రూ.15వేలకు పైగా పెన్షన్ పొందుతున్న వారు తప్పనిసరిగా పాన్ కార్డు వివరాలు ఇవ్వాలి.
- కారుణ్య నియామకం కింద ఉద్యోగం పొందిన వారు ఆ వివరాలు అందజేస్తే పెన్షన్‌లో డీఏ కట్ చేస్తారు. ప్రస్తుతం చేస్తున్న ఉద్యోగంలో దానిని పొందవచ్చు. ఇందుకు సంబంధించిన వివరాలు ఉద్యోగి డ్రాయింగ్ అధికారి ద్వారా ధ్రువీకరించాలి.
- రెండు చోట్లా డీఏ పొందినట్టు నిరుపితమైతే సదరు పెన్షనర్, ఉద్యోగిపై చట్టరీత్యా చర్యలకు ఆస్కారం ఉంది.
- పెన్షనర్లు 10వ పీఆర్సీ ఏరియర్స్‌కు ఆధార్ నంబర్ తప్పనిసరిగా అందజేయాలి.
- వార్షిక ధ్రువీకరణ పత్రాన్ని నేరుగా అందజేయలేని వారు కేంద్ర ప్రభుత్వ జీవన్ ప్రమాణ్ వెబ్‌సైట్లో ఆధార్ ఆధారిత బయోమెట్రిక్ పత్రాన్ని నమోదు చేసుకోవచ్చు. దీనిని ట్రెజరీ అధికారులు ఆమోదిస్తారు.
- కుటుంబ పెన్షనర్ 25 ఏళ్లలోపు ఉంటే ఏ విధమైన ఉద్యోగం చేయడం లేదని స్వీయ ధ్రువీకరణ ట్రెజరీ అధికారులకు అందజేయాలి.
- ప్రభుత్వ ఉత్తర్వులు 315 ద్వారా పెన్షన్ పొందుతున్న వికలాంగులు మూడేళ్లలోపు తీసుకున్న వైకల్య ధ్రువీకరణ పత్రం అందజేయాలి.
- పెన్షనర్ రెండో వివాహం చేసుకుంటే ఆ వివరాలు ఏజీ ఆమోదం తర్వాత రికార్డుల్లో నమోదు చేయించుకోవాలి.
- కారుణ్య నియామక ఉద్యోగం చేస్తున్న వారు స్వీయ, డ్రాయింగ్ అధికారి ధ్రువీకరణ పత్రం అందజేయాలి.
- పెన్షన్ పొందుతున్న బ్యాంకులోనూ వార్షిక ధ్రువీకరణ పత్రం ఇవ్వాలి.
- ట్రెజరీలో అందజేసిన పత్రాలకు రశీదు తప్పనిసరిగా పొందాలి.
- పోస్టు ద్వారా పంపినవి, అసంపూర్తిగా నింపినవి అంగీకరించబడవు.
- లైవ్ సర్టిఫికెట్ ఫారాలు కార్యాలయంలో ఉచితంగా ఇస్తారు.
- పెన్షనర్ మృతిచెందితే వెంటనే రాత పూర్వకంగా సమాచారమివ్వాలి. అలా కాకుండా సదరు పెన్షన్ డబ్బులను ఏటీఎం ద్వారా డ్రా చేసుకోవడం చట్టవిరుద్ధం.
- 75 ఏళ్లు దాటిన వారు తమకు రావాల్సిన అదనపు పెన్షన్ పొందేందుకు ఓటర్ ఐడీ, పాన్ కార్డు, డ్రైవింగ్ లైసెన్స్, పాఠశాల నుంచి పొందిన జనన ధ్రువీకరణ పత్రాలు అందజేయాలి.
- పెన్షనర్లు ఐటీ రిటర్న్స్ ఫిబ్రవరి 10లోపు అందజేయాలి.

హ్యా

నూతన సంవత్సర
ప్రజలు సోమవారం
జరుపుకున్నారు. ఈ
యువతీయువకులు
శుభాకాంక్షలు తెలు
ఇంటి ముందు రంగ
కొత్త సంవత్సరానికి
సూర్యాపేట జిల్లా
జగదీశ్‌రెడ్డి హాస్టల్
చేసి సంబరాల్లో పా



భువనగిరి : రహదారి బంగ్లా







వెళ్లొస్తాం.. : ఆప్యాయంగా వీడ్కోలు పలుకుతున్న అమ్మాయిలు

తీపిగుర్తులను కెమెరాలో బంధిస్తూ..

విదేశీయుల సందడి

నూతన సంవత్సర ప్రారంభం సందర్భంగా విదేశీయులు సందడి చేశారు. క్రిస్మస్ వేడుకల్లో పాల్గొనేందుకు చందుపట్ల, వల్లాల, సూర్యాపేట, తిప్పర్తి గ్రామాలకు వచ్చిన అమెరికాకు చెందిన జెస్ బృందం సభ్యులు సోమవారం నల్లగొండలోని మిర్యాలగూడ రోడ్డులో ఉన్న కావనెంట్ చర్చి ఆవరణలో మొక్కలు నాటారు. ఇన్ని రోజులు ఇక్కడ గడిపిన ఆనంద క్షణాలు, జ్ఞాపకాలను తిరిగి అమెరికా వెళ్తున్న సందర్భంలో ఇక్కడి వారితో నెమరువేసుకున్నారు.



కావనెంట్ చర్చి ఆవరణలో మొక్క నాటుతున్న విదేశీయులు

యాదాద్రిలో భక్తజన



ఆలయ పరిసరాల్లో భక్తుల రద్దీ



సత్యనారాయణ స్వామి

యాదగిరికొండ(ఆలేరు) : యాదాద్రి శ్రీలక్ష్మీనర్సింహస్వామి దేవస్థానం సోమవారం భక్తులతో కిటకిటలాడింది. నూతన ఆంగ్ల సంవత్సరం ప్రారంభం సందర్భంగా భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. దీంతో ఆలయ పరిసరాలు, క్యూలైన్లు భక్తులతో నిండిపోయాయి. సుమారు 45 వేల మంది భక్తుల స్వామివారిని దర్శించుకున్నట్టు దేవస్థానం అధికారులు తెలిపారు. దర్శనానికి సుమారు 5 గంటల సమయం పట్టిందని భక్తులు తెలిపారు. ఒక్కరోజు స్వామివారి ఆదాయం రూ. 33 లక్షలకు పైగా వచ్చిందని అధికారులు తెలిపారు.

చిన్నికృష్ణుడు, కాళీయమర్ధనుడి అలం



శ్రీకృష్ణ అలంకరణలో స్వామి వారి ఊరేగింపు

యాదగిరికొండ(ఆలేరు) : యాదాద్రి శ్రీలక్ష్మీనరసింహస్వామి దేవస్థానంలో జరుగుతున్న అధ్యయనోత్సవాల్లో భాగంగా నాలుగోరోజు సోమవారం స్వామివారు ఉదయం చిన్నికృష్ణుడు,

మి,
భాస్క
తదిత

...పీ న్యూ ఇయర్

...వేడుకలను ఉమ్మడి జిల్లా
...ం ఉత్సాహంగా
...ఈ సందర్భంగా
...ం కేక్ కట్ చేసి ఒకరికి ఒకరు
...పుకున్నారు. మహిళలు
...గురంగుల ముగ్గులు వేసి
...కి స్వాగతం పలికారు.
...కుడకుడ గ్రామంలో మంత్రి
...విద్యార్థులతో కలిసి కేక్ కట్
...ల్గొన్నాడు.



భువనగిరి : చిన్నారుల కేరింత



సూర్యాపేట : కుడకుడలోని ఇంటిగ్రేటెడ్ హాస్టల్‌లో విద్యార్థులతో కలిసి కేక్ కట్ చేస్తున్న మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి



...లో కేక్ కట్ చేస్తున్న ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలు



నల్లగొండ : కావనెంట్ చర్చిలో ప్రార్థనలు చేస్తున్న క్రైస్తవులు



సూర్యాపేట: ఓ ఇంటి ముందు ముగ్గు వేస్తున్న మహిళలు

...సందోహం

ఆధ్యాత్మికం



...వ్రతాలు చేస్తున్న భక్తులు

...కారంలో లక్ష్మీనరసింహుడు

...రాత్రి కాళీయమర్ధనుడి అలంకారంలో ఊరేగుతూ భక్తులకు ...దర్శనమిచ్చాడు. ఈ సందర్భంగా అర్చకులు స్వామి అమ్మ ...వార్లను పంచామృతాలతో అభిషేకించి పట్టు వస్త్రాలతో ...శోభాయమానంగా అలంకరించి ప్రత్యేక సేవలో అధిష్టింప ...చేసి బాలాలయంలో ఊరేగించారు. అలాగే ఆలయంలో ...సుదర్శన హోమం నిర్వహించారు. అదేవిధంగా అధిక ...సంఖ్యలో భక్తులు సత్యనారాయణ స్వామి వ్రతాలు ...ఆచరించారు. కార్యక్రమంలో స్థానాచార్యులు రాఘవాచార్య ...లు, ఈఓ గీతారెడ్డి, ప్రధానార్చకులు నల్లందీగళ్ లక్ష్మీనర ...సింహాచార్యులు, సురేంద్రాచార్యులు, గట్టు యాదగిరిస్వా ... కాండూరి వెంకటాచార్యులు, ఆలయ అధికారులు దోర్బల ...రశర్మ, సంద్ర మల్లేష్, రఘు, బాలాజీ, సింహాచార్యులు ...తరులు పాల్గొన్నారు.



ఎమ్మెల్సీ రాజగోపాల్‌రెడ్డికి ఆశీర్వచనం చేస్తున్న అర్చకుడు

స్వామి వారిని దర్శించుకున్న ఎమ్మెల్సీలు

శ్రీలక్ష్మీనరసింహస్వామిని సోమవారం ఉదయం ఎమ్మెల్సీలు కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి, ఎలిమినేటి కృష్ణారెడ్డి వేర్వేరుగా స్వామి, అమ్మవార్లను దర్శించుకున్నారు. వీరికి ఆలయ అధికారులు పూలమాలతో స్వాగతం పలికారు. అనంతరం వారికి ఆలయ అర్చకులు వేదమంత్రాలతో ఆశీర్వచనం చేశారు.



అష్టోత్తర పూజలో పాల్గొన్న ఎమ్మెల్సీ కృష్ణారెడ్డి, ఈఓ

చెర్వుగట్టులో ప్రత్యేక పూజలు



పూజలు నిర్వహిస్తున్న భక్తులు

నార్కట్‌పల్లి(నకిరేకల్) : నూతన సంవత్సరం సందర్భంగా నల్లగొండ జిల్లా నార్కట్‌పల్లి మండలంలోని చెర్వుగట్టు శ్రీ పార్వతీ జడల రామలింగేశ్వరస్వామి ఆలయంలో సోమవారం భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. ఈ ఏడాది తమ కోర్కెలు తీరాలని మొక్కులు మొక్కారు. అదే విధంగా గోపలాయపల్లి గ్రామ సమీపంలో గల శ్రీ వారిజాల వేణుగోపాలస్వామి ఆలయంలోనూ భక్తులు పూజలు నిర్వహించారు. పూజా కార్యక్రమాల్లో ఎంపీపీ రేగట్టె మల్లికార్జున్‌రెడ్డి, నార్కట్‌పల్లి సర్పంచ్ పుల్లంల అచ్చాలు, సర్పంచ్ మల్లరమణ బాలకృష్ణ, పాలకవర్గ సభ్యుడు నల్ల వెంకన్న, ఖమ్మంపాటి వెంకన్న, మేకల వెంకట్‌రెడ్డి, బాలం భిక్షం ఉన్నారు.

మత్స్యగిరి ఆలయంలో..



ఆలయ పరిసరాల్లో భక్తుల రద్దీ

వలిగొండ(భువనగిరి): యాదాద్రిభువనగిరి జిల్లా వలిగొండ మండలం వెంకటాపురం పరిధిలో ఉన్న మత్స్యగిరి లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో సోమవారం తెల్లవారుజాము నుంచే భక్తుల రద్దీ నెలకొంది. స్వామివారి దర్శనానికి భక్తులు బారులుదీరారు. సుమారు 15 వేలకుపైగా భక్తులు స్వామి వారిని దర్శించుకున్నట్టు ఈఓ గుత్తా మనోహర్‌రెడ్డి తెలిపారు. కొలనులో స్నానాలు ఆచరించిన భక్తులు అందులోని నీటిని బాటిళ్లలో ఇంటికి తీసుకెళ్లారు. అలాగే ప్రధాన ఆలయంతోపాటు గోదాదేవి ఆలయం, హన్‌మాన్ ఆలయంలో భక్తుల రద్దీ సాగింది. పూజా కార్యక్రమాల్లో ఆలయ చైర్మన్ తుమ్మల వెంకట్‌రెడ్డి, సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు పబ్బు ఉపేందర్, మాజీ మత్స్యగిరి గుట్ట చైర్మన్ సామ రాంరెడ్డి, మార్కెట్ డైరెక్టర్ మామిండ్ల రత్నయ్య, ఎంపీటీసీ కాడిగల్లు సునితపరశురాం, జాగృతి మండల అధ్యక్షుడు బొల్లు కృష్ణ, తదితరులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.

రైతుల అభివృద్ధే ధ్యేయం

24 గంటల విద్యుత్ సరఫరాను ప్రారంభించిన మంత్రి జగదీశ్‌రెడ్డి


కోమటికుంటలో విద్యుత్ సరఫరాను ప్రారంభిస్తున్న మంత్రి,

చివ్వెంల(సూర్యాపేట) : రైతుల అభివృద్ధే టీఆర్‌ఎస్ ప్రభుత్వ ధ్యేయమని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్ రెడ్డి అన్నారు. ఆదివారం అర్ధరాత్రి మండల పరిధిలోని కుడకుడ గ్రామ ఆవాసం కోమటి కుంట గ్రామంలోని వ్యవసాయ బావి వద్ద 24 గంటల విద్యుత్ సరఫరా కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం తర్వాత ఈఎం కేసీఆర్ తీసుకున్న ప్రత్యేక వ్యూహంలో భాగమే 24 గంటల నిరంతరం విద్యుత్ సరఫరా అన్నారు. దేశంలో ఎక్కడ లేని విధంగా తెలంగాణ ప్రభుత్వం చరిత్ర సృష్టించిందన్నారు. గత పాలకులు తెలంగాణ వస్తే విద్యుత్ ఇబ్బందులు తప్పవని అన్నారని, అటువంటి వంటి వారికి తగిన బుద్ధి చెప్తూ టీఆర్‌ఎస్ ప్రభుత్వం నిరంతర విద్యుత్ పరఫరా చేపట్టిందన్నారు. ప్రభుత్వ పథకాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అనంతరం కుడకుడ గ్రామంలోని ఇంటిగ్రేటెడ్ హాస్టల్లో కేక్ కట్‌చేసి విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మాట్టాడుతూ విద్యార్థులు భావిపౌరులుగా ఎదగాలన్నారు. ఈసందర్భంగా విద్యార్థులకు స్వీట్లు పంపిణీ చేసి నూతన సంవత్సర శుభకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ వై వెంకటేశ్వర్లు, జిల్లా గ్రంథాలయ శాఖ చైర్మన్ నిమ్మల శ్రీనివాస్‌గౌడ్, మాజీ ఎంపీపీ రౌతు నర్సింహరావు, షేక్ భాషా, ఆర్‌డీఓ మోహన్‌రావు. జిల్లా ఎస్సీ సంక్షేమ శాఖ అధికారి వి.దయానందరాణి. వార్డెన్ల సంఘం జిల్లా అధ్యక్షుడు నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

ముఖ్యమంత్రికి జిల్లా నేతల 'నూతన' శుభాకాంక్షలు


కేసీఆర్‌కు శుభాకాంక్షలు తెలుపుతున్న ఎంపీ, ఎమ్మెల్యేలు

నల్లగొండ టూటౌన్ : ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్‌రావును సోమవారం హైదరాబాద్‌లోని ప్రగతి భవన్‌లో నల్లగొండ పార్లమెంట్ సభ్యుడు గుత్తా సుఖేందర్‌రెడ్డి, మిర్యాలగూడ, దేవరకొండ ఎమ్మెల్యేలు ఎన్. భాస్కర్‌రావు, రమావత్ రవీంద్రకుమార్, నార్మాక్ డైరీ చైర్మన్ గుత్తా జితేందర్‌రెడ్డి, ఉప్పల్ వెంకట్‌రెడ్డి తదితరులు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. కొత్త సంవత్సరంలో రాష్ట్రం, జిల్లా సంపూర్ణ అభివృద్ధి జరుగాలని ఆకాంక్షించారు.

గ్రూప్-2 నియామకాలు చేపట్టాలి


సమావేశంలో మాట్లాడుతున్న పాల్వాయి రవి

నల్లగొండ రూరల్ : గ్రూప్–2 నియమాకాలను ప్రభుత్వం వేగవంతంగా చేపట్టాలని నిరుద్యోగ జేఏసీ చైర్మన్ పాల్వాయి రవి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం స్థానికంగా నిర్వహించిన గ్రూప్–2 అభ్యర్థుల సమావేశంలో ఆయన మాట్లాడారు. 2016 సంవత్సరం గ్రూప్–2 పరీక్ష నిర్వహించినప్పటికీ ఇంకా 1000పోస్టులు ఖాళీగా ఉన్నాయని తెలిపారు. ప్రభుత్వం గ్రూప్–2 ఫలితాలను వెల్లడించకపోవడంతో నిరుద్యోగులు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఉద్యోగాలను భర్తీ చేయడంలో ప్రభుత్వం జాప్యం చేస్తు నిరుద్యోగుల సహనానికి పరీక్ష పెడుతుందని ఆవేదనవ్యక్తం చేశారు. కార్యక్రమంలో నిరుద్యోగ జేఏసీ సభ్యులు శ్రీనివాస్ యాదవ్, నర్సింగ్, శంకర్, నర్సింహ్మా, చంద్రయ్య పాల్గొన్నారు.

24గంటల కరెంట్‌తో లాభం లేదు

ఎమ్మెల్సీ కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి


కేక్ కట్ చేస్తున్న ఎమ్మెల్సీ కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి

భువనగిరిటౌన్ : ప్రభుత్వం ఇస్తున్న 24 గంటల విద్యుత్‌తో భూస్వాములకు తప్ప రైతులకు లాభం లేదని ఎమ్మెల్సీ కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి అన్నారు. సోమవారం భువనగిరిలో ఆయన విలేకరులతో మాట్లాడారు. ప్రభుత్వానికి ఆర్భాటాలు, ప్రచారాలు చేయడం తప్ప అమలులో మాత్రం పూర్తిగా విఫలమైందన్నారు. గత ఎన్నికల్లో సీఎం కేసీఆర్ ఇచ్చిన హామీలు చూసి ప్రజలు మోసపోయారన్నారు. నాలుగు సంవత్సరాలు అవుతున్నా నిమ్స్ పూర్తి చేసి ప్రజలకు వైద్యసేవలు అందుబాటులోకి తేవడంలో ప్రభుత్వం విఫలమైందన్నారు. సీఎం కేసీఆర్ ప్రైవేట్ ఆస్పత్రులతో కుమ్మక్కయ్యారన్నారు. నిమ్స్ ఆస్పత్రిపై వివక్ష చూపుతున్నారని అలాంటి చర్యలు మానుకుని నిధులు కేటాయించాలన్నారు. నయీమ్ కేసులు ఉన్న అధికారులు, ప్రజాప్రతినిధులను వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. ప్రజా సమస్యలు చెప్పడానికి ప్రతిపక్ష ఎమ్మెల్సీ, ఎమ్మెల్యేలు కలవడానికి సీఎం అపాయింట్‌మెంట్ ఇవ్వడం లేదన్నారు. రాష్ట్రం లో ఉన్న అధికార పార్టీ ఎమ్మెల్సీ, ఎమ్మెల్యేలు సీఎం వద్దకు వెళ్లడానికి భయపడుతున్నారన్నారు. అనంతరం నూతన సంవత్సరం పురస్కరించుకుని రహదారి బంగ్లాలో కేక్ కట్ చేసి కార్యకర్తలకు శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో చౌటుప్పల్ ఎంపీపీ చిలుకూరి ప్రభాకర్‌రెడ్డి, కాంగ్రెస్ నియోజకవర్గ మాజీ ఇన్‌చార్జి పోతంశెట్టి వెంకటేశ్వర్లు, తంగళ్లపల్లి రవికుమార్, పంజాల రామాంజనేయులు, బెండ లాల్‌రాజ్, బర్రె జహంగీర్, యాట నాగరాజు, భువనగిరి వెంకటరమణ, పి.శ్యాంగౌడ్, బి.భాస్కర్‌రెడ్డి, ఈరపాక నర్సింహ, ముల్తానీషా, బర్రె నరేష్, అందె నరేష్, మహ్మద్ సలావుద్దీన్, పడిగెల ప్రదీప్ ఉన్నారు.

నూతనోత్సాహంతో ముందుకు సాగాలి

- జిల్లా జడ్జి తిరుమలరావు


కేక్ కట్ చేస్తున్న జిల్లా జడ్జి తిరుమలరావు

నల్లగొండ లీగల్ : న్యాయవాదులు, న్యాయశాఖ ఉద్యోగులు నూతనోత్సాహంతో పెండింగ్ కేసుల పరిష్కారానికి కృషి చేయాలని జిల్లా జడ్జి డి.తిరుమలరావు అన్నారు. నూతన సంవత్సర ఉత్సవాల్లో భాగంగా సోమవారం నల్లగొండలోని బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన సభలో కేక్‌కట్‌చేసిన అనంతరం ఆయన మాట్లాడుతూ గత ఏడాది లోక్ అదాలత్ ద్వారా వేలాది కేసులను పరిష్కరించినట్లు తెలిపారు. కుటుంబ వివాదాల పరిష్కారంలో భాగంగా న్యాయసేవాధికార సంస్థ చేస్తున్న కృషిని ఆయన అభినందించారు. జిల్లాలోని వివిధ కోర్టుల్లో ఖాళీగా ఉన్న ఉద్యోగాల భర్తీ ప్రక్రియ కొనసాగుతుందని అన్నారు. కోర్టులో కక్షిదారులకు, న్యాయవాదులకు మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. న్యాయవాదులు పెండింగ్ కేసుల పరిష్కారానికి న్యాయస్థానాలు సహకరించాలని అన్నారు. సందర్భంగా బార్ కౌన్సిల్ అడహక్ కమిటీ మెంబర్ ఎ.అనంతసేన్‌రెడ్డి, ఐలు ముద్రించిన క్యాలెండర్లను ఆయన ఆవిష్కరించారు. కార్యక్రమంలో మొదటి అదనపు జిల్లా జడ్జి కె.పి.విందేశ్వరి, జిల్లా న్యాయసేవాధికారి సంస్థ కార్యదర్శి కె.ప్రభాకర్‌రావు, బార్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు కె.ఉమామహేశ్వర్, జి.శ్రీనివాసచక్రవర్తి, న్యాయవాదులు పి.శ్యామ్‌సుందర్, ఎం.బాలయ్య, జి.అమరేందర్‌రెడ్డి, జి.వెంకటేశ్వర్లు, అనంతుల శంకరయ్య, నిమ్మల భీమార్జున్‌రెడ్డి, ఎం.లెనిన్‌బాబు, ఎం.కల్పన, తదితరులున్నారు.

ట్రెస్సా క్యాలెండర్ ఆవిష్కరణ


డైరీని ఆవిష్కరిస్తున్న నల్లగొండ కలెక్టర్, జేసీ

నల్లగొండ రూరల్ : తెలంగాణ రెవెన్యూ సర్వీస్ అసోసియేషన్ (ట్రెస్సా) క్యాలెండర్, డైరీని నల్లగొండ కలెక్టర్ గౌరవ్ ఉప్పల్, జేసీ నారాయణరెడ్డిలు సోమవారం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో ఆవిష్కరించారు. డైరీలో రెవెన్యూ చట్టాలు, ఉద్యోగుల హక్కులు, బాధ్యతలను తెలియజేస్తూ డైరీని రూపొందించడాన్ని అభినందించారు. రెవెన్యూ రికార్డుల ప్రక్షాళన వేగవంతంగా పూర్తి చేయడం పట్ల అభినందించారు. కార్యక్రమంలో ట్రెస్సా జిల్లా అధ్యక్షుడు శాస్త్రీ, ప్రధాన కార్యదర్శి కృష్ణమూర్తి, అసోసియేట్ అధ్యక్షులు ఎస్.మోతిలాల్, ఉపాధ్యక్షులు అంబటి ఆంజనేయులు, టి.సురేందర్‌రెడ్డి, జాయింట్ కార్యదర్శి కవిత, షరీఫ్, యాదయ్య, రం గారావు, యాదగిరి, శ్రీనునాయక్, శ్రీధర్‌రెడ్డి, కుమార్‌రెడ్డి, అమర్‌నాథ్‌రెడ్డి, అబ్జల్, సాయిరామారావు, వాడెపల్లి రాజు తదితరులు పాల్గొన్నారు.

ప్రజలను మోసగిస్తున్న కేసీఆర్

- తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ఘనత కాంగ్రెస్‌దే
- టీపీసీసీ అధ్యక్షుడు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి


మాట్లాడుతున్న ఉత్తమ్‌కుమార్‌రెడ్డి


ఏపూరి సోమన్న ఆధ్వర్యంలో ధూం.. ధాం ..

హుజూర్‌నగర్ : అన్ని వర్గాల ప్రజలను సీఎం కేసీఆర్ మోసం చేస్తున్నారని టీపీసీసీ అధ్యక్షుడు ఉత్తమ్‌కుమార్ రెడ్డి ఆరోపించారు. సోమవారం హుజూర్‌నగర్ పట్టణ సమీపంలోని మామిడి తోటలో జరిగిన కోదాడ, హుజూర్‌నగర్ నియోజకవర్గ కాంగ్రెస్ కార్యకర్తల ఆత్మీయ సమ్మేళనంలో ఆయన మాట్లాడారు. ఎన్నికల సమయంలో అధికారంలోకి వచ్చేందుకు అనేక రకాల హామీలిచ్చిన ముఖ్యమంత్రి అధికారంలోకి వచ్చాక హామీలను గాలికి ఒదిలాడన్నారు. నాలుగు దఫాలుగా రుణమాఫీ చేపట్టి వడ్డీతో సహా చెల్లిస్తామన్న ప్రభుత్వం చెల్లించకుండా అబద్ధాలు ఆడుతుందన్నారు. ఈ విషయాన్ని తాము శాసనసభలో ప్రస్తావించి ప్రభుత్వాన్ని నిలదీయడం జరిగిందన్నారు. రాష్ట్రంలోని నేరెళ్లలో ఇసుక మాఫీయాను ప్రోత్సహిస్తూ అడ్డుపడ్డ దళితులు, బీసీలను పోలీసులతో కొట్టించి విద్యుత్ షాక్ పెట్టి చిత్రహింసలకు గురిచేశారన్నారు. అయితే విషయం తెలుసుకున్న లోక్ సభ మాజీ స్పీకర్ మీరాకుమార్ నేరెళ్లకు చేరుకుని అక్కడ బాధితులను పరామర్శించి వారి బాధలు చూసి కన్నీరు పెట్టిందన్నారు. అయితే మీరాకుమార్ కన్నీరు పెట్టడానికూడా ముఖ్యమంత్రి కేసీఆర్ అవహేళన చేస్తూ మాట్లాడాడని రాష్ట్రంలోని దళితులు ఏనాటికీ ఈ విషయాన్ని మరువకూడదన్నారు. ప్రతిరోజు రాష్ట్రంలో ఏదో ఒక చోట ఎస్సీ, ఎస్టీ, బీసీలను పాలక ప్రభుత్వం అవమానిస్తుందన్నారు. రానున్న సాధారణ ఎన్నికల్లో టీఆర్‌ఎస్ పార్టీకి తగిన బుద్ధి చెప్పేందుకు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. హుజూర్‌నగర్, కోదాడ నియోజకవర్గాల్లో తాము చేసిన అభివృద్ధితో రాష్ట్రంలోనే ఆదర్శ నియోజకవర్గాలుగా నిలిచాయన్నారు. నాడు దేశ సరిహద్దులో పోరాడిన తాను ప్రజాసేవకే రాజకీయాలలోకి వచ్చి పాలక ప్రభుత్వ అప్రజాస్వామిక విధానాలపై పోరాటం సాగిస్తున్నట్లు తెలిపారు. ముందుగా కాంగ్రెస్‌పార్టీ సాంస్కృతిక సమాఖ్య ఏపూరి సోమన్న బృందం ప్రదర్శించిన ధూం.. ధాం.. అలరించింది. ఉత్తమ్ దంపతులను రెండు నియోజకవర్గాలకు చెందిన నాయకులు శాలువా, పూలమాలలతో సన్మానించగా నూతన సంవత్సర కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. నాయకులు, కార్యకర్తలకు విందు భోజనం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో కోదాడ ఎంఎల్ఏ పద్మావతి, టీపీసీసీ అధికార ప్రతినిధి పున్న కైలాస్, ఐఎన్‌టీయుసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యరగాని నాగన్నగౌడ్, ఎన్‌ఎస్‌పీ ఎడమ కాలువ చైర్మన్ సిహెచ్.లక్ష్మీనారాయణరెడ్డి, జిల్లా కాంగ్రెస్ మైనార్టీ సెల్ చైర్మన్ నిజాముద్దీన్, పట్టణకాంగ్రెస్ అధ్యక్షుడు తన్నీరు మల్లికార్జున్ రావు, అరుణ్‌కుమార్‌దేశ్‌ముఖ్, ఈడ్పుగంటి సుబ్బారావు, భూక్యా మంజీనాయక్, కొణతం వెంకటరెడ్డి, భాస్కర్‌రెడ్డి, మతీన్,చక్కెర వీరారెడ్డి, గుండు రామాంజీగౌడ్, శ్రీనివాస్‌గౌడ్, బచ్చలకూరి ఆశీర్వాదం, అమర్‌నాథరెడ్డి, గంగసాని యల్లారెడ్డి పాల్గొన్నారు.



సీసీఎంబీ ఏమైంది?

రూ.1200కోట్ల ప్రాజెక్టు.. 180 ఎకరాల స్థలం.. తెలంగాణకు ప్రతిష్టాత్మకమైన ప్రాజెక్టు.

కొలిక్కిరాని స్థల వివాదం.. ఏళ్లుగా సాగుతున్న వ్యవహారం

మానవ మూలకణాలతోపాటు పలు అంశాలపై నిరంతర పరిశోధనలు చేసే అవకాశం.. వందలాది మందికి ఉపాధి కల్పన. 11వ పంచవర్ష ప్రణాళిక కాలంలో మంజూరైనా సీసీఎంబీ ఈ రోజు వరకు ముందుకు సాగడం లేదు. భూమి కేటాయింపు వివాదం కోర్టులో కొనసాగుతున్నా.. దాన్ని పట్టించుకుని పరిష్కరించడంలో అధికారులకు తీరిక లేకుండాపోయింది. చివరకు అందులో భాగమైన రూ.300 కోట్ల ప్రాజెక్టు మన రాష్ట్రం నుంచి బెంగాల్‌కు తరలిపోయింది. ప్రస్తుతం మిగిలిఉన్న ప్రాజెక్టును ప్రారంభించడానికి తెలంగాణ ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.



యాదాద్రి నుంచి యంబ నర్సింహులు:

సీసీఎంబీ (సెంటర్ ఫర్ సెల్యూలర్ అండ్ మాలిక్యులార్ బయోలజీ) పరిశోధన కేంద్రం ఏర్పాటులో తీవ్ర జాప్యం జరుగుతోంది. తెలంగాణకు అత్యంత ప్రతిష్టాత్మకమైన ప్రాజెక్టుగా భావిస్తున్న సీసీఎంబీ ఏర్పాటుపై ఆరు నెలల క్రితం మరోమారు చర్చ ప్రారంభమైనా పనులు మాత్రం ముందుకు సాగడం లేదు. భువనగిరి ఎంపీ బూర నర్సయ్యగౌడ్ సంబంధిత కేంద్ర మంత్రి హర్షవర్ధన్‌కు సీసీఎంబీ ప్రారంభించాలని విజ్ఞప్తి చేయడంతో ఈ ప్రక్రియలో కాస్త కదలిక వచ్చింది.



సీసీఎంబీకి కేటాయించిన స్థలం

సీసీఎంబీలో ఏం చేస్తారంటే..



ప్రధానంగా మానవుల మూల కణాలపై పరిశోధనలు చేస్తారు. వివిధ రుగ్మతల గురించే కాకుండా క్యాన్సర్ వచ్చే అవకాశాలను ముందుగానే గమనించి జాగ్రత్తలు తీసుకునే అవకాశం ఇక్కడ జరిగే రీసెర్చ్‌ద్వారా ఉంటుంది.

ఇవీ ప్రధాన అడ్డంకులు..

సీసీఎంబీ కోసం 2008లో కేటాయించిన భూమిలో 35 ఎకరాల ప్రభుత్వ భూమి 115 ఎకరాల భూదాన్ భూమి ఉందనేది వివాదం. ఈ స్థలాన్ని 26 ఏళ్ల కిందటే ఒకరు కబ్జా చేసి ప్లాట్లు విక్రయించారని రెవెన్యూ సర్వేలో వెల్లడైంది. ఆ రియల్టర్ హైకోర్టులో కేసు వేయించి స్టే తీసుకురావడంతో ఈ ప్రాజెక్టు ఆగిపోయింది. దీంతో జిల్లా రెవెన్యూ శాఖ తిరిగి హైకోర్టులో పిటిషన్ వేసింది. సీసీఎంబీ కోసం 35 ఎకరాల ప్రభుత్వ స్థలంపోను మిగతా భూమిని కొనుగోలు చేయడానికి సీసీఎంబీ సుమారు రూ.10 కోట్లు ప్రభుత్వానికి చెల్లించింది.

అత్యంత ప్రతిష్టాత్మకం.. అయినా జాప్యం

- నల్లగొండ జిల్లాలోని బీబీనగర్ వద్ద ఈప్రాజెక్టు నిర్మాణం కోసం కేటాయించిన స్థలం స్వాధీనం వ్యవహారం కొలిక్కి రావడం లేదు. దీంతో భువనగిరి మండలం పగిడిపల్లి వద్ద మరో స్థలాన్ని సీసీఎంబీ కోసం పరిశీలించారు.
- 11వ పంచవర్ష ప్రణాళికలో చేపట్టిన ఈ ప్రాజెక్టు మరో ప్రణాళిక వరకైనా ప్రారంభమయ్యే పరిస్థితి కన్పించడం లేదు. బీబీనగర్ పక్కనే రంగాపురంలో 180 ఎకరాల్లో సీసీఎంబీని ఏర్పాటు చేయడానికి కేంద్రం అనుమతినిచ్చింది.
- 2005–09 ప్రణాళికలో ఈ మంజూరు జరిగింది. రంగాపురం వద్ద భూములపై ఆశలు పెట్టుకున్న సీసీఎంబీకి ఏళ్లుగా అవాంతరాలు ఎదురవుతూనే ఉన్నాయి.
- ప్రభుత్వం అంగీకరించడంతో రూ.1200కోట్లుతో దీన్ని నిర్మించాలనుకున్నారు. ఈ నిధులకు ప్రణాళిక సంఘం, ఆర్థిక సంఘం ఆమోదమూ లభించింది.
- 2008లో స్థలం కూడా ఎంపిక చేశారు. కానీ స్థలం విషయంలో తలెత్తిన ఇబ్బందులతో కథ మొదటికొచ్చింది. స్థలం విషయంలో ఏర్పడుతున్న అడ్డంకిని అధిగమించేందుకు భువనగిరి మండలం పగిడిపల్లి వద్ద మరో స్థలాన్ని భువనగిరి ఎంపీ బూర నర్సయ్యగౌడ్, సీసీఎంబీ డైరెక్టర్ రాకేశ్‌మిశ్రా, కలెక్టర్ అనితా రామచంద్రన్, ఆర్డీఓ ఎంవీ భూపాల్‌రెడ్డి తదితరులు పరిశీలించారు.



నిర్మల్‌లో ‘తేనెశుద్ధి’

గిరిజనులకు మెరుగైన మార్కెటింగ్ సౌకర్యం

నిర్మల్ నుంచి వారల్ పవన్‌కుమార్ :

మార్కెట్‌లో ఏ వస్తువునైనా కల్తీ చేసేస్తున్నారు.. ఇక తేనె విషయంలో ప్రత్యేకంగా చెప్పక్కర్లేదు. ఈ రోజుల్లో నాణ్యమైన తేనె పొందాలంటే చాలా కష్టం. ఈ క్రమంలో నాణ్యమైన తేనెకు మంచి మార్కెట్ కల్పిస్తోంది జీసీసీ (గిరిజన సహకార సంస్థ). ఈ సంస్థ ఆధ్వర్యంలో నిర్మల్‌లోని సోఫినగర్‌లో తేనెశుద్ధి కర్మాగారం ఏర్పాటు చేశారు. దాదాపు రూ.రెండు కోట్లతో గతేడాది అక్టోబర్‌లో తేనెశుద్ధి కర్మాగారాన్ని ప్రారంభించారు. రోజుకు 750 కిలోల తేనెను శుద్ధిచేసే సామర్థ్యంతో ఈ కర్మాగారం ఏర్పడింది. నిర్మల్ చుట్టుపక్కల అడవుల నుంచి తేనెను సేకరిస్తున్న గిరిజనులకు ఇక్కడ దాన్ని సులువుగా విక్రయించుకునే వెసులుబాటు కలిగింది. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో అటవీ ప్రాంతం అధికంగా ఉండడంతో నిర్మల్‌లో తేనెశుద్ధి కర్మాగారాన్ని ఏర్పాటు చేశారు.



శుద్ధి చేసిన తేనె కేజీ బాటిల్ ధర రూ.330, అరకేజీ రూ.175, పావుకేజీ రూ.100గా ధరలను నిర్ణయించారు. తేనెను విక్రయించేందుకు డిస్ట్రిబ్యూటర్లను ఏర్పాటు చేస్తున్నారు. వీటితోపాటు సొసైటీల ద్వారా విక్రయిస్తున్నారు. హైదరాబాద్‌లో దామోదరం సంజీవయ్య భవన్‌లో అందుబాటులో ఉంది. ఆసిఫాబాద్, కాగజ్‌నగర్, ఉట్నూర్, ఇచ్చోడ, జన్నారంలలో కౌంటర్లు ఉన్నాయి.



తెలంగాణలోనే తొలి కర్మాగారం..

ఉమ్మడి రాష్ట్రంలో చిత్తూరు, రాజమండ్రిలో తేనెశుద్ధి కర్మాగారాలు ఉండగా, తెలంగాణ ఏర్పాటు తర్వాత నిర్మల్‌లో తొలి కర్మాగారాన్ని ఏర్పాటు చేశారు. అడవుల ఖిల్లాగా ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా పేరొందడంతో పాటు నిర్మల్‌లోనూ అడవుల విస్తీర్ణం ఎక్కువగా ఉండడంతో కర్మాగారాన్ని ఇక్కడ ఏర్పాటు చేశారు. దీంతో గిరిజనులకు ఉపాధి లభించడంతోపాటు, వినియోగదారులకు నాణ్యమైన తేనె లభిస్తోంది. బహిరంగ మార్కెట్‌లో దొరికే తేనె కంటే తక్కువ ధరకే విక్రయిస్తున్నారు. దాదాపు రూ.2 కోట్లతో ఈ కర్మాగారాన్ని నిర్మించారు. ప్రస్తుతం ఇది తాత్కాలిక భవనంలో నడుస్తోంది.

గిరిజనుల నుంచి కేజీ రూ. 140 చొప్పున ముడితేనెను జీసీసీ సేకరిస్తుంది. ఇలా సేకరించిన తేనెను వివిధ దశల్లో శుద్ధి చేసి వాటిని బాటిళ్లలో నింపి విక్రయిస్తారు. బాటిళ్లలో నింపి విక్రయించేందుకు ఇప్పటికే 600 క్వింటాళ్ల తేనె సిద్ధంగా ఉందని అధికారులు చెబుతున్నారు. పూర్తిసామర్థ్యం మేరకు తేనెశుద్ధి కర్మాగారం పనిచేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు వారు పేర్కొంటున్నారు. ప్రభుత్వ కార్యాలయాల్లో స్టాళ్లను ఏర్పాటుచేసే అవకాశాన్ని పరిశీలిస్తున్నామని యూనిట్ మేనేజర్ సదానంద్ వెల్లడించారు.

గిరిజనులకు కిలోకు రూ.140

వెండితెర



హలో : నవ్య
ఎంసీఏ : కిశోర్
ఒక్కక్షణం : తేజా మూవీమ్యాక్స్
టెన్ : అలంకార్
ప్రాజెక్టు–2 : తిరుమల(వీఆర్డీఆర్)
షో వేళలు : ఉ–11.30, మ–2.30, సా–6.30, రా–9.30గంటలకు.

యూటీఎఫ్ క్యాలెండర్ ఆవిష్కరణ

సూర్యాపేటటౌన్ : టీఎస్ యూటీఎఫ్ 2018 క్యాలెండర్‌ను సోమవారం స్థానిక సంఘం కార్యాలయం ఎదుట ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు సీహెచ్.రాములు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఆర్.ధనమూర్తి, ఎన్.సోమయ్య, జి.నాగమణి, ఎస్కే.సయ్యద్, సీహెచ్.వీరారెడ్డి, ఎన్వీ సత్యనారాయణ, జి.వెంకటయ్య, యాదగిరి, రమణారావు, తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలకు వస్తు సామగ్రి అందజేత

ఆత్మకూర్(ఎస్) : మండలంలోని ఏపూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు వాసవీ క్లబ్ ఆధ్వర్యంలో రూ.25వేల విలువ గల వస్తుసామగ్రిని సోమవారం పాఠశాల ప్రధానోపాధ్యాయుడు పుప్పాల మల్లయ్యకు అందించారు. ఈ సందర్భంగా వాసవీ క్లబ్ డిస్ట్రిక్ గవర్నర్ తోట శ్యాంప్రసాద్ మాట్లాడుతూ పేద విద్యార్థులకు చేయూతనిస్తున్నామన్నారు. 121 మంది విద్యార్థులకు టై, బెల్టులు, మధ్యాహ్న భోజనం ప్లేట్లు, గ్లాజులు, నోటు పుస్తకాలు, కంపాక్సుబాక్స్‌లతో పాటు 4 ప్యాన్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు అశోక్, గుండా ఉపేందర్, సుధామాధురి, దేవరశెట్టి సత్యనారాయణ, ప్రతాప్‌కుమార్ పాల్గొన్నారు.

ఆర్థికసాయం అభినందనీయం

పెన్‌పహాడ్ : మండలంలోని సింగారెడ్డిపాలెం గ్రామంలో డబ్ల్యూఎంఈ సియోను ప్రార్థన మందిరం అభివృద్ధికి స్థానిక ప్రజాప్రతినిధులు ఆర్థిక సహకారం అందించడం అభినందనీయమని చర్చి పాస్టర్ జాన్‌మార్క్ అన్నారు. సోమవారం గ్రామ సర్పంచ్ ఖమ్మంపాటి నాగరాజు రూ.10వేలు, ఎంపీటీసీ తూముల సురేష్‌రావు రూ.30వేలు చర్చి అభివృద్ధి కోసం అందజేశారన్నారు. ఈ సొమ్ముతో భక్తులకు సౌకర్యాలు కల్పించనున్నట్లు ఆయన తెలిపారు. సహకారం అందించిన సర్పంచ్, ఎంపీటీసీలను ఈసందర్భంగా ఘనంగా సత్కరించారు. అనంతరం 150మందికి చీరెలు పంపిణీ చేశారు.

ఘనంగా కొత్త సంవత్సర వేడుకలు

- కేక్‌లు కట్ చేసిన నాయకులు
- శుభాకాంక్షలు తెలుపుకున్న యువత
- ఆలయాల్లో కొనసాగిన ప్రత్యేక పూజలు

భానుపురి :

నూతన సంవత్సర వేడుకలను ఆదివారం రాత్రి, సోమవారం పట్టణంలో ఘనంగా జరుపుకున్నారు. సందర్భంగా ప్రజలు పెద్ద ఎత్తున కేక్‌లు కట్ చేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుకున్నారు. 2017కు వీడ్కోలు పలుకుతూ 2018కు స్వాగతం పలికారు. మహిళలు అర్ధరాత్రి నుంచి రంగురంగుల ముగ్గులను తమ ఇళ్ల ముందు వేశారు. సోమవారం నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని మహిళలు పెద్ద ఎత్తున ఆలయాలకు వెళ్లి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు పటేల్ రమేష్‌రెడ్డి, బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు సంకినేని వెంకటేశ్వర్‌రావు నివాసాల్లో ఆయా పార్టీల నాయకులు కేక్‌లు కట్ చేసి సంబురాలు జరుపుకున్నారు.

బ్యూటీపార్లర్ల సంఘం ఆధ్వర్యంలో ..

అడిగిన వెంటనే అందరికీ వరాలు ఇచ్చే సీఎం కేసీఆర్ బ్యూటీషన్ల సమస్యలను పరిష్కరించాలని సూర్యాపేట బ్యూటీపార్లర్ల అసోసియేషన్ అధ్యక్షురాలు మన్నెం పద్మావతి అన్నారు. సోమవారం సంఘం కార్యాలయంలో నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని కేక్‌కట్ చేసి మాట్లాడారు. బ్యూటీపార్లర్లకు తగిన ప్రోత్సాహం అందించి ప్రభుత్వం అదుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి ఉమ, కోశాధికారి జి.రాజా, సభ్యులు పుప్పల నాగలక్ష్మి, గుండా రేవతి, నాగవేణి, కల్పన, సుమలత తదితరులు పాల్గొన్నారు.





భానుపురి : ఓ ఇంటి వాకిట్లో వేసిన ముగ్గు, గ్రంథాలయ సంస్థ చైర్మన్ నిమ్మల శ్రీనివాస్‌గౌడ్‌కు శుభాకాంక్షలు చెబుతున్న కౌన్సిలర్లు

పెన్‌పహాడ్ మండలంలో..

పెన్‌పహాడ్ : మండల కేంద్రంతోపాటు అన్ని గ్రామాల్లో నూతన సంవత్సర వేడుకలను ప్రజలు సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్‌లు కట్ చేసి పంచిపెట్టారు. ఒకరికొకరు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. వేకువజామునే మహిళలు ఇంటి ముందు అందమైన ముగ్గులను వివిధ రంగులతో అలంకరించారు. దేవాలయాలను దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.



కేక్ కట్ చేస్తున్న బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు సంకినేని

సూర్యాపేట మండలంలో..



సువెన్ చర్చిలో కేక్ కట్ చేస్తున్న గండూరి ప్రకాశ్



సూర్యాపేటరూరల్ : జనగాం క్రాస్‌రోడ్డులో కేక్ కట్ చేస్తున్న టీఆర్ఎస్ మండల అధ్యక్షుడు నాగిరెడ్డి

సూర్యాపేటరూరల్ : నూతన సంవత్సర వేడుకలను మండలంలోని అన్ని గ్రామాల్లోనూ సోమవారం ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. యువత కేక్‌లు కట్ చేసి స్వీట్లు పంచారు. పిల్లలమర్రి శివాలయంలో భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. సువెన్ కంపెనీ పక్కన గల చర్చిలో ప్రార్థనలు చేశారు. ముఖ్య అతిథులుగా టీఆర్ఎస్ నాయకులు గండూరి ప్రకాస్ హాజరై కేక్ కట్ చేసి అందరికి పంచారు. ఈ కార్యక్రమంలో పాస్టర్ మామిడి శ్యాంసన్, నాయకులు తండు శ్రీనువాస్, బైరు దుర్గయ్యగౌడ్, జ్యోతి కర్ణాకర్, గండూరి కృపాకర్, బూర బాల సైదులుగౌడ్ తదితరులు పాల్గొన్నారు. అలాగే జనగాం క్రాస్ రోడ్డులో టీఆర్ఎస్ జిల్లా నాయకుడు కక్కిరేణి నాగయ్యగౌడ్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన భారీ కేక్‌ను ఆ పార్టీ మండల అధ్యక్షుడు మోదుగు నాగిరెడ్డి కట్ చేశారు. కార్యక్రమంలో బుడిగె నవీన్‌గౌడ్, మాద లక్ష్మయ్య, పల్స జనార్దన్, సురేందర్, సైదులు పాల్గొన్నారు.

చివ్వేంల మండలంలో..



చివ్వేంల మండలం వట్టిఖమ్మంపహాడ్‌లో..

చివ్వేంల : మండల కేంద్రంతో పాటు వివిధ గ్రామాల్లో సోమవారం నూతన సంవత్సర వేడుకలను ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో ఉదయాన్నే ఆలయాలకు వెళ్లి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మహిళలు, యువతులు, విద్యార్థినులు రంగురంగులతో ముగ్గులు వేసి నూతన సంవత్సరానికి స్వాగతం పలికారు. ఖాసీంపేట గ్రామంలోని బెతస్థ ప్రార్థన మందిరంలో పాస్టర్స్ ఫోరం జిల్లా అధ్యక్షుడు దుర్గం ప్రభాకర్ కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమలో మాజీ ఎంపీపీ రౌతు నర్సింహారావు. ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షుడు పబ్బుసైదులు గౌడ్, రావిచెట్టు సత్యం, గోగుల ఈదయ్య, చీమ కృష్ణ, గోగుల సురేష్, చెరుకుపల్లి కిరణ్‌కుమార్, కలకొండ గణేష్, గోగుల భిక్షం, గుగులోతు నాగునాయక్, గుగులోతు విజయ్, పరశురాం, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

దండుమైసమ్మ సన్నిధిలో పోటెత్తిన భక్తులు

ఆత్మకూర్(ఎస్) : నూతన సంవత్సరం సందర్భంగా సోమవారం మండల పరిధిలోని నెమ్మికల్లు గ్రామంలో గల దండుమైసమ్మ ఆలయ సన్నిధిలో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులు భారీగా తరలిరావడంతో రద్దీ పెరిగింది. తెల్లవారుజాము నుంచి వివిధ మండలాలకు చెందిన గ్రామాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో వచ్చి అమ్మవారికి యాటను బలిచ్చి మొక్కులు తీర్చుకున్నారు. వాహనపూజలు చేయించుకున్నారు. దీంతో ఆలయ పరిసరాలు భక్తులతో కిటకిటలాడాయి.



దండుమైసమ్మ ఆలయంలో పూజలు చేస్తున్న భక్తులు

ఎగ్జిబిషన్‌తో చిన్నారులకు ఉల్లాసం

భానుపురి : ఎగ్జిబిషన్ వంటి కార్యక్రమాలు చిన్నారులతోపాటు ఇంటిల్లిపాటికి ఉల్లాసాన్ని కలిగిస్తాయని మున్సిపల్ చైర్‌పర్సన్ గండూరి ప్రవళిక అన్నారు. ఆదివారం రాత్రి జిల్లా కేంద్రంలోని సాయిబాబా దేవాలయం సమీపంలో ఏర్పాటు చేసిన ఎగ్జిబిషన్‌ను ఆమె ప్రారంభించి మాట్లాడారు. ఇలాంటి వాటితో పిల్లలకు విజ్ఞానం పెరగడంతోపాటు బయటి ప్రపంచం గురించి తెలియనుందన్నారు. ఈ సందర్భంగా ఎగ్జిబిషన్‌లో ఏర్పాటు చేసిన వివిధ ప్రదర్శనలను ఆసక్తిగా తిలకించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు ఆకుల లవకుశ, బానాల విజయ్‌కుమార్, పోలెబోయిన రాధిక, నాయకులు గండూరి ప్రకాశ్, బూర బాలసైదులు, జానిబాయి, ఈదుల యాదగిరి, వి.సురేష్, సయ్యద్ రెహమత్, వెంకన్న, బాలు, చంద్ర పాల్గొన్నారు.



ఎగ్జిబిషన్‌ను ప్రారంభిస్తున్న చైర్‌పర్సన్ ప్రవళిక



ప్రదర్శనను తిలకిస్తున్న చైర్‌పర్సన్

Why is the right kidney lower than..



P. Neelakantaiah
School Assistant.



Excretion - The wastage disposing system

Chemical reactions occur in the cells of living organisms all the time to carry out the life process. The sum of these reactions is called 'Metabolism'. Metabolism produces useful products as well as toxic by-products. These toxic substances have to be removed as they are harmful if allowed to accumulate. The removal of metabolic waste products from the body of an organism is known as 'Excretion'.

The major excretion products are CO_2, excess water and Nitrogen compounds like ammonia, urea, uric acid etc.

Keywords

Afferent arteriole: After entering the kidney, the renal artery divides and enters into each nephron as afferent arteriole and forms glomerulus.

Anticoagulant: The biochemical substance which prevents blood clotting is called 'anticoagulant'.

Alkaloid: These are nitrogenous by products and poisonous biochemicals stored in different parts of the plants.

Creatinine: This is one of the organic substances present in the urine along with other substances.

Calyces: In the medulla of kidney there are inverted pyramids. The broad end of each pyramid is branched. It appears like sepals of a flower and is called 'calyces'.

Dialyser: The apparatus through which blood is purified undercontrolled conditions. This is used for the patients who suffer from kidney damage.

Efferent arteriole: The arteriole of renal artery which is coming out of glomerulus is called 'efferent arteriole'.

Haemodialysis: The process of purifying the blood of a person with damaged kidneys by a dialysis machine is called 'haemodialysis'.

Micturition: Elimination or excretion of urine from urinary bladder is called 'micturition'. This is due to action of sphincter muscles in the bladder.

Podocyte cells: A single layer of squamous epithelial cells lining the glomerulus in Bowman's capsule.

Urochrome: The coloured pigment which gives amber colour to the urine.

Dializing fluid: The fluid present in the dialyzer apparatus of dialysis process. Nitrogenous wastes are absent in dialyzing fluids. So it can help to remove nitrogenous wastes from the blood easily there by purifying the blood.

Hilus: The concaved structure or a fissure present in the inner side of the kidney is know as Hilus. It is the point for the entry of a renal artery and exit of renal vein and ureter.

Hypertonic urine: The primary urine from which 75% of water content is removed in the PCT is called 'hypertonic urine'. In the presence of vasopressin the reabsorption of water takes place.

Metabolic activities: Anabolic and Catabolic activities are collectively called as metabolic activities.

Malpighian body: It is the main part of nephron. It comprises of Bowman's capsule and Glomerulus.

Primary urine: Filtrate from the glomerulus is called 'primary urine' which is almost equal to blood in chemical composition except the presence of blood cells.

Renal vein: It carries deoxygenated blood.

Tubular reabsorption: The peritubular capillaries around PCT reabsord the useful components of primary urine such as Glucose, Amino acids, Vitamin C, Potassium, Calcium, Sodium chlorides and 75% of water.

Urinary bladder: It is a median, pear shaped and distensible sac present in the pelvic part of the abdomen, It stores 300-800 ml of urine temporarily.

Vasopressin: It is the hormone (hormone secreted by pituitary). It is secreted only when concentrated urine is to be passed out.

Important Questions&Answers

1. Why is the right kidney lower than the left kidney?

A. The right kidney is lower than the left kidney due to the presence of the largest digestive gland liver on the right side.

2. Write the excretory organs for the following animals.
a) Annelida *b) Echinodermata*
c) Protozoa *d) Arthropoda*

A. a) Annelida-Nephridia
b) Echinodermata-Water vascular system.
c) Protozoa-Simple diffusion
d) Arthropoda - Green glands, Malpighian tubules

3. Distinguish between primary and secondary metabolites.

Primary metabolites

i) The bio-chemical substances which are required for normal growth and development are called 'primary metabolites'.
ii) Carbohydrates, fats and proteins are the example of primary metabolites.

Secondary metabolites

i) The biochemical substances which are not required for growth and development are called 'secondary metabolites'.
ii) Alkaloids, tannins, resins, gums, latex etc., are the examples of secondary metabolites.

4. Name different excretory organs in human body and excretory material generated by them.


A. Excretory organs in human body and excretory materials generated by them are:

Excretory organs	Excretory material, generated
Kidneys	Urine
Skin	Sweat
Lungs	CO_2 and water
Liver	Bile pigments (Bilirubin and Biliverdin)
Intestine	Excess salts of calcium, magnesium and iron
Mouth	Small amount of nitrogenous wastes through saliva
Eyes	Small amounts of nitrogenous wastes

5. In winter season excessive repeated urination occurs. Why does it happen?

A. i) In winter season the muscles contract to cope up with cold.
ii) As a result the body produces more that heat to regulated the body temperature.
iii) That means the rate of metabolic activities increases and more urine is produced.
iv) Due to cool atmosphere, the sweat production is also reduced.
v) Therefore as it is the only way to excrete excess water salt in winter season excessive repeated urination occurs.

6. Observe the diagram and describe the process of dialysis.



A. i) Dialysis machine is used to filter the blood of a person when both kidneys are damaged. The process is called 'haemodialysis'.
ii) In this process blood is taken out from the main artery, mixed with an anticoagulant, such as heparin, and then pumped into the apparatus called dialyzer.
iii) In this apparatus blood flows through channels or tubes.
iv) These tubes are embedded in the dialyzing fluid.
v) The membrane separates the blood flowing inside the tube and dialyzing, which has the same composition as that of plasma, except the nitrogenous wastes.
vi) As nitrogenous wastes are absent in dialyzing fluids, these substances from the blood move out freely, there by cleaning the blood of its wastes.
vii) This process is called 'dialysis'.

7. Analyse the following information and answer the questions.

Alkaloids	Part of plant	Uses
Quinine	Bark	Anti malarial drug
Nicotine	Leaves	Insecticide
Morphine	Fruits	Pain killer, sedative
Caffeine	Seeds	Central Nervous System stimulant
Pyrethroids	Flowers	Insecticides
Scopolamine	Fruits, flowers	Sedative

i) Which parts of the plants are used as alkaloids?
A. Bark, leaves, flowers, seeds, stem etc.
ii) What are the alkaloids which are used to control the diseases that occur in plants?
A. Nicotine and Pyrethroids.
iii) Name the parts of the plant from which we get alkaloids used as sedative
A. Fruits and flowers
iv) Name the alkaloid which is used to prevent malaria.
A. Quinine

How is the girl related to the boy?

BLOOD RELATIONS

In this chapter a relationship between two persons is to be established based on a single statement or relationship within the whole family based on a group of statements.


First let us look at the relations:

» Father's or mother's son: Brother
» Father's or mother's daughter: Sister
» Father's or mother's father: Grandfather
» Father's or mother's mother: Grandmother
» Father's or mother's brother: Uncle
» Father's or mother's sister: Aunt
» Uncle's or aunt's son or daughter: Cousin
» Brother's or sister's son: Nephew
» Brother's or sister's daughter: Niece
» Brother's wife: Sister-in-law
» Sister's husband: Brother-in-law
» Son's or daughter's son: Grandson
» Son's or daughter's daughter: Granddaughter
» Son's wife: Daughter-in-law
» Daughter's husband: Son-in-law

Family Tree:

The relations among the members of a family can be represented in a family tree. The following method is used to represent the relations.

1) A male member is represented by a (+) sign and a female is represented by a (–) sign.
2) A parent-child relationship is denoted by a vertical or diagonal line where parent is at the top and child is at the bottom.



3) A wife and husband relation is denoted by a double arrow between them. (husband ⇔ wife)
4) A sibling relation (brother - brother / brother - sister / sister - sister) relation is represented by a horizontal line between them. (brother —— sister)
5) If data is insufficient to draw a conclusion, then it is denoted by a question mark (?).

MODEL PROBLEMS

1. Introducing a girl, a boy says, "She is the daughter of my father's only brother-in-law". How is the girl related to the boy?
1) Sister-in-law
2) Granddaughter
3) Cousin 4) Daughter
5) None of these

2. Pointing to Sam in a photograph Samridhi said, "His brother's father is the only son of my grandfather." How is Samridhi related to the Sam in the photograph?
A) Mother B) Aunt
C) Sister D) Daughter
1) D 2) B 3) A
4) C 5) None of these



BANK
POs, Clerks
Special
Reasoning

3. Rahul said, "The boy in that picture is the brother of the daughter of my paternal grand- father's only son". How is the boy in the picture related to Rahul?
1) Cousin 2) Father
3) Nephew 4) Brother
5) None of these

4. Pointing to the photograph of a woman, Rohit said, "The woman in the photograph is the mother of the only daughter-in-law of my mother." How is the woman related to Rohit?
1) Aunt 2) Wife
3) Daughter 4) Mother-in-law
5) Daughter-in-law

Directions (5-6): Study the following information carefully and answer the questions given below:

U is the sister of S. S is the son of Y. Y is the only child of D. D is married to X. D is the sister of P.

5. If T is the daughter-in-law of X, how T is related to S?
1) Father 2) Sister
3) Mother 4) Cousin
5) Cannot be determined

6. How is D related to U?
1) Cannot be determined
2) Grandfather 3) Uncle
4) Grandmother 5) Aunt

Directions (7-11): Study the following information carefully and answer the questions given below:

Seven people - P, Q, R, S, T, U and V - are related to each other in some or the other way. Each person is different age, but not necessarily in the same order.

(Note : It is assumed that the husband is older than the wife.)

T is older than V but younger than U. P is the mother of Q. R is the sister-in-law of P. R is unmarried. T is the daughter-in-law of S. S is the eldest member of the family. U is the father of only R and V. U does not have any sibling. V does not have any son. R is older than V. The third eldest member of the family is 54 years old. The youngest member of the family is 4 years old.

7. If in the given arrangement, Q + V = 31, then what is the possible age of R?
1) 27 2) 56 3) 23
4) 59 5) 30

8. If P is 24 years old, what will be the sum of ages of P and T?
1) 28 2) 78 3) 64
4) 49 5) 75

9. How is T related to Q?
1) Grandmother 2) Granddaughter
3) Aunt 4) Mother-in-law
5) Mother

10. If M is married to S, then how is S related to R?
1) Grandmother 2) Granddaughter
3) Grandfather 4) Uncle
5) Cannot be determined

11. Who amongst the following is/are younger than V?
1) Both P and U
2) Only Q 3) Only P
4) Both P and Q 5) No one

Prepared By:
N. Nagireddy, ***Subject Expert***

Key & Explanation


1) My father's only brother-in-law ⇒ My only uncle
∴ Daughter of ***my father's only brother-in-law*** ⇒ daughter of ***my only uncle***
Daughter of my only uncle ⇒ My cousin
Therefore the boy says the girl is his cousin. ***Ans:*** 3

2) His brother's father ⇒ his father
Only son of my grandfather ⇒ my father
∴ "His brother's father is the ***only son of my grandfather***" ⇒ "His father is ***my father***"
⇒ Both Sam and Samridhi have same father.
∴ Sam and Samridhi are siblings in which Sam is male and Samridhi is female.
⇒ Samridhi is Sam's sister.
Ans: 4


3) My paternal grandfather's only son ⇒ my father
Daughter of ***my paternal grandfather's only son*** ⇒ daughter of ***my father***
∴ Daughter of my father ⇒ My sister
Brother of my sister ⇒ My brother ***Ans:*** 4

4) Only daughter-in-law of my mother ⇒ My wife (∵ statement is given by a male)
∴ Mother of **only daughter-in-law of my mother** ⇒ Mother of **my wife**
Mother of my wife ⇒ My mother-in-law
∴ The woman in photograph is Rohit's mother-in-law.
Ans: 4


(5-6):
U is the sister of S ⇒ U —— S
S is the son of Y ⇒



∴ U is the daughter of Y ⇒




Y is the only child of D and D is married to X ⇒



D is the sister of P ⇒ D —— P

∴ X is a male


Now combining the relations



5) If 'T' is daughter-in-law of X, then 'T' should be the wife of Y and hence the mother of S.
Ans: 3


6) 'D' is the mother of parent of 'U'. Therefore D is the grandmother of U. ***Ans:*** 4

(7-11):
T is older than V but younger than U
⇒ T > V and U > T
∴ U > T > V
P is mother of Q and R is sister-in-law of P.




⇒ P, R > Q


T is the daughter-in-law of S and S is eldest member of family.



U is the father of only R and V. Therefore V got married to P.



U doesn't have any sibling means U should get married to T.



R is older than V

⇒ S > U > T > R > V > P > Q
∴ T = 54 Q = 4

7) If Q + V = 31 ⇒ V = 31 – 4 = 27
S > R > V
⇒ 54 > R > 27
The possible value of 'R' from the options is 30 ***Ans:*** 5

8) T = 54 P = 24
∴ P + T = 78
Ans: 2

9) T is the grandmother of Q.
Ans: 1

10) If M is married to S, S is the husband (As S is eldest in the family) and M is the wife. Hence S is the grandfather of R
Ans: 3

11) Both P and Q are younger than V
Ans: 4

నాన్నా చెప్పవా

తేనెటీగలు ఎంత దూరం ప్రయాణిస్తాయి?



సృష్టిలో....తమకు కావలసిన వాటి కోసం బాగా శ్రమపడే జీవుల్లో తేనెటీగ కూడా ఒకటి. కొన్ని భౌతిక మరియు రసాయనిక చర్యల సాయంతో తేనెగా మారే పూల మకరందం కోసం ఇవి ప్రతిరోజూ అనేక మైళ్ళ దూరం ప్రయాణిస్తాయి.


తేనెటీగల శరీరంలో 'హనీస్టుమక్' అనబడే ఒక ప్రత్యేకమైన ఉదరం ఉంటుంది. తాము సేకరించే మకరం దాన్ని తేనెటీగలు ఈ భాగంలోనే నిల్వ ఉంచుతాయి. అయితే ఇందులో కేవలం 60–70 మిల్లీగ్రాముల మకరందాన్ని మాత్రమే ఇవి ఉంచుకోగల్గుతాయి. ఈ కొద్దిపాటి మకరందం కోసం ఒక తేనెటీగ 1500 నుంచి 2000 దాకా పూలను సందర్శించాల్సి వస్తుంది. మొత్తానికి ఒక చెంచాడు తేనెను ఉత్పత్తి చేయడం కోసం ఒక తేనెటీగ 4000కు పైగా పూల నుంచి మకరందాన్ని సేకరించాలి. అంటే ఒక కిలో తేనెను ఉత్పత్తి చేసేందుకై తేనెటీగలు ఒక లక్షన్నరకు పైగా పూలను సందర్శించాల్సి ఉంటుంది.


పూల నుంచి మకరందాన్ని సేకరించడం కోసం సాధారణ తేనెటీగలు 2 మైళ్ల దాకాపోతే, పెద్ద తేనెటీగలు 3 మైళ్ల దూరం దాకా పోతాయి. తమ నివాస ప్రాంతం నుండి దశల వారీగా ఇంత దూరం దాకా పోవడం ఒక ఎత్తైతే, ఈ పరిధిలో ఒక పువ్వు నుంచి మరో పువ్వుకి పోవడం ఇంకో ఎత్తు.

కూలీ తేనెటీగలు (సంచార రకాలని) పొద్దున్నే తమ గూటిని వదిలిపెట్టి, సూర్యాస్తమయం అయ్యేదాకా మకరం దాన్ని సేకరిస్తూనే ఉంటాయి. ఈ పద్ధతిలో ఒక్కో తేనెటీగ తన జీవితకాలంలో ఒక టేబుల్‌స్పూన్ అంత తేనెను ఉత్పత్తి చేయగల్గుతుంది.


ఒక్కో తేనెపట్టులో 10వేల నుంచి 90 వేల దాకా తేనెటీగలు వుంటాయి. వీటిలో కూలీ తేనెటీగలు ఒక కిలోగ్రాము తేనె ఉత్పత్తి కోసం తమ జీవిత కాలంలో సుమారు 6.66 లక్షల మైళ్ల దూరం ప్రయాణిస్తాయి. అంటే సుమారు 11లక్షల కిలోమీటర్ల దూరమన్న మాట! అంటే ఈ భూగోళాన్ని భూమధ్యరేఖ మీదుగా సుమారు 25 సార్లు చుట్టి వచ్చినంత దూరమన్న మాట!

అన్నట్లు సాధారణంగా తేనెటీగలు గంటకు 11.6 కి.మీ.ల వేగంతో ప్రయాణించగల్గుతాయి. వేగంగా ప్రయాణించగలిగే కీటకాలలో వీటిది 10వ స్థానం.





ఈ రెండు బొమ్మల మధ్య 10 తేడాలు ఉన్నాయి. గుర్తించండి.




చుట్టూ ఉన్న బొమ్మలతో మధ్యలో ఉన్న పజిల్‌ను పూరించండి.

కింద కొన్ని పదాలు ఉన్నాయి. ఈ పజిల్‌లో ఆ పదాలు ఎక్కడ ఉన్నాయో కనిపెట్టండి చూద్దాం!

W	I	H	V	V	A	X	R	N	R	Z	G	O	A	L	S	A	Z	Y	F
G	R	B	K	G	Z	T	Y	Z	I	Z	Z	J	Q	C	O	M	P	X	B
M	D	M	B	T	B	K	T	P	X	N	S	L	T	K	C	X	X	W	T
M	I	Q	C	R	A	E	Y	W	E	N	O	Z	J	K	S	K	R	N	H
L	P	D	M	V	X	P	N	Z	J	L	O	V	Z	V	Y	D	Z	Q	G
G	P	E	X	A	X	K	O	Q	N	C	O	U	N	T	D	O	W	N	I
F	V	Z	N	D	S	S	M	B	P	C	Y	W	V	F	T	W	F	B	N
T	R	S	P	S	P	A	R	K	L	E	R	S	H	Q	T	O	J	A	D
P	J	O	L	B	Y	V	M	S	Y	L	N	N	N	R	C	A	F	L	I
Y	L	P	E	N	S	K	R	O	W	E	R	I	F	Z	N	Y	C	L	M
X	J	K	E	B	D	P	P	G	W	B	K	N	J	U	G	J	W	O	J
W	I	S	C	F	S	F	L	D	B	R	G	P	A	J	E	X	A	O	K
Q	S	C	A	O	W	D	J	R	M	A	W	R	T	J	H	Q	H	N	C
F	R	Q	K	J	N	W	P	A	R	T	Y	P	O	P	P	E	R	S	O
K	E	P	A	U	J	F	G	X	M	I	Z	X	R	T	S	X	K	Q	L
V	E	N	R	I	Y	E	E	B	G	O	Q	Y	I	U	P	H	K	Y	C
Y	H	I	S	I	R	E	O	T	J	N	O	I	T	U	L	O	S	E	R
Q	C	S	H	A	P	P	Y	G	T	B	O	U	V	C	D	L	R	Z	G
R	M	Q	G	Q	X	Y	B	N	O	I	S	E	M	A	K	E	R	G	F
N	A	E	N	K	V	K	T	Y	F	H	R	R	A	Y	R	Y	I	A	V

Countdown	Celebration	New Year	Party Poppers
Confetti	Fireworks	Clock	Noisemaker
Midnight	January	Cheers	Resolution
Balloons	Happy	Goals	Sparklers






న్యూ ఇయర్ హంగామా

సూర్యాపేట : నూతన సంవత్సర వేడుకలు సోమవారం జిల్లా వ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. మహిళలు ఇళ్ల ముందు ముగ్గులతో శుభాకాంక్షలు తెలిపారు. పలు సంఘాల ఆధ్వర్యంలో కేకులు కట్ చేసి, మిఠాయిలు పంపిణీ చేశారు. రాష్ట్ర విద్యుత్, ఎస్సీ అభివృద్ధిశాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి నివాసానికి జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు చేరుకుని శుభాకాంక్షలు తెలిపారు. శుభాకాంక్షలు తెలిపిన వారిలో కలెక్టర్ సురేంద్రమోహన్, ఎస్పీ ప్రకాశ్‌జాదవ్, గ్రంథాలయ చైర్మన్ నిమ్మల శ్రీనివాస్‌గౌడ్, మార్కెట్ చైర్మన్ వైవి, మున్సిపల్ చైర్‌పర్సన్ గండూరి ప్రవళిక, వైస్ చైర్‌పర్సన్ నేరెళ్ల లక్ష్మి, కౌన్సిలర్లు వర్దెల్లి శ్రీహరి, డాక్టర్ పిండి వనజ, షేక్ తాహేర్‌పాషా, పోలెబోయిన రాధిక, గండూరి రమేష్, రామకృష్ణ, గోదల రంగారెడ్డి, నేరెళ్ల మధు, కల్లెపల్లి దశరథ, రాచూరి రమణ తదితరులు ఉన్నారు. మంత్రి జగదీశ్‌రెడ్డి చేతులమీదుగా పబ్లిక్‌క్లబ్ డైరీ, క్యాలండర్, తెలంగాణ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (టీయూటీఎఫ్), తెలంగాణ ప్రొగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్, డైరీలను ఆవిష్కరించారు.


కేక్ కట్ చేస్తున్న రాష్ట్ర విద్యుత్‌శాఖ మంత్రి జగదీశ్‌రెడ్డి


మంత్రికి శుభాకాంక్షలు తెలుపుతున్న కలెక్టర్


ఇంటి ముందు ముగ్గు వేస్తున్న యువతులు


మంత్రికి కేక్ తినిపిస్తున్న కౌన్సిలర్ వర్దెల్లి శ్రీహరి


బ్యూటీషియన్ల సంఘం ఆధ్వర్యంలో కేక్ కట్ చేస్తున్న మహిళలు


జేసీ సంజీవరెడ్డికి కేక్ తినిపిస్తున్న కలెక్టర్ సురేంద్రమోహన్


కేక్ కట్ చేస్తున్న బీజేపీ నేత సంకినేని వెంకటేశ్వర్‌రావు


కేక్ కట్ చేస్తున్న కాంగ్రెస్ నాయకుడు పటేల్ రమేష్‌రెడ్డి

సాగర్ సమాచారం

పూర్తిస్థాయి నీటిమట్టం	:590 అడుగులు
ప్రస్తుత నీటిమట్టం	:541.80అడుగులు
ఇన్‌ఫ్లో	:5,077క్యూసెక్కులు
అవుట్‌ఫ్లో	:27,122క్యూసెక్కులు
ఎడమకాల్వకు	:7,029క్యూసెక్కులు
కుడికాల్వకు	:9,450క్యూసెక్కులు
రివర్స్‌పంపింగ్	:8,178క్యూసెక్కులు
ఏఎమ్మార్పీ కాల్వకు	:2,200క్యూసెక్కులు
జలవిద్యుత్	:89క్యూసెక్కులు
డైవర్శన్‌టన్నెల్	:10క్యూసెక్కులు
నీటి ఆవిరి	:166క్యూసెక్కులు

మూసీ సమాచారం

పూర్తిస్థాయి నీటి మట్టం	: 645 అడగులు
ప్రస్తుత నీటిమట్టం	:642.46 అడుగులు
ఇన్‌ఫ్లో	: నిల్
ఔట్‌ఫ్లో	: నిల్
కుడి ప్రధాన క్వాలకు	: 307 క్యూసెక్‌లు
ఎడమ ప్రధాన కాల్వకు	:330 క్యూసెక్‌లు
పట్టణ ప్రజల తాగునీటి కోసం	:10క్యూసెక్‌లు

అర్హులందరికీ డబుల్ బెడ్‌రూం ఇళ్లు

- కృష్ణసముద్రంలో 60 ఇళ్లకు శంకుస్థాపన
- రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి జగదీశ్‌రెడ్డి

ఆత్మకూర్–ఎస్ (సూర్యాపేట) : అర్హులందరికీ డబుల్ బెడ్‌రూం ఇళ్లు నిర్మించి సకల సౌకర్యాలు కల్పిస్తామని రాష్ట్ర విద్యుత్, ఎస్సీ అభివృద్ధి శాఖమంత్రి జగదీశ్‌రెడ్డి అన్నారు. సోమవారం మండల పరిధిలోని తుమ్మలపెన్‌పహాడ్ ఆవాసం కృష్ణసముద్రం వద్ద డబుల్ బెడ్‌రూం ఇళ్ల నిర్మాణానికి ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం అన్ని వసతులతో కూడిన ఇళ్లను నిర్మించి పేదలకు అందిస్తుందన్నారు. గత ప్రభుత్వాలు ఏళ్ల తరబడి కార్యాలయాల చుట్టూ ప్రదక్షిణలు ఇంటి బిల్లులు ఇవ్వలేదని ఆరోపించారు. తెలంగాణ ప్రభుత్వం ఎలాంటి అక్రమాలు, అవినీతికి తావులేకుండా ఇళ్లు నిర్మించి ఇస్తుందన్నారు. ఈ సందర్భంగా ఆయన కృష్ణసముద్రం కాలనీ ఇళ్లను పరిశీలించారు. ఇళ్లను త్వరగా ఖాళీ చేసి పక్కన నివాసాలు ఏర్పాటు చేసుకుంటే డబుల్ బెడ్‌రూం నిర్మాణాలు చేపడుతామని తెలిపారు. అధికారులు వెంటనే లేఅవుట్ సిద్ధం చేసి ఇవ్వాలన్నారు. దాదాపు 60 మందికి ఇళ్లు నిర్మించి ఇవ్వనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో కలెక్టర్ సురేంద్రమోహన్, సర్పంచ్ బెల్లంకొండ మంగమ్మ, ఎంపీటీసీ మేరెడ్డి అనసూర్య, ఎంపీపీ కసగాని లక్ష్మి, టీఆర్ఎస్ మండల అధ్యక్షుడు కాకి కృపాకర్‌రెడ్డి, మార్కెట్ చైర్మన్ వై.వెంకటేశ్వర్లు, బత్తుల ప్రసాద్, వైస్ ఎంపీపీ వెంకట్‌రెడ్డి, కోఆప్షన్‌మెంబర్ పాషా, బెల్లంకొండ మల్లయ్య, కానుగు శ్రీను, దేవేందర్‌రెడ్డి, పల్లెల రాములు, కొచ్చెర్ల సునీత, ముత్యాలు, ఆర్‌అండ్‌బీ డీఈ మణిపాల్‌రెడ్డి, తహసీల్దార్ వెంకటేశ్వర్లు, ఎంపీడీఓ రమేష్, ఆర్ఐ రామారావు పాల్గొన్నారు.

ధ్యానంతో మానసిక ప్రశాంతత

భానుపురి (సూర్యాపేట) : నిత్యం ధ్యానం చేయడంతో ఒత్తిడిని జయించి మానసిక ప్రశాంతత పొందుతారని రాష్ట్ర విద్యుత్, ఎస్సీ అభివృద్ధి శాఖ మంత్రి జగదీశ్‌రెడ్డి అన్నారు. సోమవారం పట్టణంలోని అరవింద కేంద్రంలో ఏర్పాటు చేసిన సామూహిక ధ్యాన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. పోటీ ప్రపంచంలో ప్రతి ఒక్కరూ ఒత్తిడితో అనారోగ్యానికి గురవుతున్నారని, ధ్యానం మనలో నూతన ఉత్తేజాన్ని నింపుతుందన్నారు. సామూహిక ధ్యాన కార్యక్రమానికి వివిధ పార్టీలకు చెందిన నాయకులు హాజరయ్యారు. అనంతరం నూతన సంవత్సర కేక్ కట్ చేశారు. కార్యక్రమంలో ఎస్పీ ప్రకాష్‌జాదవ్, మున్సిపల్ చైర్‌పర్సన్ గండూరి ప్రవళిక, బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు సంకినేని వెంకటేశ్వర్‌రావు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు పటేల్ రమేష్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే దోసపాటి గోపాల్, టీడీపీ రాష్ట్ర నాయకుడు పెద్దిరెడ్డి రాజా, మాజీ మున్సిపల్ చైర్మన్ మీలా సత్యనారాయణ, గ్రంథాలయ చైర్మన్ శ్రీనివాస్‌గౌడ్, గన్నారెడ్డి, తండు శ్రీనివాస్, లింగయ్య యాదవ్, గండూరి ప్రకాష్ పాల్గొన్నారు.


హాజరైన మంత్రి, వివిధ పార్టీల నాయకులు

లైవ్ సర్టిఫికెట్ అందిస్తేనే

పెన్షన్

- విశ్రాంత ఉద్యోగులు ఫిబ్రవరి నెలాఖరులోగా ట్రెజరీ కార్యాలయంలో అందజేయాలి
- లేకుంటే ఏప్రిల్ నుంచి పెన్షన్ కట్


ఆలేరులోని ఎస్టీఓ కార్యాలయం

ఆలేరు

పెన్షన్ పొందుతున్న విశ్రాంత ఉద్యోగులు జీవించి ఉన్నట్లు వార్షిక ధ్రువీకరణ (లైవ్ సర్టిఫికెట్) పత్రాలు అందజేస్తేనే పెన్షన్ అందనుంది. వచ్చేనెల (ఫిబ్రవరి) 28లోపు ట్రెజరీ కార్యాలయంలో ధ్రువీకరణ పత్రాలు సమర్పించాల్సి ఉంది. లేకుంటే ఏప్రిల్ నుంచి పెన్షన్ నిలిపివేయనున్నారు. అంతేకాదు పెన్షనర్లు తమ బ్యాంకు ఖాతా నంబర్లు, ఆధార్, పాన్ కార్డు, పీపీఓ నంబర్‌తో పాటు ఐడీలను తప్పనిసరిగా జతపర్చాలి. ఉద్యోగి మరణించిన తర్వాత భర్త లేదా భార్య కారుణ్య నియామకం కింద ఉద్యోగం పొందితే ఆ వివరాలను కూడా లైవ్ సర్టిఫికెట్‌లో నమోదు చేయాల్సి ఉంటుంది.

అందించాల్సిన వివరాలు..

- సర్వీస్ పెన్షన్, ఫ్యామిలీ పెన్షన్ పొందుతున్న ప్రతిఒక్కరూ గడువులోగా లైవ్ సర్టిఫికెట్ అందజేయాలి.
- సర్టిఫికెట్‌లో అడిగిన పీపీఓ, ఐడీ, బ్యాంకు ఖాతా, ఆధార్, పాన్‌కార్డు వివరాలు అవసరం మేరకు ఇవ్వాల్సి ఉంటుంది.
- నెలకు రూ.15వేలకు పైగా పెన్షన్ పొందుతున్న వారు తప్పనిసరిగా పాన్ కార్డు వివరాలు ఇవ్వాలి.
- కారుణ్య నియామకం కింద ఉద్యోగం పొందిన వారు ఆ వివరాలు అందజేస్తే పెన్షన్‌లో డీఏ కట్ చేస్తారు. ప్రస్తుతం చేస్తున్న ఉద్యోగంలో దానిని పొందవచ్చు. ఇందుకు సంబంధించిన వివరాలు ఉద్యోగి డ్రాయింగ్ అధికారి ద్వారా ధ్రువీకరించాలి.
- రెండు చోట్లా డీఏ పొందినట్టు నిరుపితమైతే సదరు పెన్షనర్, ఉద్యోగిపై చట్టరీత్యా చర్యలకు ఆస్కారం ఉంది.
- పెన్షనర్లు 10వ పీఆర్సీ ఏరియర్స్‌కు ఆధార్ నంబర్ తప్పనిసరిగా అందజేయాలి.
- వార్షిక ధ్రువీకరణ పత్రాన్ని నేరుగా అందజేయలేని వారు కేంద్ర ప్రభుత్వ జీవన్ ప్రమాణ్ వెబ్ సైట్లో ఆధార్ ఆధారిత బయోమెట్రిక్ పత్రాన్ని నమోదు చేసుకోవచ్చు. దీనిని ట్రెజరీ అధికారులు ఆమోదిస్తారు.
- కుటుంబ పెన్షనర్ 25 ఏళ్లలోపు ఉంటే ఏ విధమైన ఉద్యోగం చేయడం లేదని స్వీయ ధ్రువీకరణ ట్రెజరీ అధికారులకు అందజేయాలి.
- ప్రభుత్వ ఉత్తర్వులు 315 ద్వారా పెన్షన్ పొందుతున్న వికలాంగులు మూడేళ్లలోపు తీసుకున్న వైకల్య ధ్రువీకరణ పత్రం అందజేయాలి.
- పెన్షనర్ రెండో వివాహం చేసుకుంటే ఆ వివరాలు ఏజీ ఆమోదం తర్వాత రికార్డుల్లో నమోదు చేయించుకోవాలి.
- కారుణ్య నియామక ఉద్యోగం చేస్తున్న వారు స్వీయ, డ్రాయింగ్ అధికారి ధ్రువీకరణ పత్రం అందజేయాలి.
- పెన్షన్ పొందుతున్న బ్యాంకులోనూ వార్షిక ధ్రువీకరణ పత్రం ఇవ్వాలి.
- ట్రెజరీలో అందజేసిన పత్రాలకు రశీదు తప్పనిసరిగా పొందాలి.
- పోస్టు ద్వారా పంపినవి, అసంపూర్తిగా నింపినవి అంగీకరించబడవు.
- లైవ్ సర్టిఫికెట్ ఫారాలు కార్యాలయంలో ఉచితంగా ఇస్తారు.
- పెన్షనర్ మృతిచెందితే వెంటనే రాత పూర్వకంగా సమాచారమివ్వాలి. అలా కాకుండా సదరు పెన్షన్ డబ్బులను ఏటీఎం ద్వారా డ్రా చేసుకోవడం చట్టవిరుద్ధం.
- 75 ఏళ్లు దాటిన వారు తమకు రావాల్సిన అదనపు పెన్షన్ పొందేందుకు ఓటర్ ఐడీ, పాన్ కార్డు, డ్రైవింగ్ లైసెన్స్, పాఠశాల నుంచి పొందిన జనన ధ్రువీకరణ పత్రాలు అందజేయాలి.
- పెన్షనర్లు ఐటీ రిటర్న్స్ ఫిబ్రవరి 10లోపు అందజేయాలి.

స్పందించకుంటే ఏప్రిల్ నుంచి పెన్షన్ కట్



లైవ్ ధ్రువీకరణ పత్రాలను ఫిబ్రవరి 28లోపు అందజేయాలి. లేదంటే ఏప్రిల్ 2018 నుంచి పెన్షన్లను నిలిపివేయడం జరుగుతుంది. గడువులోగా పెన్షనర్లు తమ ఖాతా నెంబర్లు, ఆధార్, పాన్‌కార్డు, పీపీఓ నెంబర్‌తో పాటు ఐడీలను తప్పనిసరిగా జమచేయాలి. వివరాలకు స్థానిక ఎస్టీఓ కార్యాలయంలో సంప్రదించాలి.

– లక్ష్మయ్య, ఇన్‌చార్జ్ కోశాధికారి, ఆలేరు

హ్యాపీ న్యూ ఇయర్

నూతన సంవత్సర వేడుకలను ఉమ్మడి జిల్లా ప్రజలు సోమవారం ఉత్సాహంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా యువతీయువకులు కేక్ కట్ చేసి ఒకరికి ఒకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు. మహిళలు ఇంటి ముందు రంగురంగుల ముగ్గులు వేసి కొత్త సంవత్సరానికి స్వాగతం పలికారు. సూర్యాపేట జిల్లా కుడకుడ గ్రామంలో మంత్రి జగదీశ్‌రెడ్డి హాస్టల్ విద్యార్థులతో కలిసి కేక్ కట్ చేసి సంబరాల్లో పాల్గొన్నాడు.


భువనగిరి : చిన్నారుల కేరింత


సూర్యాపేట : కుడకుడలోని ఇంటిగ్రేటెడ్ హాస్టల్‌లో విద్యార్థులతో కలిసి కేక్ కట్ చేస్తున్న మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి


భువనగిరి : రహదారి బంగ్లాలో కేక్ కట్ చేస్తున్న ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలు


నల్లగొండ : కావనెంట్ చర్చిలో ప్రార్థనలు చేస్తున్న క్రైస్తవులు


సూర్యాపేట: ఓ ఇంటి ముందు ముగ్గు వేస్తున్న మహిళలు


వెళ్లొస్తాం.. : ఆప్యాయంగా వీడ్కోలు పలుకుతున్న అమ్మాయిలు




తీపిగుర్తులను కెమెరాలో బంధిస్తూ..

విదేశీయుల సందడి

నూతన సంవత్సర ప్రారంభం సందర్భంగా విదేశీయులు సందడి చేశారు. క్రిస్మస్ వేడుకల్లో పాల్గొనేందుకు చందుపట్ల, వల్లాల, సూర్యాపేట, తిప్పర్తి గ్రామాలకు వచ్చిన అమెరికాకు చెందిన జెస్ బృందం సభ్యులు సోమవారం నల్లగొండలోని మిర్యాలగూ రోడ్డులో ఉన్న కావనెంట్ చర్చి ఆవరణలో మొక్కలు నాటారు. ఇన్ని రోజులు ఇక్కడ గడిపిన ఆనంద క్షణాలు, జ్ఞాపకాలను తిరిగి అమెరికా వెళ్తున్న సందర్భంలో ఇక్కడి వారితో నెమరువేసుకున్నారు.


కావనెంట్ చర్చి ఆవరణలో మొక్క నాటుతున్న విదేశీయులు

యాదాద్రిలో భక్తజన సందోహం

ఆధ్యాత్మికం


ఆలయ పరిసరాల్లో భక్తుల రద్దీ


సత్యనారాయణ స్వామి వ్రతాలు చేస్తున్న భక్తులు

యాదగిరికొండ(ఆలేరు) : యాదాద్రి శ్రీలక్ష్మీనర్సింహస్వామి దేవస్థానం సోమవారం భక్తులతో కిటకిటలాడింది. నూతన ఆంగ్ల సంవత్సరం ప్రారంభం సందర్భంగా భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. దీంతో ఆలయ పరిసరాలు, క్యూలైన్లు భక్తులతో నిండిపోయాయి. సుమారు 45 వేల మంది భక్తుల స్వామివారిని దర్శించుకున్నట్టు దేవస్థానం అధికారులు తెలిపారు. దర్శనానికి సుమారు 5 గంటల సమయం పట్టిందని భక్తులు తెలిపారు. ఒక్కరోజు స్వామివారి ఆదాయం రూ. 33 లక్షలకు పైగా వచ్చిందని అధికారులు తెలిపారు.

చిన్నికృష్ణుడు, కాళీయమర్ధనుడి అలంకారంలో లక్ష్మీనరసింహుడు


శ్రీకృష్ణ అలంకరణలో స్వామి వారి ఊరేగింపు

యాదగిరికొండ(ఆలేరు) : యాదాద్రి శ్రీలక్ష్మీనరసింహస్వామి దేవస్థానంలో జరుగుతున్న అధ్యయనోత్సవాల్లో భాగంగా నాలుగోరోజు సోమవారం స్వామివారు ఉదయం చిన్నికృష్ణుడు, రాత్రి కాళీయమర్ధనుడి అలంకారంలో ఊరేగుతూ భక్తులకు దర్శనమిచ్చాడు. ఈ సందర్భంగా అర్చకులు స్వామి అమ్మవార్లను పంచామృతాలతో అభిషేకించి పట్టు వస్త్రాలతో శోభాయమానంగా అలంకరించి ప్రత్యేక సేవలో అధిష్టింపచేసి బాలాలయంలో ఊరేగించారు. అలాగే ఆలయంలో సుదర్శన హోమం నిర్వహించారు. అదేవిధంగా అధిక సంఖ్యలో భక్తులు సత్యనారాయణ స్వామి వ్రతాలు ఆచరించారు. కార్యక్రమంలో స్థానాచార్యులు రాఘవాచార్యులు, ఈఓ గీతారెడ్డి, ప్రధానార్చకులు నల్లందీగళ్ లక్ష్మీనరసింహాచార్యులు, సురేంద్రాచార్యులు, గట్టు యాదగిరిస్వామి, కాందూరి వెంకటాచార్యులు, ఆలయ అధికారులు దోర్బల భాస్కరశర్మ, సంగ్ర మల్లేష్, రఘు, బాలాజి, సింహాచార్యులు తదితరులు పాల్గొన్నారు.


ఎమ్మెల్సీ రాజగోపాల్‌రెడ్డికి ఆశీర్వచనం చేస్తున్న అర్చకుడు

స్వామి వారిని దర్శించుకున్న ఎమ్మెల్సీలు

శ్రీలక్ష్మీనరసింహస్వామిని సోమవారం ఉదయం ఎమ్మెల్సీలు కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి, ఎలిమినేటి కృష్ణారెడ్డి వేర్వేరుగా స్వామి, అమ్మవార్లను దర్శించుకున్నారు. వీరికి ఆలయ అధికారులు పూలమాలతో స్వాగతం పలికారు. అనంతరం వారికి ఆలయ అర్చకులు వేదమంత్రాలతో ఆశీర్వచనం చేశారు.


అష్టోత్తర పూజలో పాల్గొన్న ఎమ్మెల్సీ కృష్ణారెడ్డి, ఈఓ

చెర్వుగట్టులో ప్రత్యేక పూజలు


పూజలు నిర్వహిస్తున్న భక్తులు

నార్కట్‌పల్లి(నకిరేకల్) : నూతన సంవత్సరం సందర్భంగా నల్లగొండ జిల్లా నార్కట్‌పల్లి మండలంలోని చెర్వుగట్టు శ్రీ పార్వతీ జడల రామలింగేశ్వరస్వామి ఆలయంలో సోమవారం భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. ఈ ఏడాది తమ కోర్కెలు తీరాలని మొక్కులు మొక్కారు. అదే విధంగా గోపలాయపల్లి గ్రామ సమీపంలో గల శ్రీ వారిజాల వేణుగోపాలస్వామి ఆలయంలోనూ భక్తులు పూజలు నిర్వహించారు. పూజా కార్యక్రమాల్లో ఎంపీపీ రేగట్టె మల్లికార్జున్‌రెడ్డి, నార్కట్‌పల్లి సర్పంచ్ పుల్లంల అచ్చాలు, సర్పంచ్ మల్లరమణ బాలకృష్ణ, పాలకవర్గ సభ్యుడు నల్ల వెంకన్న, ఖమ్మంపాటి వెంకన్న, మేకల వెంకట్‌రెడ్డి, బాలం భిక్షం ఉన్నారు.

మత్స్యగిరి ఆలయంలో..


ఆలయ పరిసరాల్లో భక్తుల రద్దీ

వలిగొండ(భువనగిరి): యాదాద్రిభువనగిరి జిల్లా వలిగొండ మండలం వెంకటాపురం పరిధిలో ఉన్న మత్స్యగిరి లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో సోమవారం తెల్లవారుజాము నుంచే భక్తుల రద్దీ నెలకొంది. స్వామివారి దర్శనానికి భక్తులు బారులుదీరారు. సుమారు 15 వేలకుపైగా భక్తులు స్వామి వారిని దర్శించుకున్నట్టు ఈఓ గుత్తా మనోహర్‌రెడ్డి తెలిపారు. కొలనులో స్నానాలు ఆచరించిన భక్తులు అందులోని నీటిని బాటిళ్లలో ఇంటికి తీసుకెళ్లారు. అలాగే ప్రధాన ఆలయంతోపాటు గోదాదేవి ఆలయం, హన్‌మాన్ ఆలయంలో భక్తుల రద్దీ సాగింది. పూజా కార్యక్రమాల్లో ఆలయ చైర్మన్ తుమ్మల వెంకట్‌రెడ్డి, సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు పబ్బు ఉపేందర్, మాజీ మత్స్యగిరి గుట్ట చైర్మన్ సామ రాంరెడ్డి, మార్కెట్ డైరెక్టర్ మామిండ్ల రత్నయ్య, ఎంపీటీసీ కాడిగల్లు సునితపరశురాం, జాగృతి మండల అధ్యక్షుడు బొల్లు కృష్ణ, తదితరులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.



హుజూర్‌నగర్ : పట్టణంలోని లింగ గిరి రోడ్డులో ప్రధాన రహదారి వెంట ఉన్న మురుగు నీటి కాలువ చెత్తా చెదారం పేరుకు పోయి దుర్వాసన వెదజల్లుతుంది.

ఫొటో పంపినవారు: ఎస్‌కె.జానీపాషా, హుజూర్‌నగర్

వాట్సప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్ : 9603158840

భవనం శిథిలం..
సేవలు పతనం

- శిథిలావస్థలో కల్మల్‌చెర్వు పశువైద్యశాల
- విద్యుత్ సౌకర్యం కూడా కరువే..
- వైద్యాధికారి మినహా అన్ని పోస్టులు ఖాళీనే..
- ఇబ్బందులు పడుతున్న పశుపోషకులు



పశువైద్యానికి ప్రభుత్వం ఎంత చేయూతనిస్తోందో కల్మల్‌చెర్వు పశువైద్యశాలను చూస్తే ఇట్టే అవగతం అవుతోంది. ఈ భవనాన్ని రెండు దశాబ్దాల క్రితం నిర్మించారు. ప్రస్తుతం అది పూర్తిగా శిథిలావస్థకు చేరింది. ఇక్కడ పశువైద్యాధికారి మినహా మిగతా సిబ్బంది ఎవరు లేరు. దీంతో మూగజీవాలు రోగాలబారిన పడిన సమయంలో పశుపోషకులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

గరిడేపల్లి :

మండలంలో గరిడేపల్లి, కల్మల్‌చెర్వు, గడ్డిపల్లి, కీతవారిగూడెం, పొనుగోడు గ్రామాల్లో పశువైద్యశాలలున్నాయి. అయితే కల్మల్‌చెర్వు పశువైద్యశాల శిథిలమవుతు పతనావస్థకు చేరుతోంది. ఈ పశువైద్యశాల పరిధిలో కల్మల్‌చెర్వు, శీత్లాతండా, లుంబాతండాడ, సోమ్లాతండా గ్రామాలున్నాయి. దీంతో ఆ గ్రామాల పరిధిలోని మూగజీవాలకు వైద్యం అందని ద్రాక్షగా మారింది. భవనం 20 సంవత్సరాల క్రితం నిర్మించటంతో గోడలకు పగుళ్లు ఏర్పడ్డాయి. స్లాబ్ పెచ్చులూడిపోవటం, పైకప్పు లోపలకు వర్షపునీరు దిగి తేమగా మారుతోంది. పశువైద్యశాలలో తాగునీటి సౌకర్యం, విద్యుత్ సౌకర్యం లేకపోవడం గమనార్హం. విద్యుత్ లేక వ్యాక్సిన్ నిల్వ చేసుకునేందుకు ఇతర ఆస్పత్రులపై ఆధారపడాల్సి వస్తోంది.

పోస్టులన్నీ ఖాళీగానే..

వెటర్నరీ అసిస్టెంట్, అంటెండర్ పోస్టులు సైతం 2 సంవత్సరాలుగా ఖాళీగానే ఉన్నాయి. 10 వేల జనాభా కలిగిన ఈ పశువైద్యశాల పరిధిలో కేవలం డాక్టర్ మాత్రమే సేవలందించాల్సి వస్తుంది. రైతులు పశువులను వైద్యశాలకు తీసుకెళితే సిబ్బంది లేక వైద్య సేవలు అందటం లేదని రైతులు వాపోతున్నారు. ఇప్పటికైనా సంబంధిత ఉన్నతాధికారులు స్పందించి వైద్యశాలలో అన్ని సౌకర్యాలు కల్పించాలని, ఉద్యోగాలు భర్తీ చేయాలని నూతన భవనం నిర్మించేందుకు నిధులు మంజూరి చేయాలని రైతులు కోరుతున్నారు.

సమస్యలు పరిష్కరించాలి



కల్మల్‌చెర్వు పశువైద్యశాల భవనం శిథిలమైంది. కరెంట్ లేదు. అటెండర్, వెటర్నరీ అసిస్టెంట్ పోస్టులు ఖాళీగానే ఉన్నాయి. మా వైద్యశాల పరిధిలో గేదెలు, మేకలు, గొర్రెలు ఎక్కువగా ఉన్నాయి. దీంతో పశువుల రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఉన్నతాధికారులు స్పందించి నూతన భవనానికి నిధులు మంజూరి చేయాలి. సమస్యలు పరిష్కరించాలి.

-అనంతు సత్యనారాయణగౌడ్, గ్రామస్తుడు

న్యూస్ బాక్స్

ప్రజల ఆకాంక్షలను పాలకులు నెరవేర్చాలి

హుజూర్‌నగర్ : తెలంగాణ ప్రజల ఆకాంక్షలను పాలకులు నెరవేర్చాలని మలిదశ తెలంగాణ ఉద్యమ జేఏసీ నియోజకవర్గ కన్వీనర్ వేములూరి రంగాచారి అన్నారు. సోమవారం స్థానిక ఐఎఫ్‌టీయూ కార్యాలయంలో జరిగిన మలిదశ తెలంగాణ ఉద్యమకారుల ఆత్మీయ సమ్మేళనంలో ఆయన పాల్గొని మాట్లాడారు. నిధులు, నీళ్లు, నియామకాల కోసం జరిగిన తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న నాటి ఉద్యమ కారులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. సమావేశంలో మేకల నాగేశ్వరరావు, కెఎల్ఎన్. రావు, దొడ్డా నర్సింహారావు, హనుమంతరావు, కాకి అజయ్, భిక్షం, చందర్ రావు, విజయ్, నాగేశ్వరరావు, రంగయ్య,చంద్రారెడ్డి పాల్గొన్నారు.

పారిశుద్ధ్యాన్ని మెరుగుపరచాలి

నేరేడుచర్ల : పాలకీడు మండలంలోని బొత్తల పాలెంలో పారిశుద్ధ్యాన్ని మెరుగుపరచాలని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకుడు కుందూరు మట్టారెడ్డి సోమవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. గ్రామంలో డ్రెయినేజీల నిర్మాణాన్ని చేపట్టకపోవడంతో మురుగు నీరు రోడ్లపై ప్రవహిస్తూ దుర్వాసన వెదజల్లడంతో పాటు దోమలు, ఈగల బెడద ఎక్కువైందన్నారు. గ్రామ పంచాయతీ పాలక వర్గానికి డ్రెయినేజీలు నిర్మించాలని ఎన్నిమార్లు విన్నవించిన పట్టించుకోవడం లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.



వీధిలో మురుగునీరు

టీఆర్‌ఎస్‌లో పలువురి చేరిక

చింతలపాలెం : మండలంలోని అడ్లూరుకు చెందిన పలువురు సోమవారం టీఆర్ఎస్ నియోజకవర్గ ఇన్‌చార్జి కాసోజు శంకరమ్మ సమక్షంలో టీఆర్ఎస్‌లో చేరారు. ఈసందర్భంగా ఆ పార్టీ జెండాను ఆమె ఆవిష్కరించారు. అనంతరం వారికి పార్టీ కండువాలను కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో ఎంపీపీ ఝూమా, నాయకులు వెంకటాచారి, రామారావు, వీరారెడ్డి, వెంకటేశ్వరరెడ్డి, కార్యకర్తలు పాల్గొన్నారు.



పార్టీ కండువాలు కప్పుతున్న శంకరమ్మ

విద్యుత్ ఉద్యోగుల సంక్షేమానికి పెద్ద పీట

హుజూర్‌నగర్ : రాష్ట్రంలోని విద్యుత్ ఉద్యోగుల సంక్షేమానికి ప్రభుత్వం పెద్ద పీట వేస్తోందని టీఆర్ఎస్‌వీకె డివిజన్ ప్రధాన కార్యదర్శి పోతురాజు రమేష్‌బాబు అన్నారు. సోమవారం పట్టణంలోని విద్యుత్ డివిజన్ కార్యాలయ ప్రాంగణంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. రాష్ట్రం ఏర్పాటు తర్వాత కోతలు లేని విద్యుత్‌ను అందించడంతోపాటు వ్యవసాయానికి 24 గంటల ఉచిత విద్యుత్ అందిస్తున్న ఘనత టీఆర్ఎస్ ప్రభుత్వానికి దక్కిందన్నారు. అదేవిధంగా 2018 జనవరి 1 నుంచి రాష్ట్రంలోని విద్యుత్ ఉద్యోగులందరికీ స్పెషల్ ఇంక్రిమెంట్ ప్రకటించడం పట్ల సీఎం కేసీఆర్, రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి జగదీశ్‌రెడ్డిలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సమావేశంలో ఆ సంఘం డివిజన్ అధ్యక్షుడు వీరేపల్లి మధుసూదన్‌రావు, నాయకులు గుండ్ల సమ్మయ్య, గిరిధర్, దొడ్డారపు జగదీష్‌కుమార్, భూతం వెంకన్న, వీరబాబు, ముత్యాలు, హఫీజ్, మహ్మద్, వీరస్వామి, గోపయ్య తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న రమేష్‌బాబు

నగర పంచాయతీ అభివృద్ధికి చేయూతనందించాలి

హుజూర్‌నగర్ : నగరపంచాయతీ అభివృద్ధికి చేయూతనందించాలని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి జి.జగదీశ్‌రెడ్డిని కోరినట్లు చైర్మన్ దొంతగాని శ్రీనివాస్‌గౌడ్ తెలిపారు. సోమవారం స్థానికంగా ఆయన విలేకరులతో మాట్లాడారు. నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని నగరపంచాయతీ పాలకవర్గ సభ్యులతో కలిసి సూర్యాపేటలో మంత్రిని కలిసి పుష్పగుచ్ఛాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపామన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు జడ శ్రీనివాస్, తేజావత్ రవినాయక్, పిల్లి శ్రీనివాస్, కంకణాల పుల్లయ్య, నాయకులు వల్లపు దాసు కృష్ణ, చింతకాయల రాము తదితరులున్నారు.



మంత్రి జగదీశ్‌రెడ్డికి శుభాకాంక్షలు తెలుపుతున్న శ్రీనివాస్‌గౌడ్

లోకల్ వాయిస్

స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయాలి



గరిడేపల్లి : గరిడేపల్లి మెయిన్‌రోడ్డుపై స్పీడు బ్రేకర్లు లేకపోవటం వల్ల ప్రజలు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. పలుసార్లు ప్రమాదాలు జరుగుతున్నాయి. వాహనాల రద్దీ విఫరీతంగా పెరిగింది. అధికారులు స్పందించి స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయాలి.

-ఉల్లెందుల సాయి, గరిడేపల్లి

ప్రహరీ నిర్మించాలి



గరిడేపల్లి : కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయం పాఠశాలకు ప్రహరీ నిర్మాణం పూర్తి చేయాలి. గతంలో చేపట్టిన దీని నిర్మాణం పిల్లర్ల దశలోనే ఆగిపోయింది. నాలుగేళ్లయినా పనులు మొదలు పెట్టడం లేదు. దీంతో విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు.

-మాదారపు అనిల్, గరిడేపల్లి

మిగతా జోన్ వార్తలు 12వ పేజీలో

వెండితెర



సాయిబాబా : 2 కంట్రీస్
సెల్: 9848698465
శ్రీనివాస : ఎంసీఏ ..
మిడిల్ క్లాస్ అబ్బాయి
సెల్: 08683-241083

ఘనంగా నూతన వేడుకలు



హుజూర్‌నగర్ : కేక్ కట్ చేస్తున్న శ్రీనివాస్‌గౌడ్



నేరేడుచర్లలో నృత్యం చేస్తున్న విద్యార్థులు



చింతలపాలెం చర్చిలో కేక్ కట్ చేస్తున్న ఎంపీపీ

హుజూర్‌నగర్ :

పట్టణ, మండలంలో నూతన సంవత్సర వేడుకలను సోమవారం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆయా వీధుల్లో కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుకున్నారు. పట్టణంలోని గాంధీపార్క్‌సెంటర్‌లో నగరపంచాయతీ చైర్మన్ దొంతగాని శ్రీనివాస్‌గౌడ్ కేక్ కట్ చేశారు. అదేవిధంగా గ్రంథాలయంలో చైర్మన్ కుంట సైదులు, ఆర్‌అండ్‌బీ బంగ్లా వద్ద బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో మండల అధ్యక్షుడు రామరాజు కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు.

రోగులకు పండ్లు, బ్రెడ్ పంపిణీ

పట్టణంలోని కరాటే ఫెడరేషన్‌ఆఫ్ షోటోఖాన్ ఇండియా ఆధ్వర్యంలో స్థానిక ప్రభుత్వ వైద్యశాలలో బ్రెడ్, పండ్లను రింగ్ ఫైట్, రగ్బీ జిల్లా అధ్యక్షులు అల్లం ప్రభాకర్‌రెడ్డి పంపిణీ చేశారు. కార్యక్రమంలో కరాటే మాస్టర్లు ఎన్. రఘురాం, యాదగిరి, వెంకటనారి,పచ్చిపాల ఉపేందర్,దుండిగాల నారాయణ, మున్నా, పుల్లారెడ్డి, కృష్ణబాబు, హనుమంతరావు తదితరులు పాల్గొన్నారు.



గరిడేపల్లి : ముగ్గు వేస్తున్న మహిళ

నేరేడుచర్ల : నేరేడుచర్ల, పాలకీడు మండలాల్లో ప్రజలు నూతన సంవత్సర వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. మహిళలు ఇళ్ల ముందు నూతన సంవత్సరానికి స్వాగతం పలికి రంగురంగుల ముగ్గులను వేశారు. స్థానిక అంజలీ స్కూల్‌లో విద్యార్థులు కేక్‌ను కట్ చేసి నృత్యాలు చేశారు.

గరిడేపల్లి : మండలంలోని గరిడేపల్లి, కీతవారిగూడెం, పొనుగోడు శివాలయం, సాయిబాబా దేవాలయం, రామాలయాలలో భక్తులు పెద్ద ఎత్తున పూజలు నిర్వహించారు. మహిళలు రంగురంగుల రంగవల్లులతో ముగ్గులు వేశారు. యువకులు, చిన్నారులు కేక్‌లు కట్ చేసి వేడుకలు జరుపుకున్నారు.

మేళ్లచెరువు : నూతన సంవత్సర వేడుకలను మండల ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. పిల్లలు, పెద్దలు, యువతీయువకులు, మహిళలు ఒకరినొకరు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ప్రైవేట్ పాఠశాలల్లో విద్యార్థులు కేక్‌కట్ చేశారు. సంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.

చింతలపాలెం : నూతన ఆంగ్ల సంవంత్సర వేడుకలను మండలంలో ఆనందోత్సాహాలతో జరపుకున్నారు. ఈసందర్భంగా పలు ఆలయాలకు, చర్చిలకు వెళ్లి పూజలు, ప్రార్ధనలు చేశారు. చింతలపాలెం చర్చిలో కేక్ కట్ చేసి మిఠాయిలు పంచారు. కార్యక్రమంలో ఎంపీపీ జామా, పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.



నేరేడుచర్ల : ముగ్గులు వేస్తున్న చిన్నారులు



మేళ్లచెరువు : కేక్ కట్ చేస్తున్న చిన్నారులు

పేదలకు దుస్తుల పంపిణీ

మేళ్లచెరువు : మండలకేంద్రంలోని రేవూరు రోడ్డులోని చర్చిలో సోమవారం నూతన సంవత్సర వేడుకలను పురస్కరించుకొని పేదలకు దుస్తులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో చర్చిఫాదర్ జోయల్‌రాజ్ , మహిళలు తదితరులు పాల్గొన్నారు.

జిల్లా అధికారులను కలిసిన టీఎన్‌జీఓ నాయకులు

నేరేడుచర్ల : నూతన సంవత్సరం సందర్భంగా నేరేడుచర్ల యూనిట్ టీఎన్‌జీఓ నాయకులు సోమవారం కలెక్టర్ సురేంద్రమోహన్, జేసీ, సంజీవరెడ్డి, వీఆర్వో యాదిరెడ్డి, ఆర్డీఓ మోహన్ రావులను సూర్యాపేటలో కలిసి పుష్పగుచ్ఛాలు అందించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా నేరేడుచర్ల యూనిట్ టీఎన్‌జీఓ అధ్యక్షుడు ఎన్.రాంరెడ్డి మాట్లాడుతూ టీఎన్‌జీఓ సంఘం తరుపున మండల అభివృద్ధికి కృషి చేస్తూ ప్రజా సమస్యలను పరిష్కరించాలని ఉన్నతాధికారులు కోరినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో టీఎన్‌జీఓ జిల్లా అధ్యక్షుడు జానిమియా, శంకర్ గౌడ్, సైదులు, తదితరులు పాల్గొన్నారు.

10 గంటలే విద్యుత్ సరఫరా చేయాలి

నేరేడుచర్ల : వ్యవసాయారంగానికి 10 గంటల విద్యుత్ సరఫరా మాత్రమే చేయాలని సీపీఐ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కొప్పుజు సూర్యానారాయణ అన్నారు. సోమవారం ఆయన పాలకీడు మండల రైతు సంఘం నూతన కమిటీ సమావేశంలో ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. 24 గంటల విద్యుత్ సరఫరా వల్ల భూగర్భజలాలు పడిపోయే ప్రమాదం ఉన్నందున తాగునీటికి ఇబ్బందులు పడాల్సి వస్తుందన్నారు. ఈ సమావేశంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు డి. ధనుంజయ నాయుడు, మండల కార్యదర్శి ముళ్ల జానయ్య, అమరారపు సైదులు, ఆనందం, నాగయ్య, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

టీఎస్ యూటీఎఫ్ క్యాలెండర్ ఆవిష్కరణ



క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న నాయకులు

హుజూర్‌నగర్ : పట్టణంలోని టీఎస్ యూటీఎఫ్ ప్రాంతీయ కార్యాలయంలో సోమవారం ఆ సంఘం నూతన సంవత్సర డైరీ, క్యాలెండర్‌ను సంఘం నాయకులు ఆవిష్కరించారు. ఈసందర్భంగా జిల్లా కార్యదర్శి చెన్నాసైదులు మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం టీఎస్‌యూటీఎఫ్ నిరంతరం పోరాడుతుందన్నారు. కార్యక్రమంలో హుజూర్‌నగర్, మఠంపల్లి మండల అధ్యక్ష, కార్యదర్శులు బి.భాస్కర్‌రెడ్డి, గోవిందు శ్రీను, ఎం.చంద్రశేఖర్, ఆర్.దామోదర్, నాయకులు బి.శ్రీనివాసరెడ్డి, ఆర్.జగదీష్ శాస్త్రి, లక్ష్మీకాంత్, చిక్కుళ్ల గోవిందు, పురుషోత్తంరావు, జహురేఆలం, రామకృష్ణ, వెంకటరెడ్డి, వీరస్వామి పాల్గొన్నారు.

శివాలయంలో విశిష్ట పూజలు



జడ్జి అజితసింహారావును సన్మానిస్తున్న చైర్మన్

మేళ్లచెరువు : మండలం కేంద్రంలోని శ్రీ ఇష్టకామేశ్వరీ సమేత శ్రీ స్వయంభు శంభులింగేశ్వరస్వామి దేవాలయంలో సోమవారం విశిష్ట పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మిర్యాలగూడెం 8వ అడిషనల్ సెషన్స్ జడ్జి అజితసింహారావు కుటుంభ సమేతంగా పూజలు నిర్వహించారు. అనంతరం ఆయన్ను దేవాలయ చైర్మన్ త్రిపురం నర్సింహారెడ్డి, శాలువా పూలమాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ సత్యానారాయణ, అర్చకులు కొంకపాక విష్ణువర్దన్‌శర్మ, ధనుంజయశర్మ, కొండారెడ్డి భక్తులు పాల్గొన్నారు.

ఇంటర్వ్యూ



పేరు : కె.శ్రీనివాస్
అంశం : బార్ల టెండర్లు
హోదా : ఎక్సైజ్ సీఐ



హుజూర్‌నగర్ :

ప్రశ్న : పట్టణంలో ఎన్ని బార్‌ల ఏర్పాటుకు నోటిఫికేషన్ వెలువడింది ?

జవాబు : పట్టణ జనాభా ప్రాతిపదికన రెండు బార్ల ఏర్పాటుకు నోటిఫికేషన్ వెలువడింది.

ప్రశ్న : బార్‌ల ఏర్పాటుకు ఎన్ని దరఖాస్తులు వచ్చాయి. ?

జవాబు : 9 దరఖాస్తులు వచ్చాయి.

ప్రశ్న : దరఖాస్తులలో ఎన్ని దరఖాస్తులు అర్హత సాధించాయి ?

జవాబు : ఉన్నతాధికారులతో ఏర్పాటు చేసిన కమిటీ రిపోర్టు ప్రకారం 3 దరఖాస్తులు మాత్రమే అర్హత సాధించాయి.

ప్రశ్న : బార్ల ఎంపికకు ఎక్కడ డ్రా తీశారు ?

జవాబు : అర్హత పొందిన మూడు దరఖాస్తుల్లో ఇరువురిని డ్రాలో ఎంపిక చేయడం జరిగింది.

ప్రశ్న : బార్ల ప్రక్రియ నిలిచిపోవడానికి కారణమేమిటి ?

జవాబు : అర్హత కోల్పోయిన దరఖాస్తుదారులు కోర్టును ఆశ్రయించి స్టే తెచ్చారు. సదరు కోర్టు ఆదేశాల మేరకు స్టే తెచ్చిన దరఖాస్తుదారులు ఎందుకు అర్హత కోల్పోయారో వివరిస్తూ సదరు నివేదికను న్యాయస్థానానికి, బాధితులకు అందజేశాం.

ప్రశ్న : బార్ల ఏర్పాటుకు ఎప్పుడు అనుమతులుఇవ్వనున్నారు ?

జవాబు : కోర్టు నుంచి వచ్చిన స్టేకు అనుగుణంగా ఉన్నతాధికారులు జవాబు ఇప్పటికే అందజేసినందున త్వరలోనే స్టేను ఎత్తివేయించి అనుమతులిచ్చే అవకాశం ఉంది.

యూటీఎఫ్ డైరీ ఆవిష్కరణ

నేరేడుచర్ల : యూటీఎఫ్ నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆ సంఘ నేరేడుచర్ల, పాలకీడు, గరిడేపల్లి నాయకులు సోమవారం నేరేడుచర్ల యూటీఎఫ్ ప్రాంతీయ కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి ఎస్. అనిల్‌కుమార్ మాట్లాడుతూ జనవరి 3న జాతీయ మహిళ ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి ఎన్.వెంకటేశ్వర్లు, నేరేడుచర్ల, పాలకీడు, గరిడేపల్లి మండలాల యూటీఎఫ్ బాధ్యులు వెంకటనర్సయ్య, సైదులునాయక్, సాంబయ్య, శ్రీనయ్య, నాగేశ్వరరావు, చల్లా వెంకటేశ్వర్లు, కృష్ణయ్య, వెంకటేశ్వర్లు, ఉపేందర్, సైదులు, జైహింద్, సైదిరెడ్డి, నర్సింహారావు, ఉన్నారు.

హలో సాక్షి..
కోదాడ 97053 46214,
కోదాడ అర్బన్ 90102 01870,
కోదాడ రూరల్ 9640422134
చిలుకూరు 97053 46211,
నడిగూడెం 97053 46210,
మునగాల 97053 46213,
మోతె 90101 33006
అనంతగిరి 80996 59291





కోదాడ : పట్టణంలోని 15-19 వార్డుల మధ్య ఉన్న కల్వర్టులో చెత్త పేరుకొనిపోయి మురుగునీరు పోవడం లేదు. దీనిని శుభ్రం చేయాలి.

ఫొటో పంపినవారు : ఎస్‌కె.జాన్‌సైదా, కోదాడ

వాట్సప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్ : 9705346214

కనిపించని అభివృద్ధి !

- కొత్త కాలనీల్లో మౌలిక సౌకర్యాల కల్పన ఎన్నటికో?
- కాలనీలకు వెళ్లేందుకు సక్రమంగా లేని రోడ్లు
- డ్రెయినేజీలు లేక ఇళ్ల మధ్యే మురుగునీరు
- పట్టించుకోని మున్సిపల్ అధికారులు

సౌకర్యాలు కల్పిస్తాం..



పట్టణంలో కొత్తగా అభివృద్ధి చెందుతున్న కాలనీల్లో మౌలిక సౌకర్యాలు కల్పించేందుకు చర్యలు తీసుకుంటాం. ఎల్‌ఆర్‌ఎస్ నిధుల వినియోగంపై మున్సిపల్‌శాఖ ఉత్తర్వులు, కౌన్సిల్ సభ్యుల అభిప్రాయాల మేరకు అభివృద్ధి కార్యక్రమాల ప్రతిపాదనలు రూపొందిస్తాం. వాటిని ఆమోదించి ఆయా ప్రాంతాల ప్రజలకు సౌకర్యాలు కల్పిస్తాం.

-వంటిపులి అనిత, మున్సిపల్ చైర్‌పర్సన్, కోదాడ

కోదాడ అర్బన్ :

కోదాడ పట్టణంలోని వివిధ వార్డుల్లో కొత్తగా కాలనీలు అభివృద్ధి చెందుతున్నాయి. పట్టణంలోని 4, 8, 9, 23, 24, 25, 26, 27 వార్డుల్లో ఇప్పటికే పలు కాలనీల పరిధిలో ఇళ్ల నిర్మాణాలు వేగంగా పూర్తవుతున్నాయి. అయితే ఈ ప్రాంతాల్లో మాత్రం రోడ్లు, డ్రెయినేజీల వంటి మౌలిక సౌకర్యాలు అందుబాటు లేవు. పట్టణంలోని రెడ్‌చిల్లీ రెస్టారెంట్ వెనుక భాగం, 8వ వార్డు గోపిరెడ్డి నగర్‌లో గత నాలుగేళ్లుగా నిర్మాణాలు జరుగుతున్నా అక్కడి ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పించడంపై మున్సిపల్ అధికారులు దృష్టి సారించలేదు. దీంతో ఆ ప్రాంతాల్లో నివాసం ఉండేవారు ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు.



ఫార్మేషన్ లేని రోడ్లు

కొత్తగా ఏర్పడుతున్న కాలనీలకు రాకపోకలు సాగించేందుకు కనీసం రోడ్లు కూడా సక్రమంగా లేవు. ఈ కాలనీల వాసులు తాత్కాలికంగా రోడ్లను నిర్మించుకుని వాటినే వాడుతున్నారు. ఇక డ్రెయినేజీలు కూడా ఎవరికి వారే తాత్కాలికంగా నిర్మించుకుంటున్నారు. అయితే ఈ కాల్వల గుండా వస్తున్న మురుగునీరు ఖాళీ ప్లాట్లలో నిల్వ ఉండి ఆ పరిసరాలు అపరిశుభ్రంగా మారుతున్నాయి. దీనికితోడు ఈ ప్రాంతాల్లో విద్యుత్ లైన్లు కూడా సక్రమంగా లేకపోవడంతో వీధి దీపాలు అమర్చలేదు. దీంతో రాత్రి వేళల్లో ఇబ్బందులు ఎదురవుతున్నాయి.



24వ వార్డులో ఫార్మేషన్ లేని రోడ్డు, డ్రెయినేజీలు లేక ఇళ్ల మధ్యే నిలిచిన మురుగు

న్యూస్ బాక్స్

కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం



పాలాభిషేకం చేస్తున్న ఎర్నేని బాబు

కోదాడ : అన్నదాతలకు 24 గంటల ఉచిత విద్యుత్‌ను అందజేస్తున్న కేసీఆర్ అపర భగీరథుడని, తెలంగాణ రైతాంగం యావత్తు ఆయనకు రుణపడి ఉంటుందని టీఆర్‌ఎస్ రాష్ట్ర కార్యదర్శి ఎర్నేనిబాబు అన్నారు. నూతన సంవత్సరం నుంచి వ్యవసాయానికి 24 గంటల అందిస్తున్న సందర్భంగా సోమవారం కోదాడలో ఆయన చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. అనంతరం మాట్లాడుతూ రైతులు ఆటోమాటిక్ స్టార్టర్లను స్వచ్ఛందంగా తొలగించుకొని ప్రభుత్వానికి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాయపూడి వెంకటనారాయణ, అబండికర్ర శ్రీనివాస్, కొక్కు లక్ష్మీనారాయణ, గట్ల కోటేశ్వరరావు, లైటింగ్ ప్రసాద్, సుగుణాకర్, సీతరాంరెడ్డి పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీలో చేరికలు



కాంగ్రెస్‌లో చేరుతున్న నాయకులు

చిలుకూరు : మండల కేంద్రానికి చెందిన పలువురు టీడీపీ నాయకులు సోమవారం ఎమ్మెల్యే పద్మావతి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. టీడీపీకి చెందిన గజ్జి ముత్యాలు, నూకపంగు సైదులు, గజ్జి సైదులు, కందుకూరి చిరంజీవి, గజ్జి శ్రీనుతో పాటు 20 కుటుంబాల వారు పార్టీలో చేరినట్లుగా కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కొల్లు స్వామి, జిల్లా కార్యదర్శి యడవెల్లి పుల్లారావు, కిసాన్ సెల్ జిల్లా కార్యదర్శి గంగిరెడ్డి నాగిరెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షురాలు కొండా అన్నపూర్ణ తెలిపారు.

మోతె : మండలానికి చెందిన పలువురు టీఆర్‌ఎస్ కార్యకర్తలు సోమవారం ఎమ్మెల్యే పద్మావతి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. హుజూర్‌నగర్‌లో నిర్వహించిన ఆత్మీయ సమ్మేళన సభకు మోతె మండలం నుంచి నాయకులు ఆరె లింగారెడ్డి, కీసర సంతోష్‌రెడ్డి, నిమ్మరబోయిన లింగయ్య, ఇస్త్రం శ్రీను, సంజీవగౌడ్, కార్యకర్తలు, ఆయా గ్రామాల కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖా అధ్యక్ష,కార్యదర్శులు తరలివెళ్లారు.

కొత్త ఉత్సాహంతో పనిచేద్దాం : డీఎస్పీ



డివిజన్ పోలీసులతో డీఎస్పీ రమణారెడ్డి

కోదాడ : నూతన సంవత్సరంలో కొత్త ఉత్సాహంతో పని చేసి ప్రజలకు మెరుగైన సేవలందించాలని కోదాడ డీఎస్పీ రమణారెడ్డి కోరారు. నూతన సంవత్సరం సందర్భంగా సోమవారం స్థానిక డీఎస్పీ కార్యాలయంలో జరిగిన డివిజన్ పోలీస్ అధికారుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రజలతో మమేకమై ఫ్రెండ్లీ పోలీసింగ్‌ను అమలు చేయాలని కోరారు. అనంతరం కోదాడ లారీ ఓనర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు రామినేని శ్రీనివాసరావు పోలీసు అధికారులకు స్వీట్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కోదాడ పట్టణ, రూరల్, హుజూర్‌నగర్, మునగాల సీఐలతో పాటు డివిజన్‌లో అన్ని పోలీస్‌స్టేషన్‌ల ఎస్‌ఐలు, ఏఎస్‌ఐలు పాల్గొన్నారు.

ప్రభుత్వ విద్యారంగాన్ని పరిరక్షించుకోవాలి



క్యాలెండర్, డైరీ ఆవిష్కరణలో పాల్గొన్న నాయకులు

కోదాడఅర్బన్ : ప్రభుత్వ విద్యారంగాన్ని పరిరక్షించుకునేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలని టీఎస్ యూటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు ఆర్.ధనమూర్తి కోరారు. సోమవారం పట్టణంలోని సంఘం కార్యాలయంలో జరిగిన ప్రాంతీయ కమిటీ సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వ విద్యారంగంలో ప్రాథమిక విద్య నిర్వీర్యమైన విధంగానే సెకండరీ విద్య కూడా అవుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. తెలుగు మీడియంతో పాటు ఇంగ్లిషు మీడియంలో బోధించేందుకు ప్రభుత్వం ఉపాధ్యాయుల నియామకాలు చేపట్టాలని కోరారు. అనంతరం నూతన సంవత్సరం డైరీ, క్యాలెండర్‌లను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సంఘం రాష్ట్ర, జిల్లా నాయకులు కెఎ.మంగ, డి.పద్మావతి, గోపిరెడ్డి, వెంకటేశ్వరరెడ్డి, చందా శ్రీను, సనత్‌కుమార్, ఉపేందర్, నాగేశ్వరరావు, హర్షవర్ధన్‌రాజు, శ్రీనివాస్, నందా, సుబ్బారావు, ఆంజనేయులు, బ్రహ్మయ్య, అనిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

లోకల్ వాయిస్

కోతుల బెడదను నివారించాలి



కోదాడఅర్బన్ : పట్టణంలో గత వారం రోజులుగా కోతుల బెడద ఎక్కువైంది.యథేచ్ఛగా సంచరిస్తూ ఇళ్లల్లోకి వస్తున్నాయి. అవి దాడులు కూడా చేస్తుండడంతో బయటకు రావాలంటే భయం వేస్తున్నది. కోతుల బెడదను నివా రించేందుకు మున్సి పల్ అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలి.

-పంది తిరుపతయ్య, కోదాడ

చర్యలు తీసుకోవాలి



కోదాడ అర్బన్ : పట్టణంలోని హుజూర్‌నగర్ రోడ్‌లోని వాగును కొందరు ఆక్రమించి నిర్మాణాలు చేపడుతున్నారు. వాగును పూడ్చి నిర్మాణం చేయడం వల్ల వర్షాలు వచ్చినప్పుడు వాగు పరివా హక ప్రాంతం ముంపునకు గురయ్యే ప్రమాదముంది.

-సీతారాంసింగ్ , కోదాడ

మిగతా జోన్ వార్తలు 12వ పేజీలో

వెండితెర



శ్రీనివాస : హలో..
రంగా : ఒక్క క్షణం
శకుంతల : సప్తగిరి ఎల్ఎల్‌బీ
వెంకటేశ్వర : ఎంసీఏ
సాయికృష్ణ : 2 కంట్రీస్
కృష్ణప్రియ : హే పిలగాడ

నిరుపేదలకు వస్త్రదానం



పేదలకు వస్త్రదానం చేస్తున్న సుదర్శనం

మునగాల : మండల కేంద్రంలోని పెనుయేలు వర్షిప్ సెంటర్‌లో సోమవారం నూతన సంవత్సరం వేడుకల్లో భాగంగా 180 మంది నిరుపేదలకు పెనుయేలు సంస్థ వ్యవస్థాపకుడు, సూర్యాపేట జిల్లా క్రిష్టియన్ మైనార్టీ కమ్యూనిటీ గౌరవ అధ్యక్షుడు బిషప్.డా.జె.సుదర్శనం వస్త్రదానం చేశారు. ఈ వేడుకలలో ఖమ్మం పట్టణానికి చెందిన రెవ.భాస్కర్‌రావు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. అనంతరం రెండు వేలమందికి అన్నదానం చేశారు. కార్యక్రమంలో పెనుయేలు ఫాస్టర్లు జె.జె.సామ్యూయేల్, జి.ప్రభాకర్, ఎం.రాజేష్, జానపాల్ రామినేని, జె.సామూయేలు, బి.జాన్‌కోటయ్య, గాబ్రియేలు, ఉదయ్, రాజ్, పీటర్, నిరీక్షణ్, ఉపేందర్, గోపి, శ్రీకాంత్ పాల్గొన్నారు.

ఘనంగా నూతన వేడుకలు



కోదాడ అర్బన్ : కేక్ కట్ చేస్తున్న నాయకులు



చిలుకూరు : సీపీఐ ఆధ్వర్యంలో..



నడిగూడెం : ఎస్సీ కాలనీలో..

కోదాడఅర్బన్ /కోదాడరూరల్ /అనంతగిరి : నూతన సంవత్సర వేడుకలను కోదాడ పట్టణంలో సోమవారం ఉత్సాహపూరిత వాతావరణంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలోని ఆలయాలు భక్తులతో కిక్కిరిసిపోయాయి. ఆలయాలలో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. బొడ్రాయి పునఃప్రతిష్ఠ కమిటీ ఆధ్వర్యంలో రామమందిరంలో జరిగిన వేడుకల్లో వార్డు కౌన్సిలర్ పాశం లక్ష్మి పాల్గొని కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో బొడ్రాయి పునఃప్రతిష్ఠ, ఆర్థిక, రైతు సంఘం, ముత్యాలమ్మ గుడి కమిటీల సభ్యులు పాల్గొన్నారు. టీఆర్ఎస్ నాయకులు, కౌన్సిలర్ల ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకలలో కౌన్సిలర్ పార సీతయ్య పాల్గొని కేక్ కట్ చేశారు. టీడీపీ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో పార్టీ పట్టణ అధ్యక్షుడు ఓరుగంటి ప్రభాకర్ , కౌన్సిలర్ దండా వీరభద్రం, నంబూరి సూర్యం తదితరులు పాల్గొని కేక్ కట్ చేశారు. విశ్వబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో పట్టణంలోని బ్రహ్మంగారి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమాలలో పలువురు కౌన్సిలర్లు, ఆయా పార్టీల నాయకులు పాల్గొన్నారు.

చర్చిలో దుస్తుల పంపిణీ

పట్టణానికి చెందిన వైద్యులు బివిఎస్.ప్రసాద్, కొత్తమాసు జనార్దన్‌లు గుడిబండరోడ్‌లోని బేతేల్ గాస్పెల్ టెంపుల్ చర్చిలో పేదలకు, వృద్ధులకు, వితంతువులకు వస్త్రదానం చేశారు. కేక్ కట్ చేసి, స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాస్టర్ కె.శ్రావణ్‌కుమార్ పాల్గొన్నారు.

నడిగూడెం : మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని అన్ని గ్రామాల్లో సోమవారం నూతన సంవత్సర వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ వేడుకల్లో టీఆర్ఎస్ మండల అధ్యక్షుడు బూతుకూరి వెంకటరెడ్డి, కాంగ్రెస్, సీపీఎం పార్టీల అధ్యక్షులు దేవబత్తిని వెంకటనర్సయ్య, స్థానిక మాజీ సర్పంచ్ చిల్లంచర్ల సత్యనారాయణ, కాసాని కిషోర్, ఎండి.జలీల్, నాయకులు శ్యామ్, రాజు, నాగరాజు, విజయరామారావు పాల్గొన్నారు.

చిలుకూరు : చిలుకూరు బాపూజీ శాఖా గ్రంథాలయంలో అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో కేక్ కట్ చేశారు. సీపీఐ భవన్‌లో పార్టీ ఆధ్వర్యంలో కేక్ కట్ చేశారు. చెన్నకేశవ ఆలయంలో పూజారి సిరికొండ అనంతకృష్ణాచార్యులు ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీపీ బొలిశెట్టి నాగేంద్రబాబు, జెడ్పీటీసీ భట్టు శివాజీనాయక్, సర్పంచ్ సుల్తాన్ వెంకటేశ్వర్లు, ఎంపీటీసీ పుట్టపాక శ్రీనివాస్ యాదవ్, మాజీ ఎంపీపీలు దొడ్డా నారాయణరావు, దొడ్డా సురేష్‌బాబు, గ్రంథాలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ బ్రహ్మానందం పాల్గొన్నారు.

మునగాల : కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జెడ్పీటీసీ సభ్యుడు కోల ఉపేందర్‌రావు,టీఆర్ఎస్ పార్టీ కార్యాయలంలో ఆ పార్టీ మండల అధ్యక్షుడు వి.లింగారెడ్డి, కలకోవలో బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నియోజకవర్గ అధికార ప్రతినిధి మండవ చంద్రయ్య కేక్‌కట్ చేశారు. నాయకులు సారెడ్డి లింగారెడ్డి, జల్లా వెంకటేశ్వర్లు, అమరబోయిన మట్టయ్య యాదవ్, చిట్యాల నర్సిరెడ్డి, కందిబండ సత్యనారాయణ, సుంకర అజయ్‌కుమార్, చెవుల లక్ష్మయ్య, బత్తుల శ్రీను, మామిడి శ్రీనివాస్, గండు అంజయ్యా గౌడ్, మిట్టగణుపుల సుందరం, లక్యానాయక్, షేక్ సైదా, ఎనుగుల నాగేశ్వరరావు పాల్గొన్నారు.

మోతె : మండల ప్రజలకు ఎంపీడీఓ వెంకటాచారి, తహసీల్దార్ రాజేశ్వరి, ఎంపీపీ, జెడ్పీటీసీ ప్రజలకు ప్రతినిధులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.



కోదాడ అర్బన్ : చర్చిలో వస్త్రదానం చేస్తున్న డాక్టర్లు



మునగాల : టీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో..



మోతెలో కేక్ కట్ చేస్తున్న యువకులు

బ్రహ్మకుమారీల శుభాకాంక్షలు

కోదాడ : కొత్త సంవత్సరంలో ప్రజలకు మెరుగైన సేవలందించడానికి పునరంకితమవ్వాలని, మానవసేవ చేసే భాగ్యం కలిగిన అధికారులు దానిని సద్వినియోగం చేసుకొని సమాజంలో మంచి పేరు తెచ్చుకోవాలని కోదాడ బ్రహ్మకుమారీలు కోరారు. కొత్త సంవత్సరాన్ని పురష్కరించుకొని ఆర్డీఓ, డీఎస్పీ, ఎంపీడీఓలకు నూతన సంవత్సర శుభాకాంక్షలను తెలిపారు. అనంతరం ఓంశాంతి క్యాలెండర్‌ను బహూకరించారు. బ్రహ్మకుమారీలు లక్ష్మి, సుజాత, వాణి, విజయ పాల్గొన్నారు.

మంత్రికి ఎంపీపీ శుభాకాంక్షలు

చిలుకూరు : మంత్రి జగదీశ్‌రెడ్డిని ఎంపీపీ బొలిశెట్టి నాగేంద్రబాబు కలిసి శుభాకాంక్షలు తెలిపారు.



ఆర్డీఓకు శుభాకాంక్షలు తెలుపుతున్న బ్రహ్మకుమారీలు

వైఎస్సార్‌సీపీ నాయకుల శుంభాకాంక్షలు

మండల ప్రజలకు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ముర్తాల వెంకట్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్‌రెడ్డిలు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

Zone Guide

కుమ్మర యువసేన మండల అధ్యక్షుడిగా నరసింహారావు



నరసింహారావును సన్మానిస్తున్న నాయకులు

చిలుకూరు : కుమ్మర యువసేన మండల అధ్యక్షుడిగా చిలుకూరుకు చెందిన ఉడుం నరసింహారావు ఎన్నికైనట్లుగా ఆయన సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. తనతో పాటుగా మండల కార్యదర్శిగా వన్నాపురం అనిల్, ఉపాధ్యక్షుడిగా చిలువేరు శ్రీను, గౌరవ సలహాదారులుగా చిలువేరు నర్సయ్యలను ఎన్నుకొన్నట్లుగా తెలిపారు. ఈ మేరకు సంఘం జిల్లా అధ్యక్షులు ఉదయ్ ఈ మేరకు నియామక పత్రంను పంపినట్లుగా తెలిపారు.

సీపీఎస్ విధానాన్ని రద్దు చేయాలని వినతి

నడిగూడెం : సీపీఎస్ విధానాన్ని రద్దు చేయాలని టీఎస్‌సీపీఎస్ఈయూ రాష్ట్ర కార్యదర్శి గుణగంటి నర్సింహారావు సోమవారం సూర్యాపేటలో రాష్ట్ర మంత్రి జగదీశ్‌రెడ్డికి వినతి పత్రం అందచేశారు. ఆయన వెంట ఆ సంఘం నాయకులు రామినేని సతీష్, ఉపేందర్, సైదారావు, శ్రీను, శేఖర్, వీరబాబు ఉన్నారు.

పాల క్యాన్ల పంపిణీ

కోదాడరూరల్ : మండల పరిధిలోని కూచిపూడిలో పాడిరైతులకు హెరిటేజ్ సంస్థ ఆధ్వర్యంలో సోమవారం 200 మంది పాల క్యాన్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సంస్థ మేనేజర్ డి.వరప్రసాద్ మాట్లాడుతూ రైతుల సంక్షేమం కోసమే డైరీ పాటుపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో రైతులు పాల్గొన్నారు.

పంపిణీకి జింక్ సిద్ధం

కోదాడరూరల్ : కోదాడ మండలానికి రెండోవిడత జింక్ 10 టన్నులు వచ్చిందని మండల వ్యవసాయ అధికారి పి.జ్ఞానేశ్వరీదేవి సోమవారరం ఓ ప్రకటనలో తెలిపారు. జింక్ కావాల్సిన కావాల్సిన రైతులు పట్టాదార్ పాస్‌పుస్తకాల, ఆధార్ జిరాక్స్‌లతో పాటు దరఖాస్తు ఫారంతో స్థానిక కార్యాలయంలో సంప్రదించాలని ఆమె ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

అయ్యప్పలకు అన్నదానాలు

కోదాడఅర్బన్ : కోదాడ పట్టణంలోని హుజూర్‌నగర్ రోడ్‌లోని అయ్యప్ప సన్నిధానంలో మాలధారులకు నిర్వహిస్తున్న నిత్యాన్నదాన కార్యక్రమంలో భాగంగా సోమవారం పట్టణానికి చెందిన కందిబండ మెహన్, పెళ్లికొడుకు శ్రీనివాసరావు, రామిశెట్టి రామకృష్ణ, రామిశెట్టి రామయ్యలు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.

ఉరేసుకుని వివాహిత ఆత్మహత్య

కోదాడఅర్బన్ : ఉరేసుకుని ఓ వివాహిత బలవన్మరణానికి పాల్పడింది. ఈ ఘటన సోమవారం సాయంత్రం కోదాడలో చోటుచేసుకుంది. బాధితులు, పట్టణ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. నడిగూడెం మండలం కాగిత రామచంద్రాపురం గ్రామానికి చెందిన శైలజ(22)ను ఆరేళ్లక్రితం మునగాల మండలం నర్సింహులగూడేనికి చెందిన శ్రీకాంత్‌కు ఇచ్చి వివాహం చేశారు. శ్రీకాంత్ లారీ డ్రైవర్‌గా పనిచేస్తున్నాడు. వీరికి కుమారుడు, కుమార్తె ఉన్నారు. ఈ క్రమంలో సోమవారం సాయంత్రం శ్రీకాంత్ ఇంటినుంచి బయటకు వెళ్లాడు. తిరిగి వచ్చిన సమయంలో తన భార్య ఉరివేసుకున్న స్థితిలో ఉండడాన్ని చూసి పట్టణ పోలీసులకు సమాచారమందించాడు. దీనితో పట్టణ పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని పరిశీలించారు. పోస్ట్‌మార్టం నిమిత్తం మృతదేహాన్ని కోదాడ ప్రభుత్వాస్పత్రికి తరలించారు. బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్టు పట్టణ పోలీసులు తెలిపారు.





ఫొటో పంపినవారు : లక్ష్మీనర్సయ్య, తిరుమలగిరి

తిరుమలగిరి : మండల కేంద్రంలోని స్థానిక తెలంగాణ చౌరస్తాలో రోడ్లపైనే మేకలు, గొర్రెలను వధిస్తున్నారు. దీంతో రోడ్లపైన దుర్గంధం వస్తోంది. అధికారులు స్పందించి రోడ్లపై కోయకుండా చూడాలని మండల ప్రజలు కోరుతున్నారు.

వాట్సప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్ : 9010009974

ముమ్మరంగా యాసంగి పనులు



నాగారంలో పొలాన్ని దున్నుతున్న రైతు



గోపాలపురంలో సాగుకు సిద్ధంగా ఉన్న వరినారు

నాగారం : మండలంలో యాసంగి పనులు ముమ్మరంగా సాగుతున్నాయి. నాగారం, పసునూర్, పస్తాల, ఫణిగిరి, ఈటూరు తదితర గ్రామాల్లో రైతులు ఇప్పటికే వరినారును సిద్ధం చేసుకొని, నారుమళ్లు దున్నేపనిలో నిమగ్నమవ్వగా, మరికొంత మంది రైతులు ఎరువుల కొనుగోలు, నాట్లు వేసే పనిలో బిజీగా ఉన్నారు.



పసునూర్‌లో పొలంలో నారు వేస్తున్న రైతులు



పసునూర్‌లో నాట్లు వేస్తున్న మహిళలు

న్యూస్ బాక్స్

పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేయించాలి



పశువులకు టీకా వేస్తున్న వైద్య సిబ్బంది

అర్వపల్లి : పశువులకు రైతులు తప్పనిసరిగా గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేయించాలని మండల పశువైద్యాధికారి డాక్టర్ బత్తుల రవి కోరారు. సోమవారం కాసర్లపహాడ్ గ్రామంలో పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాల కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో 475 పశువులకు టీకాలు వేశారు. ఈ కార్యక్రమంలో వీఎల్ఓ జి.మహేందర్, ఓఎస్ బి.శ్రీనివాస్, రైతులు బొల్లం వెంకన్న, లొడంగి భిక్షం, కంపసాటి లింగయ్య, కె.మహాంకాళి, వీరమల్లు, జానిమియ, బాషామియ, లింగరాజు, జానయ్య పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో పలువురి చేరిక



కాంగ్రెస్‌లో చేరుతున్న నాయకులు

మద్దిరాల : మండల పరిధిలోని గుమ్మడవెల్లి గ్రామంలో ఎండీ.యాకబ్ ఆధ్వర్యంలో సుమారు 50 మంది టీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి చెవిటి వెంకన్న సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు రేట్నేని శ్రీనివాస్, ముక్కాల అవిలమల్లు, మాజీ సర్పంచ్ తోట రమేష్, ఎంపీటీసీ అండెం రజిని, మల్లయ్య, మాజీ ఎంపీటీసీ బొప్పని వెంకన్న, పప్పుల చంద్రయ్య, పాక రవి, ఎండీ ఇస్మాయిల్, వలపు అశోక్, గాడుదుల వెంకన్న, బద్దెం అనిల్ , తదితరులు పాల్గొన్నారు.

సీఎం సహాయనిధి పేదలకు వరం



చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్యే కిశోర్‌కుమార్

అర్వపల్లి : సీఎం సహాయనిధి పేదలకు వరం లాంటిదని తుంగతుర్తి శాసనసభ్యుడు గాదరికిశోర్‌కుమార్ అన్నారు. మండలంలోని తిమ్మాపురం గ్రామానికి చెందిన బొడ్డు స్నేహకు వైద్య ఖర్చుల కోసం ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి మంజూరైన రూ.30 వేల చెక్కును సోమవారం ఆయన పంపిణీ చేశారు. కార్యక్రమంలో టీఆర్ఎస్ మండల అధ్యక్షుడు కుంట్ల సురేందర్‌రెడ్డి, సర్పంచ్ జీడి వీరస్వామి, అర్వపల్లి దేవస్థాన చైర్మన్ బొడ్డు రామలింగయ్య, నాయకులు సోనబోయిన వెంకన్న, జీడి ఉపేందర్, మంగదుడ్ల సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

కరపత్రాల ఆవిష్కరణ



కరపత్రాలను ఆవిష్కరిస్తున్న నాయకులు

తిరుమలగిరి : వడ్డెర సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఈనెల 21న నల్లగొండలో జరిగే బహిరంగ సభను విజయవంతం చేయాలని ఆ సంఘం నాయకులు కోరారు. సోమవారం తిరుమలగిరిలో బహిరంగ సభ కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పల్లపు భిక్షపతి, వడిదల కిరణ్‌కుమార్, రూపాని రాములు, కె. మల్లయ్య, సైదులు, విజయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

సభను విజయవంతం చేయాలి



కరపత్రాలు ఆవిష్కరిస్తున్న నాయకులు

తుంగతుర్తి : కుల, వర్గపోరాటాల సిద్ధాంత కర్త కామ్రేడ్ మారోజు వీరన్న 56వ జయంతి వేడుకలను విజయవంతం చేయాలని ఇండియా సంయుక్త రాష్ట్రాల కమ్యూనిస్టుపార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి దైద వెంకన్న కోరారు. సోమవారం కొత్తగూడెంలో మారోజు వీరన్న జయంతి కరపత్రాలను ఆవిష్కరించి మాట్లాడారు. ఈ నెల 17న తిరుమలగిరిలో జరిగే జయంతి సభను విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో సీపీయూఎస్ఐ జిల్లా కార్యదర్శి కె.సోమేష్, నాయకులు మట్టపల్లి లింగయ్య, కొండ శ్రీను, అశోక్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

సీఎంను కలిసిన మందుల సామేలు



శాలిగౌరారం : తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావును రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ మందుల సామేలు హైదరాబాద్‌లోని ప్రగతిభవన్‌లో సోమవారం కలుసుకున్నారు. ఈ సందర్భంగా పుష్పగుచ్ఛం అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

నూతన కమిటీ ఎన్నిక



వెంకటేశ్వర్లు

తిరుమలగిరి : తిరుమలగిరి వ్యవసాయ మార్కెట్ అడ్తి అసోయేషన్ నూతన కమిటీని సోమవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షులుగా సంకెపల్లి నర్సింహారెడ్డి, అధ్యక్షులుగా ఇమ్మడి వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శిగా జి. నగేష్, కోశాధికారిగా శ్రీనివాస్‌రెడ్డి, గౌరవ సలహాదారులుగా పి. సత్యనారాయణ, సామా అంజనేయులు, ఉపాధ్యక్షులుగా మూల భిక్షంరెడ్డి, డి. ప్రభాకర్‌రెడ్డి, జాయింట్ సెక్రటరిగా టి. లక్ష్మణ్‌లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

మిగతా జోన్ వార్తలు 12వ పేజీలో

12
మన తుంగతుర్తి
సాక్షి సూర్యాపేట
మంగళవారం | జనవరి | 2 | 2018



అభివృద్ధికి ఆకర్షితులై టీఆర్ఎస్‌లో పలువురి చేరిక



టీఆర్ఎస్‌లో చేరుతున్న నాయకులు

నూతనకల్ : రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలకు ఆకర్షితులై పలువురు టీఆర్ఎస్ పార్టీలో చేరుతున్నారని ఆ పార్టీ మండల అధ్యక్షుడు కందాల దామోదర్‌రెడ్డి అన్నారు. సోమవారం మండల పరిధిలోని ఎర్రపహాడ్ గ్రామంలో వివిధ పార్టీలకు చెందిన వారు టీఆర్ఎస్‌లో చేరారు. కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ ఎస్‌ఏ రజాక్, ఎలిమినేటి కృష్ణప్రశాంత్, సర్పంచ్ లింగాల పద్మరాములు గౌడ్, ఎంపీటీసీ గాడ్దుల అవిలయ్య, సూడి లింగారెడ్డి, కనకటి వెంకన్నగౌడ్, పసుల రవి, బెజ్జంకి శ్రీరాంరెడ్డి, మహేశ్వరం మల్లికార్జున్ పాల్గొన్నారు.

శాంతినగర్‌లో యువకుల స్వచ్ఛభారత్



స్వచ్ఛభారత్‌లో పాల్గొన్న యువకులు

నాగారం : మండల పరిధిలోని పసునూర్ ఆవాసం శాంతినగర్ గ్రామంలో మదీనయూత్‌క్లబ్ ఆధ్వర్యంలో సోమవారం స్వచ్ఛ భారత్ కార్యక్రమంలో భాగంగా యువకులు శ్రమదానం చేశారు. ఈ సందర్భంగా గ్రామంలోని వీధుల్లో కంపచెట్లు, చెత్త చెదారం తొలగించి శుభ్రం చేశారు. అలాగే మురుగు కాలువలను శుభ్రం చేశారు. కార్యక్రమంలో మదీనయూత్‌క్లబ్ సభ్యులు ఎస్‌కె.జానీ, షేక్.ఖాసీం, షబీర్, నాగుల్‌మీరా, పాష, రఫీ, సయ్యద్, సలీం, కాలియ, అక్బర్, జానీపాష, బడేసాబ్, ఆదిల్, బషీర్, అబ్దుల్, రంజాన్ తదితరులు పాల్గొన్నారు.

Zone Guide

ఎమ్మెల్యేకు నూతన సంవత్సర శుభాకాంక్షలు



ఎమ్మెల్యేకు పుష్పగుచ్ఛం అందజేస్తున్న నాయకులు

నూతనకల్ : నూతన సంవత్సర వేడుకలను పురస్కరించుకొని ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్‌ను మండల టీఆర్ఎస్ నాయకులు సోమవారం కలిసి పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. శుభాకాంక్షలు తెలిపిన వారిలో కందాల దామోదర్‌రెడ్డి, ఎలిమినేటి కృష్ణప్రశాంత్, సూడి లింగారెడ్డి, పెద్దింటి రామచంద్రారెడ్డి తదితరులు ఉన్నారు.

ఘనంగా నూతన సంవత్సర వేడుకలు



తిరుమలగిరి : ఎమ్మెల్యేకు శుభాకాంక్షలు తెలుపుతున్న ఎంపీపీ



అర్వపల్లి : కేక్‌కట్ చేస్తున్న యువకులు



తుంగతుర్తి : పూజలు నిర్వహిస్తున్న భక్తులు

తిరుమలగిరి : 2018 నూతన సంవత్సర వేడుకలను నియోజకవర్గ వ్యాప్తంగా సోమవారం ఘనంగా నిర్వహించారు. ఆదివారం అర్ధరాత్రి నుంచే నూతన సంవత్సర వేడుకలను గ్రామాల్లో ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా మహిళలు వివిధ రంగులతో నూతన సంవత్సరానికి స్వాగతం పలుకుతూ రంగులను వేశారు. యువకులు బైక్‌లపై ర్యాలీగా వీధుల వెంట వెళ్లి కేక్‌కట్ చేసి స్వీట్లు పంచుకున్నారు. సోమవారం నల్లగొండలో స్థానిక ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్‌కు టీఆర్ఎస్ నాయకులు పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కొమ్మినేని సతీష్, మండల పార్టీ అధ్యక్షుడు సంకెపల్లి రఘునందన్‌రెడ్డి, ఎస్. నర్సోత్తంరెడ్డి, కె. శోభన్‌బాబు, నాని, త్రిశ్‌లు పాల్గొన్నారు.

అర్వపల్లి : అర్వపల్లితో పాటు మండలంలోని వివిధ గ్రామాల్లో సోమవారం నూతన సంవత్సర వేడుకలను ఘనంగా నిర్వహించారు. అర్వపల్లి మెయిన్‌రోడ్డులో యువకులు కేక్‌కట్ చేసి బాణసంచాలు పేల్చారు. జాజిరెడ్డిగూడెంలో కూడా యువకులు, చిన్నారులు కేక్‌కట్ చేసి స్వీట్లు పంచారు. న్యూటెస్ట్‌మెంట్ చర్చిల ఆధ్వర్యంలో రామన్నగూడెం, తిమ్మాపురం గ్రామాల్లో పేదలకు దుస్తులు పంచి అన్నదానం చేశారు. అర్వపల్లిలో ఎంపీపీ దావుల మనీషావీరప్రసాద్ కేక్‌కట్ చేసి స్వీట్లు పంచారు. ఈ కార్యక్రమంలో పాస్టర్స్ అసోసియేషన్ నియోజకవర్గ అధ్యక్షుడు కె. చంద్రశేఖర్, ఎంపీటీసీ రేఖల రాణి, యువకులు తదితరులు పాల్గొన్నారు.

కస్తూరిబా బాలికల విద్యాలయంలో..

కస్తూరిబా బాలికల విద్యాలయాల్లో బాలికలు 100శాతం ఫలితాలు సాధించేలా కృషి చేయాలని ఎంపీపీ దావుల మనీషావీరప్రసాద్ కోరారు. సోమవారం స్థానిక కేజీబీవీలో ఆమె విద్యార్థినులతో కలిసి నూతన సంవత్సర వేడుకలు జరిపారు. ఈ సందర్భంగా కేక్‌కట్ చేసి స్వీట్లు పంచారు. ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్ జిల్లా నాయకుడు దావుల వీరప్రసాద్, ఎస్ఓ రెంటాల విజయశ్రీ, ఎకౌంటెంట్ టి. విజయలక్ష్మి, కనుకు సరిత పాల్గొన్నారు.

నాగారం : నూతన సంవత్సర వేడుకలను పురస్కరించుకొని మండల కేంద్రంతో పాటు మండలంలోని ఆయా గ్రామాల్లో సోమవారం ఘనంగా జరుపుకున్నారు. కేక్‌కట్ చేసి, ఒకరికొకరు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ కార్యక్రమంలో యువకులు, మహిళలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

తుంగతుర్తి : మండలంలో నూతన సంవత్సరం వేడుకలను సోమవారం ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా మండలంలోని ఆయా గ్రామాల్లోని దేవాలయాలతోపాటు, తుంగతుర్తిలోని శ్రీ పట్టాభి సీతారామచంద్రస్వామి ఆలయంలో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం నూతన సంవత్సరం వేడుకల్లో భాగంగా కేక్‌ను కట్‌చేసి, ఒకరికొకరు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ పూజారి కాటూరి రామాచార్యులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

మద్దిరాల : నూతన సంవత్సర వేడుకలను మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు తెల్లవారుజామునే ముగ్గులు ఇళ్ల ఎదుట ముగ్గులు వేశారు. మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకుడు నాగెల్లి అరుణ్‌కుమార్ కేక్ కట్ చేసి మిఠాయిలు పంచారు. అనంతరం అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు నాగెల్లి ప్రభాకర్, నాగెల్లి శ్రీనివాసు, తీగల మల్లయ్య, బర్బటి రవి, రమేష్, డేగావత్ రవి, వెంకట్, నాగరాజు, గునుగంటి రమేష్, తదితరులు పాల్గొన్నారు.

నూతనకల్ : మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని గ్రామాల్లో నూతన సంవత్సర వేడుకలను ప్రజలు సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ పార్టీల నాయకులు కేక్‌లు కట్ చేసి బాణసంచా కాల్చారు. మహిళలు రంగురంగుల ముగ్గులు వేశారు. అనంతరం పలువురు దేవాలయాలను సందర్శించారు.



నాగారం : బాణసంచా కాల్చుతున్న యువకులు



నూతనకల్ : కేక్ కట్ చేస్తున్న టీఆర్ఎస్ నాయకులు



మద్దిరాల : కుక్కడంలో ముగ్గులు వేస్తున్న మహిళలు



అర్వపల్లి : కేక్‌కట్ చేస్తున్న ఎంపీపీ దావుల మనీషా

అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడొద్దు

మద్దిరాల : అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని తుంగతుర్తి సర్కిల్ ఇన్‌స్పెక్టర్ పి.శ్రీనివాస్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని పోలీస్‌స్టేషన్‌లో విలేకర్లతో మాట్లాడారు. ఆదివారం గుమ్మడవెల్లి గ్రామంలో ఆకతాయిలు గొడవలు సృష్టించడానికి ప్రయత్నం చేయడంతో సమాచారం తెలుసుకొని వెంటనే గ్రామంలో పికెటింగ్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. సమావేశంలో పోలీసు సిబ్బంది సైదులు, రవి, హేమంత్, దీపక్‌లు ఉన్నారు.

24గంటలు విద్యుత్ ఇవ్వడం హర్షణీయం

నాగారం : రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ రంగానికి 24గంటల విద్యుత్‌ను సరఫరా చేయడం హర్షణీయమని రైతు సమన్వయ సమితి మండల కోఆర్డినేటర్ పానుగంటి నర్సింహారెడ్డి అన్నారు. సోమవారం మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. ప్రభుత్వ సూచనల మేరకు ఆటోమెటిక్ స్టార్టర్లను రైతులు స్వచ్ఛందంగా తొలగించుకోవాలని కోరారు. సమావేశంలో టీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు గుండగాని అంబయ్య, కల్లెట్లపల్లి ఉప్పలయ్య, శేఖర్‌రెడ్డి, వేముల రాంమూర్తి, దోమల బాలమల్లు, అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

ఇంటర్వ్యూ



గుండు వెంకన్న
అంశం : షెడ్ల నిర్మాణం
ఏపీఓ, అర్వపల్లి

అర్వపల్లి :

ప్రశ్న : జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకంలో మూగజీవాల రక్షణ కొట్టాల(పాకలు) పనులు ఎలా జరుగుతున్నాయి?

జవాబు : షెడ్ల నిర్మాణంపై దరఖాస్తు చేసుకోవడానికి ప్రజలకు అవగాహన కల్పిస్తున్నాం. ఈ పథకం ద్వారా గొర్రెలు, మేకలు, పశువులు, కోళ్లకు షెడ్లు నిర్మించుకోవచ్చు.

ప్రశ్న : ఎవరెవరూ దరఖాస్తు చేసుకోవచ్చు?

జవాబు : ఎస్సీ, ఎస్టీ వారికే మొదటి ప్రాధాన్యం. ఆ తర్వాత ఇతరులకు. ఉపాధిహామీ జాబుకార్డు ఉండి కనీసం 20 రోజులు ఉపాధిపనికి వెళ్లి ఉండాలి. ముఖ్యంగా అట్టడుగు వర్గాలకు చెందిన వారు కావాలి.

ప్రశ్న : సబ్సిడీ ఎలా ఉంటుంది?

జవాబు : పశువుల కొట్టానికి గరిష్టంగా రూ. 50,639 మేకలు, గొర్రెల కొట్టాలకు రూ. 48,480 కోళ్ల షెడ్లకు రూ. 37,086 మంజూరు చేస్తారు. 100శాతం సబ్సిడీ ఉంటుంది.

ప్రశ్న : మండలంలో ఎన్ని దరఖాస్తులు వచ్చాయి?

జవాబు : మండలంలో రెండు దరఖాస్తులు రాగా పరిశీలిస్తున్నాం. అర్హులైన వారు దరఖాస్తు చేసుకోవాలి.